RNI.No. APTEL/2014/57702 Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 ‖ సంచిక : 60 ‖ గుంటూరు ‖ సోమవారం, ఏప్రిల్ 29, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

# ద్వంద్వ వైఖరితో ఎన్నికల సంఘం!

**ప్రధాని మోదీపై 27 ఫిర్యాదులు**
**ఒక్కదానిపైనా చర్యల్లేవు!**
**విపక్షనేతల కేసులలో వెంటనే**
**జై బజరంగ్ బలీ అంటూ ఓటేయాలని మోదీ చెబితే చర్యల్లేవు**
**ఉద్ధవ్ పార్టీ గేయంలో జై భవానీ, హిందూ పదాలపై అభ్యంతరం!**
**ముస్లింలను చీల్చే ప్రయత్నం జరుగుతున్నదంటే ఈసీ ఆగ్రహం**
**చొరబాటుదారులని వ్యాఖ్యానిస్తే సుతిమెత్తగా నోటీసులు జారీ**




హైదరాబాద్,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): రాముడికి గుడి కట్టాం.. ఓటేయండి.. అంటూ మతాన్ని అడ్డుపెట్టుకుని ఓట్లడుగుతారు! జై బజరంగ్‌బలి అని నినదించి ఈవీఎంపై బటన్ నొక్కాలని పిలుపునిస్తారు! ముస్లింలనుద్దేశించి చొరబాటుదారులంటూ ఒక వర్గంపై మరో వర్గంలో విద్వేషం పెంచేలా వ్యాఖ్యలు చేస్తుంటారు! సాయుధ దళాల అమరత్వాన్ని సైతం ఓటు రాజకీయలకు వాడుకుంటారు! ప్రతిపక్ష పార్టీలపై అర్బన్ నక్సలైట్లనే ముద్ర వేస్తారు! కానీ.. వారిపై ఎలాంటి చర్యలూ ఎన్నికల సంఘం నుంచి ఉండవు! ఫిర్యాదులు చేసినా.. పట్టించుకునే పరిస్థితి లేదు! ఒకవేళ పట్టించుకున్నా.. పేరు ప్రస్తావించి మరీ నోటీసులు పంపే సాహసమూ ఉండదు! అదే ప్రతిపక్ష నేతలపై బీజేపీ ఫిర్యాదు చేస్తే.. మరోవనేదీ లేదన్నట్టుగా ఆగమేఘాలపై స్పందిస్తుంది! మోదీ పదేళ్ల పాలనా కాలంలో తీవ్ర విమర్శలకు గురవుతున్న ఎన్నికల సంఘం దుస్థితి ఇది! ఎన్నికల సంఘం తనను తాను నియంత్రించుకుంటున్నదా? ప్రభుత్వంలోని శక్తులు కట్టడి చేస్తున్నాయా? అన్న ప్రశ్నలు సహజంగానే తలెత్తుతున్నాయి.పదేళ్లలో 27 ఫిర్యాదులుఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తున్నారంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి ప్రధాని నరేంద్రమోదీపై 2019 నుంచి ఇప్పటి వరకూ ప్రతిపక్ష పార్టీలు 27 ఫిర్యాదులు చేశాయి. కానీ.. వీటిలో ఏ ఒక్కదానిపైనా ఈసీ నిర్దిష్ట చర్యలు తీసుకోనేలేదు. విద్వేష ప్రచారం, ఓట్ల కోసం సాయుధ దళాలను వాడుకోవడం, మతం పేరుతో ఓట్లు అభ్యర్థించడం, ప్రధాన మంత్రి ఎన్నికల ర్యాలీలకు ప్రసంగాల తయారీకి ప్రభుత్వ శాఖలను ఉపయోగించడం తదితర అంశాల్లో మోదీపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు అందాయి. ప్రతిపక్ష నాయకులపై వచ్చే ఫిర్యాదులపై హుటాహుటిన చర్యలకు దిగే ఎన్నికల సంఘం.. ఈ ఫిర్యాదులపై మాత్రం అంటీముట్టనట్టు వ్యవహరిస్తుండటం దాని స్వతంత్ర ప్రతిపత్తిపై వచ్చిన విమర్శలకు బలం చేకూర్చుతున్నదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఈ నేపథ్యంలోనే మోదీపై తాజాగా అందిన ఫిర్యాదులపై వినూత్నంగా స్పందించిన ఈసీ.. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు 2024, ఏప్రిల్ 25న ఒక నోటీసు జారీ చేస్తూ.. బీజేపీ స్టార్ క్యాంపెయినర్ ఉపన్యాసాలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేవిగా ఉన్నాయంటూ పొడి పొడి మాటలతో సరిపెట్టడం విశేషం. కనీసం అందులో ప్రధాని పేరు ప్రస్తావించలేదు. కాంగ్రెస్ గెలిస్తే మీ సంపద మొత్తాన్నీ చొరబాటుదారులు, అధిక సంతానం ఉన్నవారికి ఇచ్చేస్తుందంటూ మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ఫిర్యాదుకు ఇదీ ఎన్నికల సంఘం ప్రతిస్పందన! ఈ దేశ ఆస్తులపై ముస్లింలకే తొలి హక్కు ఉన్నదని కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వారు చెప్పారు. అంటే దానర్థం.. ఆ సంపదను అధిక సంతానం ఉన్న చొరబాటుదారులకు పంచిపెడతారనే. దీన్ని మీరు ఒప్పుకొంటారా?' అని ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బన్స్వారాలో ఏప్రిల్ 21, 2024న చేసిన ప్రసంగంలో అన్నారు. 'మన తల్లులు, చెల్లెళ్ల బంగారాన్ని లెక్కిస్తామని, సమాచారం తెలుసుకుంటామని, వాటిని అందరికీ పంచేస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టో చెబుతున్నది. ఈ అర్బన్ నక్సలైట్ ఆలోచనలు ఉన్నవాళ్లు.. ఆఖరుకు మీ మంగళసూత్రాలు కూడా వదలరు. అని ఆయన వ్యాఖ్యానించారు.

**నియమావళి ఏం చెబుతున్నది?**

వాస్తవానికి 'ఏ పార్టీ లేదా అభ్యర్థి భిన్న కులాలు, మతాలు, ప్రాంతాలు లేదా భాషల ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించేలా మాట్లాడకూడదని ఎన్నికల ప్రవర్తనా నియమావళిలోని సెక్షన్ ఐ(1) పేర్కొంటున్నది. ప్రధాని వ్యాఖ్యలపై ఆయన పేరు ప్రస్తావించకుండా జారీ చేసిన నోటీసులకు ఏప్రిల్ 29లోగా సమాధానం ఇవ్వాలని ఈసీ బీజేపీని ఆదేశించింది. ఒక వెబ్‌సైట్.. ప్రధానిపై 2019 నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించింది. అందులో 12 ఫిర్యాదులు మతపరమైన వ్యాఖ్యలకు ఉద్దేశించినవే ఉన్నాయి. మరో ఎనిమిది ఫిర్యాదులు సాయుధ దళాలను ఓట్ల కోసం వాడుకోవడానికి సంబంధించినవి. రాజకీయ ప్రకటనల్లో ప్రభుత్వ పథకాలను ఉపయోగించినదానికి సంబంధించిది ఒకటి ఉన్నది. మత ప్రాతిపదికన ఓట్లు అడగడం, ఎన్నికల ప్రసంగాలకు ప్రభుత్వ శాఖలను ఉపయోగించుకోవడం, ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రధాని హెలికాప్టర్‌లో ఉంచిన అనుమానాస్పద బ్లాక్‌బాక్సు, బాలలను ఎన్నికల ప్రచారంలో ఉపయోగించుకోవడం, పోలింగ్‌కు ముందు ప్రచారం గడువు సమయం ముగిసిన తర్వాత కూడా ప్రచారం చేయడం వంటివి ఉన్నాయి. తాము ఇచ్చిన ఫిర్యాదులపై కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలూ తీసుకోలేదని ప్రతిపక్ష పార్టీలు చెబుతున్నాయి.

**ప్రవర్తనా నియమావళి ఉన్నా.. జాతినుద్దేశించి ప్రసంగం**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత కూడా ప్రధాని మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ 2019 మార్చి 27న సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అప్పటి ఎన్నికల కమిషనర్‌కు ఒక లేఖ రాశారు. ఆ ఉపన్యాసంలో మోదీ డీఆర్‌డీవో శాస్త్రవేత్తలు విజయవంతంగా యాంటిశాటిలైట్ మిస్సైల్‌ను పరీక్షించిన అంశాన్ని ప్రకటించారు. వాస్తవానికి అటువంటి అంశాలను డీఆర్‌డీవో వంటి సంబంధిత శాస్త్రీయ సంస్థలు మాత్రమే దేశ ప్రజలకు, ప్రపంచానికి తెలియజేయాల్సి ఉంటుందని ఏచూరి తన ఫిర్యాదులో తెలిపారు. కానీ.. ఈ అంశాన్ని అవకాశంగా చేసుకుని, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటికీ దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారని ఫిర్యాదు చేశారు. ఎన్నికల్లో ప్రధాన మంత్రి అభ్యర్థిగా ప్రచారం చేస్తున్న మోదీ ఈ ప్రకటనను చేయడం ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎన్నికల సంఘం దూరదర్శన్, ఆలిండియా రేడియోలో ప్రభుత్వ ఖర్చుతో ఎన్నికల ప్రకటనలు చేస్తే కోడ్ ఉల్లంఘన కిందికి వస్తుందని కనుక సదరు కేసు కోడ్ ఉల్లంఘన పరిధిలోకి రాదని తేల్చేసింది. దీనికి స్పందించిన ఏచూరి.. దీనిని అధికార మీడియా దుర్వినియోగం అనే సంకుచిత అభివర్ణనతో పక్కకు పెట్టేయడం కాదని, వాస్తవానికి ప్రధాని అభ్యర్థిగా ఉన్న నేత శాస్త్రవేత్తలు సాధించిన ఘనతను ప్రధాని కార్యాలయాన్ని వాడుకుని వాడుకోవడం అతిపెద్ద అంశమని పేర్కొన్నారు. ఇదే మోదీ ప్రసంగం అనంతరం భూమి, గాలికి మాత్రమే కాదు.. అంతరిక్షానికి కూడా తాను కాపలాదారు అని పేర్కొన్న విషయాన్ని మోదీ ప్రస్తావించారు. అయితే.. దీనికి ఎన్నికల సంఘం నుంచి ఉలుకుపలుకు లేదు.ఏకపక్ష నియామకాలే గత ఏడాది డిసెంబర్‌లో ఎన్నికల ప్రధానాధికారి, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. దానిలోని సెక్షన్ 7 ప్రకారం ప్రధాని చైర్మన్‌గా, ప్రధాని నామినేట్ చేసిన మంత్రితోపాటు ప్రతిపక్ష నేతతో కూడిన ఎంపిక కమిటీ సిఫార్సు చేసిన వ్యక్తులను రాష్ట్రపతి నియమిస్తారు. వాస్తవానికి అంతకు ముందు సుప్రీంకోర్టు ప్రధాని, మంత్రి, ప్రతిపక్ష నేతతోపాటు సీజేఐ కూడా ఉన్న నలుగురు సభ్యుల కమిటీ ఎంపిక చేయాలని పేర్కొన్న సంగతి విదితమే. అయినా.. ముగ్గురు సభ్యులతోనే కమిటీని నియమించడంతోనే ఎంపిక తీరు ఎలా ఉంటుందన్నది అర్థమైపోయిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**ప్రతిపక్ష నేతలపై హుటాహుటిన చర్యలు**

తమ పార్టీ నూతన గేయంలో జై భవానీ, హిందూ పదాలను తొలగించాలంటూ తమకు ఎన్నికల సంఘం నుంచి నోటీసు అందిందని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (ఉద్ధవ్) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే ఏప్రిల్ 21న చెప్పారు. ఎన్నికల సంఘం తమపై చర్యలు తీసుకోవాలనుకుంటే తీసుకోవచ్చని, అయితే.. జై బజరంగ్ బలీ అని నినదించి ఈవీఎం బటన్ నొక్కాలని కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ప్రజలకు పిలుపునిచ్చినప్పుడు, అయోధ్యలో రాముడి ఉచిత దర్శనం కావాలంటే బీజేపీకి ఓటేయాలని అమిత్‌షా చెప్పినప్పుడు ఈసీ ఏం చేసిందో చెప్పాలని అన్నారు. హనుమంతుడి పేరు వాడి ఎన్నికల్లో ప్రచారం చేసిన అంశంపై కాంగ్రెస్ పార్టీ కూడా 2023, మే 4వ తేదీన ఈసీకి ఫిర్యాదు చేసింది. దానిపైనా ఈసీ ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. మోదీని ఉద్దేశించి పనౌటీ, జేబుదొంగ, సంపన్నులకే పన్ను మినహాయింపులు తదితర విమర్శలు చేసినందుకు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి 2023 నవంబర్‌లో ఈసీ షోకాజ్ నోటీసు పంపింది. 'రాజకీయ ప్రత్యర్థులపై ధృవీకరించుకోని విమర్శలు చేయడాన్ని ఎన్నికల కోడ్ నిషేధిస్తుంది' అని స్పష్టం చేశారు. కానీ.. మీ సొత్తును ఎక్స్‌రే తీయడానికి కాంగ్రెస్ పార్టీ విదేశాల నుంచి మిషన్ తెప్పించిందని, మీ సొత్తును ప్రజలకు పంచేస్తుందని ఆరోపిస్తే మాత్రం.. ఈసీకి ఈ నిబంధన గుర్తు రాలేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

**అదానీ, మోదీ ఫొటో పెట్టినా ఆగ్రహం!**

ప్రధానికి సన్నిహితుడని చెప్పే పారిశ్రామికవేత్త గౌతం అదానీతో మోదీ ఉన్న ఫొటోను ఆమ్ ఆద్మీ పార్టీ తన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తే అది ప్రధానికి అవమానకరమంటూ ఆ పార్టీకి ఈసీ నోటీసులు జారీ చేసింది. ఒవైసీ వంటి నేతలను తీసుకువచ్చి మిమ్మల్ని చీల్చాలని వాళ్లు చూస్తున్నారని ముస్లింలనుద్దేశించి 2019లో కాంగ్రెస్ నాయకుడు నవజోత్ సింగ్ సిద్ధు హెచ్చరిక చేయడంపై ఆగ్రహించిన ఈసీ.. ఆయనను 72 గంటలపాటు ఎన్నికల ప్రచారం నుంచి దూరం చేసింది.

## రాహుల్ గాంధీపై ప్రధాని మోడీ విమర్శలు



బెల్గావి: ప్రధాని నరేంద్ర మోడీ కర్నాటకలోని బెల్గావి ర్యాలీలో ఆదివారం ప్రసంగిస్తూ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై విమర్శలు చేశారు. భారత రాజులు చేసిన దౌర్జన్యాలపై రాహుల్ గాంధీ మాట్లాడతారు, కానీ నవాబులు, సుల్తానులు, బాద్షాలు చేసిన దౌర్జన్యాలపై మాట్లాడరన్నారు. హిందువుల మందిరాలను ధ్వంసం చేసిన మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ పై ఎన్నడూ విమర్శలు చేయలేదన్నారు.కాంగ్రెస్ షెహజాదా(రాహుల్ గాంధీ) భారత రాజులు చేసిన అరాచకాలపైనే మాట్టాడుతారు. పేదల నుంచి ఆస్తులు లాగేసుకున్నారంటారు. ఛత్రపతి శివాజీ మహరాజ్, రాణి చిన్నమ్మ వంటి గొప్ప వారిని అవమానిస్తుంటారు. మైసూరు రాజకుంటుంబం ఎలాంటి సేవలందించిందో షెహజాదా(రాహుల్)కు తెలుసా ? ' అని మోడీ ప్రశ్నించారు.

కర్నాటకలో ఇటీవల ఓ ర్యాలీలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ భారత రాజులు, పాలకులు ప్రజల భూములను లాక్కున్నారని, కానీ దేశానికి స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం వచ్చాక, రాజ్యాంగం ఏర్పడ్డాకే అలా లాక్కోవడం ఆగిందన్నారు. ఓటు బ్యాంకు కోసమే కాంగ్రెస్ షెహజాదా(రాహుల్ గాంధీ) ఇలాంటి కూతలు కూశారని మోడీ అన్నారు.

## లారీ బస్సు ఢీకొని ఆరుగురి దుర్మరణం

ఉత్తరప్రదేశ్ లోని ఉన్నవ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. వేగంగా దూసుకు వచ్చిన ఓ లారీ ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. హర్దోవ్ ఉన్నవ్ రహదారిపై సఫీపూర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని జమల్దిపూర్ గ్రామం సమీపంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. తీవ్రంగా గాయపడిన 11 మందిని కాన్పూర్ ఆస్పత్రికి, స్వల్పంగా గాయపడిన వారిని ఉన్నవ్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు డ్రైవర్ పరారీ కాగా, లారీ డ్రైవర్‌ను అదుపు లోకి తీసుకుని విచారిస్తున్నారు.



# సంపాదకీయం

## ఆహార నాణ్యత నియంత్రణ మిథ్య!

దేశంలో ఆహార నాణ్యత నియంత్రణ వ్యవస్థల డొల్లతనం మరోసారి బయటపడింది. గల్లీల్లో కుటీర పరిశ్రమల్లా విస్తరించిన ఆహార కల్తీనే మనుషుల ప్రాణాలను కబళిస్తుంటే అంతకు మించి తాజాగా బ్రాండెడ్ ఆహారోత్పత్తులు కూడా గల్లీలకు ఏమాత్రం తీసిపోవని రుజువైంది. దీనితో విపణిలో దొరికే ఏ ఉత్పత్తి నాణ్యమైనదో, ఏ ఉత్పత్తి కల్తీదో తెలియని దయనీయ పరిస్థితి ఏర్పడింది. దేశంలో ఎంతో కాలంగా మసాలా దినుసులు, వంటల్లో వాడే వివిధ ఆహారోత్పత్తుల్లో క్యాన్సర్ కారక పురుగు మందుల అవశేషాలున్నాయని హాంకాంగ్, సింగపూర్ దేశాల ఆహార నాణ్యతా నియంత్రణ వ్యవస్థలు తేల్చడమే కాకుండా వాటి దిగుమతిని కూడా ఆ దేశాలు నిషేధించాయి. దీనితో కేంద్రం స్పందించి ఇలాంటి ఉత్పత్తులను తయారు చేస్తున్న ఎండిహెచ్, ఎవరెస్టు కంపెనీలపై నిఘాను విస్తృతం చేయాలని, అన్ని ఉత్పత్తులను ల్యాబ్‌లలో పరీక్షించి నిజానిజాలను నిర్ధారించాలని దేశ ఆహార భద్రతా ప్రమాణాల అధీకృత సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) ఆదేశాలు జారీ చేసింది.

ఈ సంస్థ దేశవ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే అన్ని బ్రాండెడ్ ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించి క్లియరెన్స్ ఇస్తుంది. అయితే హాంకాంగ్, సింగపూర్ నిషేధించిన ఎవరెస్టు, ఎండిహెచ్ ఉత్పత్తులను ఎవరు అనుమతించారో తెలియదు. అనుమతించకుండా క్యాన్సర్ కారక పురుగు మందుల అవశేషాలున్న ఉత్పత్తులను మార్కెట్‌లోకి ఎలా ప్రవేశపెడుతున్నారో అంతకన్నా తెలియదు. హాంకాంగ్, సింగపూర్‌లు పరీక్షించి ఈ ఆహార ఉత్పత్తులు వినియోగిస్తే క్యాన్సర్ గ్యారెంటీ అని ప్రకటించడంతో మన దేశవాళి ఆహారోత్పత్తుల నాణ్యత ఎలా ఉందో మరోసారి బయటపడింది. ఇది ఒక రకంగా మన దేశ ప్రతిష్ఠను దిగజారుస్తున్నది. ఇంత కాలంగా ఈ ఉత్పత్తులను వినియోగిస్తున్న దేశీయ పౌరుల ఆరోగ్య పరిస్థితి తలచుకుంటే గుండె గుభేలుమనక తప్పదు. మసాలా దినుసులు, ఫిష్ మసాలా ఇంకా కూరల్లో, బియ్యంలో వినియోగించే అనేకానేక ఉత్పత్తులు మానవ వినియోగానికి అర్హమైనవి కాదని, వాటిని ఆ దేశాలు వెనక్కి పంపాయి. ఆహారోత్పత్తులే కాకుండా దేశంలో ఉత్పత్తి అయ్యే టాబ్లెట్లు, సిరప్‌లు కూడా కల్తీవని గతంలో ప్రపంచవ్యాప్తంగా గగ్గోలు చెలరేగిన విషయం అందరికీ తెలిసిందే. గతంలో గాంబియా, ఉజ్బెకిస్తాన్, కెమెరూన్ దేశాల్లో మెయిడెన్ ఫార్మా అనే కంపెనీ ఉత్పత్తి చేసిన దగ్గు మందు తాగి వందమంది చిన్న పిల్లలు మరణించారు. ఈ మందులో ప్రమాదకర రసాయనాలున్నాయని సాక్షాత్తు ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ధారించింది. అంతగా చిన్న పిల్లల ప్రాణాలను బలి తీసుకున్న ఈ ఫార్మా సంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఇప్పటికీ తెలియదు. దేశీయ ఉత్పత్తుల నాణ్యతే ఇలా ఉంటే బహుళజాతి కంపెనీల పరిస్థితి కూడా అంతకు మించే ఉందని నెస్లే బేబీ ఫుడ్ నిరూపించింది. ఇది కూడా ఇటీవలే బయటపడింది. ఈ బహుళ జాతి సంస్థ భారత దేశానికి సరఫరా చేసే ఆహారంలో అనారోగ్యకర షుగర్‌ను చేర్చాయని దీని వల్ల చిన్న పిల్లలకు ఊబకాయం, పాలపండ్లు పుచ్చిపోవడం, హృదయ సంబంధ వ్యాధులు లాంటివి వస్తున్నాయని స్విట్జర్లాండ్‌కు చెందిన పబ్లిక్ ఐ అనే సంస్థ పరిశీలించి, పరిశోధించి ప్రకటించింది. ఇది నిజమేఅన్నట్లుగా ఈ మధ్య కాలంలో లాన్సెట్ ప్రచురించిన ఒక వ్యాసంలో భారతదేశంలో 9 నుంచి 12 నెలల మధ్య వయస్సున్న చిన్న పిల్లల్లో కోటీ 20 లక్షల మంది ఊబకాయంతో బాధపడుతున్నారని, ఇది అనేక అనారోగ్యాలకు దారి తీస్తుందని ఆ వ్యాసంలో పరిశోధన వివరాలు వెల్లడించాయి. అంటే దేశంలో నెస్లే వాడిన పిల్లలందరూ జబ్బున పడుతున్నట్లేనని స్విట్జర్లాండ్ కంపెనీ ప్రకటిస్తే తప్ప మనకు తెలియదు. దీనిపై కూడా కేంద్రం ఇప్పటివరకు నిషేధ నిర్ణయం లేదా వాటిని సమూలంగా పరీక్షించే నిర్ణయం తీసుకోకపోవడం విచారకరమైన విషయం. ఇటు దేశీయ కంపెనీలు, అటు బహుళజాతి కంపెనీలు ఆరోగ్యం కోసం, ఆకలి తీర్చడం కోసం చేసే ఉత్పత్తులు ప్రాణాంతకంగా మారుతున్నాయంటే మనమెలా బతుకుతున్నామో అర్థం చేసుకోవచ్చు. దేశంలో అన్ని ఆహార ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను నిర్ధారించేందుకు సంస్థలయితే పేరుకు ఉన్నాయి. కాని వాటి పని తీరు ఏమిటో ఎవరికీ తెలియని బ్రహ్మ పదార్థంలా తయారైంది. పాలన సాగిస్తున్న పాలకులు ఆహార, ఫార్మా కల్తీలపై ఉక్కు పాదం మోపి నిర్ణీత కాల వ్యవధి లోపు కఠిన శిక్షలు విధిస్తే తప్ప ప్రజలు బతికి బట్టకట్టలేని పరిస్థితులున్నాయి. కేంద్రం ఆహార నాణ్యతను నిర్ధారించే సంస్థలకు మరిన్ని అధునాతన ల్యాబ్‌లు, పరికరాలు,

అవసరమైన సిబ్బంది ఇస్తే తప్ప దేశీయ ఆహార, ఫార్మా ఉత్పత్తుల నాణ్యత మిథ్యగానే మిగిలిపోనున్నది.

# రసాయన ఆయుధాలతో జీవ మనుగడే ప్రశ్నార్థకం..!



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

'అంతర్జాతీయ రసాయన ఆయుధాల సమావేశం'లో తీసుకున్న నిర్ణయాలు 29 ఏప్రిల్ 1997 నుంచి అమలులోకి వచ్చాయి. 11 నవంబర్ 2005న ఐక్యరాజ్యసమితి నిర్వహించిన 10వ సర్వసభ్య సమావేశంలో నిర్ణయించిన ప్రకారం ప్రతి ఏటా 29 ఏప్రిల్ రోజున 'రసాయన యుద్ధ క్షతగాత్రుల స్మారక దినం' పాటించుట అనవాయితీగా మారింది. ఈ వేదికగా రసాయన యుద్ధ క్షతగాత్రులకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ, ప్రాణాలు కోల్పోయిన మిలియన్ల ప్రజల ఆత్మశాంతికి ప్రార్థనలు చేయడం, విష రసాయనాల పట్ల అవగాహన, రసాయన ఆయుధాల వినియోగాన్ని నిషేధించాలనే ఉద్యమాలు చేపడతారు. ప్రపంచవ్యాప్తంగా 193 దేశాల సభ్యత్వం కలిగిన 98 శాతం అంతర్జాతీయ సమాజం ఏకగ్రీవంగా అంగీకరించినట్లు 'రసాయన ఆయుధ్ధాల నిషేధ సంస్థ (ఆర్గనైజేషన్ ఫర్ ది ప్రొహిబిషన్ ఆఫ్ కెమికల్ వెపన్స్, ఓపిసిడబ్ల్యూ)' సూచనల ప్రకారం రసాయన ఆయుధ్ధాలను నిషేధించాలనే విషయాలను మరోసారి పునరుద్ఘాటించడం జరుగుతుంది. ఓపిసిడబ్ల్యూ చొరవను గుర్తించిన నోబెల్ పురస్కార కమిటీ 2013లో ఆ సంస్థకు 'నోబెల్ శాంతి బహుమతి'ని కూడా ప్రకటించడం ముదావహం. 30 నవంబర్ రోజున కూడా 'రసాయన ఆయుద్ధ క్షతగార్తుల స్మారక దినం' పాటించుట కొన్ని దేశాల్లో జరుగుతున్నదని గుర్తుంచుకోవాలి.

రసాయన ఆయుధాల వినియోగం:

1914–18 మధ్య జరిగిన ప్రపంచ యుద్ధం–?లోనే విచక్షణారహితంగా రసాయన ఆయుద్ధాలను విరివిగా వినియోగించడం చరిత్రలో మరిచిపోలేని చీకటి కోణంగా నిలిచింది. ఈ మహా విపత్తులో లక్షకు పైగా మరణాలు, మిలియన్ల ప్రజలు గాయపడడం మరిచి పోలేని అమానవీయ దుర్ఘటనగా నిలిచింది. అదృష్టవశాత్తు 1939–45 మధ్య జరిగిన ప్రపంచ యుద్ధం–?లో ఎలాంటి రసాయన ఆయుధాలు వినియోగించక పోవడంతో అపార ఆస్తి ప్రాణ నష్టం నివారించినట్లు అయ్యింది. రసాయన ఆయుద్ధాలు సృష్టించే ఆస్తి ప్రాణ నష్టాలు, క్షతగాత్రుల రోదనలకు చలించిన అంతర్జాతీయ సమాజం 1993లో 'రసాయన ఆయుధాల సమావేశం' నిర్వహించి భవిష్యత్తులో రసాయన ఆయుధాల వినియోగాన్ని నిషేధించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

రసాయన ఆయుధాల వర్గీకరణ:

ఓపిసిడబ్ల్యూ నిర్వచనం ప్రకారం మానవాళి ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగించడంతో పాటు ప్రాణాలు సహితం హరించగల రసాయనాలను 'రసాయన ఆయుధాలు'గా వర్గీకరిస్తారు. రసాయన ఆయుధాల్లో న్యూక్లియర్, బయలాజికల్, రేడియోలాజికల్, మాస్ డిస్ట్రక్షన్ వెపన్స్ అనబడే వర్గాలు ఉన్నాయి. మానవ శరీరంపై వాటి దుష్ప్రభావాన్ని బట్టి బ్లిస్టర్ ఏజంట్లు (ఫాస్జీన్ ఆక్జిమ్, లివిసైట్, మస్టర్డ్ గ్యాస్), నర్వ్ ఏజెంట్లు (సరిన్, సోమన్, తబున్), బ్లడ్ ఏజెంట్లు (సయనోజన్ క్లోరైడ్, హైడ్రోజన్ సయనైడ్), ఛోకింగ్ ఏజెంట్లు (క్లోరోపిక్రిన్, ఫాసజీన్, క్లోరిన్), లాక్రిమేటరీ ఏజెంట్లు (టియర్ గ్యాస్, పెప్పర్ స్ప్రే) లాంటి రసాయన ఆయుధాలు ఉన్నాయి. మానవ నిర్మిత 'వీఎక్స్' అనే రసాయన ఆయుధం అత్యంత ప్రమాదకారి అని గుర్తించారు. వాయు/ద్రవ/ఘన రసాయన ఆయుధ వినియోగంతో మానవాళి మాత్రమే కాకుండా సకల జీవరాశి కూడా దుష్ప్రభావానికి గురి అవుతుంది.

రసాయన ఆయుధాల దుష్ప్రభావాలు:

అమెరికా, ఉత్తర కొరియా లాంటి పలు దేశాల్లో నేటికీ రసాయన ఆయుధాల నిల్వలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. రసాయన విషప్రభావానికి లోనైనపుడు చర్మం, కళ్ళు, ఊపిరితిత్తులు, వాయునాళం లాంటి అవయవాలు దుష్ప్రభావానికి గురి అవుతాయి. రసాయన ఆయుధ విష ప్రభావంతో ఊపిరి సమస్య, ఉక్కిరిబిక్కిరి కావడం, స్పర్శ చికాకు, కేంద్ర నాడీ మండలానికి నష్టం, కళ్ళు / ముక్కులోంచి నీరు కారడం, రక్తంలోకి విష రసాయనాలు చేరడం లాంటి తీవ్ర సమస్యలు ఉత్పన్నమై చివరకు మరణం కూడా కలుగవచ్చు. రసాయన ఆయుధాలతో మానవాళి, జీవరాశులు మరియు పర్యావరణం కూడా ప్రభావితం అవడం వల్ల అపార దీర్ఘకాలిక నష్టం వాటిల్లుతుంది. చైనా సంధించిన జీవ ఆయుధంగా భావిస్తున్న కరోనా మహమ్మారి వల్ల మానవాళి మాత్రమే భయపడింది. రసాయన ఆయుధాల వల్ల మానవ జాతితో పాటు సమస్త జీవరాసులు, పర్యావరణం కూడా విష ప్రభావానికి గురి కావడం జరుగుతుంది. కరోనా వలె రసాయన ఆయుధాలకు కూడా పేద ధనిక విచక్షణలు లేవు. వాటి ముందు అందరూ సమానమే. ఇలాంటి అత్యంత ప్రమాదకర రసాయన ఆయుధాల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని సమస్త మానవ సమాజం ముక్తకంఠంతో కోరుతున్నది. విభేదాలను చర్చలతో, పట్టువిడుపులతో పరిష్కరించుకుంటూ, యుద్ధాలు లేని ప్రపంచాన్ని మానవీయ కోణంలో ప్రేమల పునాదుల మీద నిర్మించుకుందాం.

# సాగునీటి వివక్షత పై ఎలుగెత్తి చాటిన విద్యాసాగర్ రావు

వలస పాలకుల స్వార్థ పాలనలో, సాగు నీటి రంగంలో జరిగిన అన్యాయాలు, ప్రాజెక్టు ల్లో మోసంపై గణాంకాలతో తెలంగాణ జాతిని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి విద్యాసాగర్ రావు. తెలంగాణకు నీటి విషయంలో జరిగిన మోసం, ప్రాజెక్టులపై జరిగిన అన్యాయం పై విద్యాసాగర్‌రావు చేసిన పోరాటం, అధ్యయనం అనన్య సామాన్యం. సాగునీటి రంగలో నిపుణులైన విద్యాసాగర్ రావు ఉమ్మడి రాష్ట్రంలో తెలం గాణకు నీటి కేటాయింపుల విషయంపై జరిగిన అన్యాయం పై ఎలుగెత్తి చాటారు. నీటి పారుదల శాఖలో వివిధ పదవులలో, హెూదాలలో పని చేసిన ఆయన, టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు ప్రాజెక్టులు, నీటి కేటాయింపు లపై ఎప్పటికప్పుడు సమాచారం, సలహాలు ఇస్తూ సందేహాలను నివృత్తి చేసేవారు. సాగునీటి రంగంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఆయన ఆధార సహితంగా, బహిర్గత పరిచి, ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ను ప్రేరేపించడంలో, ఉద్యమ తెరాస పార్టీ అధినేతకు వెన్ను దన్నుగా ఉన్నారు. అలా కేసీఆర్‌కు ఉన్న అతి దగ్గర వ్యక్తులలో విద్యాసాగర్ రావు ఆంతరంగిక ముఖ్యులలో ఒకరై పోయారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తన పరి జ్ఞానంతో కొత్త ప్రాజెక్టుల రూప కల్పనలో ఆయన భాగస్వామ్యం విడదీయ జాలనిది, ఆయన పాత్ర నిజంగా మరువలేనిది.. "జయశంకర్ తర్వాత తెలంగాణ జాతికి దక్కిన మరో గొప్ప తెలంగాణ మహానుభావుడు విద్యాసాగర్ రావు" అని కేసీఆర్ చేత ప్రశంసింప బడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ ఆయన.ఆర్. విద్యాసాగర్‌రావు (14 నవంబరు 1939 %–% 2017 ఏప్రిల్ 29) తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చెందిన జాజిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, రాఘవరావు దంపతులకు విద్యా వంతుల కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న స్థితి, వారి కుటుంబంలో అందరికీ చదువు పట్ల ఆసక్తి కలగడానికి హేతువైంది. వారి గ్రామంలో తొలి సారిగా మెట్రిక్యులేషన్ చేసిన వ్యక్తి రాఘవ రావు కాగా, మొదటి పట్టభద్రులు రాఘవరావు పెద్ద కుమారుడు, మొట్ట మొదటి ఇంజనీరింగ్ పట్టభద్రుడు విద్యాసాగర్‌రావు కావడం విశేషం. విద్యాసాగర్ రావు 1960లో హైదరాబాదు లోని ఉస్మానియా విశ్వ విద్యాలయము నుండి ఇంజనీరింగ్ లో పట్టభద్రు లయ్యారు. 1979 లో రూర్కీ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం ఐఐటి రూర్కీ) లో నీటి వనరుల అభివృద్ధి లో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ఆయన 1983లో అమెరికా లోని కొలోరాడో స్టేట్ విశ్వ విద్యాలయం నుండి నీటి వనరుల వ్యవస్థ ఇంజనీరిం గులో డిప్లొమా పొందారు. ఆయన 1990లో ఢిల్లీ విశ్వ విద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో పట్టాను కూడా సంపాదించారు. బీటెక్ పూర్తి అయిన వెంటనే క్యాంపస్‌లోని మహిళా కాలేజీ మెయింటెనెన్స్ ఇంజినీరుగా ఉద్యోగంలో చేరారు. కళల పట్ల ఆసక్తి కలిగిన ఆయన, ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా రాయటం, నాటకాలు వేయడం వంటి హాబీ లకు దూరం కాలేదు. అను దినం సాయంత్రం విధుల నిర్వహణ అనంతరం రవీంద్ర భారతికి వెళ్ళేవారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేసి, అనంతరం ఢిల్లీకి వెళ్లారు. కేంద్రంలో మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్, నీటిపారుదల శాఖలో ఇంజ నీరుగా పనిచేశారు. ఢిల్లీలో ఉన్న సమయంలో సాగునీటి విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసు కున్నారు. ఉద్యోగం నుండి విశ్రాంతి పొందాక, తరువాత తిరిగి హైదరాబాద్ వచ్చారు. దాదాపు 34 సంవత్స రాల పాటు కేంద్ర జల సంఘం లోనే విధులు నిర్వహించడం తో ఆయన దేశ వ్యాప్తంగా జల వనరుల అంశంపై అపారమైన అనుభవం గడించారు.

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల విషయాలపై సమగ్ర అవగా హన, సరైన ఆలోచనను కలిగి ఉండేవారు. 2016 నవంబ రులో కాకతీయ విశ్వ విద్యాలయంచే నిర్వహించ బడిన "మిషన్ కాకతీయ" ప్రాజెక్టుకు సంబంధించిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన ప్రసంగంలో వ్యవసాయ రంగంలో నీటి పారుదల ప్రాజెక్టు లపై ప్రభుత్వ విధానాలను సమగ్రంగా వివరించారు.

2014లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (భారత దేశం) ఆయనను "లీడింగ్ ఇంజ నీరింగ్ పెర్సనాలిటీస్ ఆఫ్ ఇండియా"గా గుర్తించి, పురస్కార గ్రహీతను చేసింది. ఆయన ఎన్నో రచనలు చేశారు. పత్రికల్లో రాసిన వ్యాసాలన్నింటినీ కలిపి.. 'నీళ్లు–నిజాలు' పేరుతో పుస్తక రూపంలో ప్రచురించారు. అలా "నీళ్ళు నిజాలు విద్యాసాగర్ రావు"గా పేరెన్నిక గన్నారు. ఎన్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'జై బోలో తెలంగాణ' చిత్రంలో ఉచిత పాత్రలో నటించారు.



ఐక్యరాజ్య సమితి ఇన్విరాన్ మెంటల్ ప్రోగ్రామ్‌లో సభ్యు డిగా, సెంట్రల్ వాటర్ కమి షన్‌లో చీఫ్ ఇంజనీర్‌గా సేవలు అందించిన విద్యాసాగర్ రావు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు. 12వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పన లోనూ సలహాలు అందించారు.

సాగునీటి రంగ రిటైర్డ్ చీఫ్ ఇంజినీరుగా, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సలహాదారుగా

సుపరిచితులు అయిన విద్యా సాగర్‌రావు రచయితగా, నటునిగా చూపిన ప్రతిభ గురించి చాలా మందికి తెలియదు. గిరీషం కలం పేరుతో ఆయన రాసిన రచనలు అనేక పత్రికల్లో ప్రచురించారు. బాల్యంలో కవి సమ్మేళనాలు, నాటకాల ప్రదర్శనలకు వెళ్లేవారు. కాలేజ్ స్థాయి వివిధ పోటీల్లో పాల్గొని, నాటకాలు కూడా వేసేవారు.

కొంత కాలం ఆనారో గ్యానికి గురై, 2017 ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో దివంగ తులైనారు.

## ప్రజాసేవలో ఘనాపాఠీ ... రారెవరూ ఆయనకు సాటి

నీతి, నిజాయతీలకు మారుపేరు, నిబద్ధతకు ప్రతిరూపం ఆయన. తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన ప్రజా నాయకుడు. రాజకీయాల విలువలకు పెద్దపీట వేసి, ప్రజాపోరాటాల్లో పాల్గొన్న చైతన్యశాలి. స్వాతంత్ర్య సమరయోధుడు, ఉత్తమ శాసనసభ్యుడు, గ్రంథాలయోద్యమ సారథి, రాష్ట్ర తొలి అధికార భాషా సంఘం అధ్యక్షుడు, బహుగ్రంథకర్త. పోరాట యోధుడు, ప్రజా సేవకుడు. ఆజన్మ బ్రహ్మచారి, అపర భీష్ముడు.

ఎందరికో స్ఫూర్తి ప్రదాతగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఖాదీ దుస్తులతో, చేతిలో ఖాదీ సంచితో నిరాడంబరంగా కనిపించే అజాత శత్రువు. ఆయన గురించి ఎంత రాసినా తక్కువే. ఆయనే ప్రజలు మెచ్చిన నేత...వావిలాల గోపాల కృష్ణయ్య. వావిలాల గోపాలకృష్ణయ్య (సెప్టెంబరు 17, 1906 – ఏప్రిల్ 29, 2003) భారత స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యుడు, పద్మ భూషణ పురస్కార గ్రహీత. కళా ప్రపూర్ణ బిరుదు గ్రహీత. 1906 సెప్టెంబరు 17న గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో వావిలాల నరసింహం, పేరిందేవి దంపతులకు నాలుగో సంతానంగా జన్మించారు.

పలనాడు పుల్లరి సత్యాగ్రహంలో గార్లపాటి హనుమంతరావు తదితర నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘ సభ్యుడిగా ఉంటూ, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావల్సిందేనని పట్టుబట్టారు. 1925లోనే సత్తెనపల్లిలో 'శారదానిలయం' అనే గ్రంథాలయాన్ని, వావిలాల గోపాలకృష్ణయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ హయర్ స్టడీస్ అనే సంస్థని గుంటూరు అరండల్‌పేటలో ఏర్పాటు చేశారు. 1974 - 77 కాలంలో తెలుగు అధికారభాషా సంఘం అధ్యక్షునిగా, గుంటూరు జిల్లా కాంగ్రెస్ సంఘ సంయుక్త కార్యదర్శిగా, గుంటూరు జిల్లా కాంగ్రెస్ సివిక్ బోర్డు సభ్యుడిగా పనిచేసారు. 1952లో సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి, గెలుపొందారు. 1952లో సత్తెనపల్లి నియోజకవర్గం ఏర్పడటంతో ఆక్కడ పోటీ చేసి తొలి శాసన సభ్యుడిగా ప్రజలకు సేవలు అందించారు. 1952, 1955, 1962, 1972 ఎనికల్లో వరుసగా నాలుగు పర్యాయాలు శాసన సభ్యునిగా గెలిచి 19 ఏళ్ల పాటు ప్రజా సేవలో నిలిచారు. ఆయన కృషి ఫలితంగానే శాతవాహన నూలు మిల్లు, ఫణిదం చేనేత సహకార సంఘం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటయ్యాయి. సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు ఎంతో కృషి చేశారు. మద్యపాన నిషేధ ఉద్యమ సంస్థ బాధ్యుడిగా, గ్రంథాలయ ఉద్యమ రథ సారధిగా, దళిత, గిరిజనోద్ధరణ ఉద్యమ నాయకుడిగా ఆయన ముందు నడిచారు. పద్మభూషణ్‌తో పాటు ఎన్నో పురస్కారాలు, సత్కారాలను అందుకున్నారు. ఏకసంథాగ్రాహి, తెలుగు ఆంగ్ల భాషలలో అనేక గ్రంథాలు రచించిన మేధావి. తెలుగులో నలభై అయిదు, ఆంగ్లంలో పదహారు పుస్తకాలు రచించారు. 1922లో 'శివాజీ', 1947లో మద్రాసు మంత్రివర్గమా ఎక్కడికి? 1951లో విశాలాంధ్రం, 1976–77లో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యమం తదితర రచనలు చేశారు. పత్రికా విలేఖరిగా ప్రారంభించి ప్రజా సేవకే సర్వం త్యాగం చేసిన త్యాగశీలి, ధన్య జీవి గోపాలకృష్ణయ్య. సుదీర్ఘమైన ఆయన ప్రజా జీవిత ప్రస్థానంలో అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. 'విశాలాంధ్ర' ఉద్యమం, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం. అన్నిటికన్నా అతి ముఖ్యమైనది నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కోసం ఆయన చేసిన కృషి మరువ రానిది. నాటి ప్రధాని నెహ్రూ చేత ఆ ప్రాజెక్ట్ కు శంఖుస్థాపన చేయించటంలో వావిలాల కృషి మరవ లేనిది. ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆయనను 'కళాప్రపూర్ణ' అనే సత్కారంతో గౌరవించింది. భారత ప్రభుత్వం వీరిని 'పద్మ భూషణ్' బిరుదుతో సత్కరించింది. చివరి రోజులలో ఆనారోగ్యానికి గురై నిమ్స్‌లో కొంతకాలం వైద్యం చేయించుకొన్న ఆయన 2003 ఏప్రిల్ 29న మరణించారు. వావిలాల శత జయంతిని పురస్కరించుకొని 2006 సెప్టెంబర్ 14వ తేదీ ప్రభుత్వ ఆధ్వర్యంలో నాటి ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య, నాటి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు, నాటి సహకార శాఖ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ తదితరుల భాగస్వామ్యంతో సత్తెనపల్లి తాలుకా సెంటర్‌లో వావిలాల గోపాలకృష్ణయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారు.

## సజీవ సాక్ష్యాలు..మైదం చంద్రశేఖర్ చిత్రాలు



"చంద్ర" పేరుతో దేశ విదేశాలలో పేరెన్నిక గన్న అపురూప చిత్రకారుడు, శిల్పి, కార్టూనిస్టు మైదం చంద్రశేఖర్. కళ్లకు కనిపించిన, కళ్ల ముందు కదలాడిన ఊహలకు జీవం పోసి, గీసే గీతలతో అద్భుత సృష్టి చేయడానికి అనర్హమైనది ఏదీ లేదని నిరూపించిన ప్రతిభాశాలి చంద్ర.

చంద్ర 1946, ఆగష్టు 25వ తేదీన వరంగల్ జిల్లా, నర్సింహులపేట మండలం, పెద్దముప్పారం గ్రామంలో సోమలక్ష్మి, రంగయ్య దంపతులకు జన్మించారు. 1955లో హైదరాబాద్ లోని సుల్తాన్ బజార్ పాఠశాలలో మెట్రిక్ వరకు చదివారు. సైఫాబాద్ సైన్స్ కళాశాలలో పి.యు.సి (ప్రీ యూనివర్శిటీ కోర్స్) పూర్తి చేశారు. తర్వాత ఫైన్ ఆర్ట్స్‌లో పట్టభద్రులు అయినారు. డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో ఆర్టిస్ట్ కమ్ డిజైనర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు.

బాపు తర్వాత ఆ స్థాయిలో విరివిగా వార, మాస పత్రికలకు బొమ్మలు గీసిన ఖ్యాతి చంద్రకే దక్కుతుంది. ఒకనాడు ఏ ఇంట చూసినా సాహిత్య గ్రంథాలు, నవలలు, కథల పుస్తకాలు దర్శనం ఇవ్వగా, అనంతర కాల గమనంలో పత్రికలు ప్రజలకు చేరువై, చదువరుల నిత్య జీవితాలలో మమేకం కావడంతో వాటిలో తాను బొమ్మలు వేయడంలో సాధనచేసి, భావాత్మకమైన రేఖాచిత్ర కళలో తన దైన ప్రత్యేక ముద్ర వేశారు చంద్ర. తొలిరోజుల్లో బాపు అడుగు జాడల్లో నడిచిన చంద్ర ఆ తర్వాత తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు.

ఆయన కొన్ని వేల కథలకు చిత్రాలను సమకూర్చారు. ఎన్నో పుస్తకాలకు ముఖచిత్రాల రూప కల్పన చేశారు. వేలకొద్దీ కార్టూనులు గీశారు. చిత్రకళ మీద వ్యాసాలు, సమీక్షలు, కవితలు... అలాగే చంద్ర దాదాపు 150 కి పైగా కథలు రాసి, వివిధ పత్రికలలో ప్రచురించారు. ఆయన మొదటి కార్టూను 1959లో ఆంధ్ర పత్రికలో, మొదటి కథ 1961లో ఆంధ్రప్రభలో అచ్చయ్యాయి. ఇతడు జ్యోతి, యువ మాస పత్రికలలో ఆర్టిస్టుగా పని చేశారు. స్వాతి మాసపత్రిక, మయూరి వారపత్రిక, పుస్తక ప్రపంచం మాసపత్రికలలో సంపాదక వర్గంలో పనిచేశారు. 1970 నుండి 1976 వరకు విప్లవ రచయితల సంఘంలో సభ్యుడుగా ఉన్నారు. విరసం కళాకారుడిగా ఎమర్జెన్సీ సమయంలో జైలుశిక్షను అనుభవించారు. ఇరవై సినిమాలకు, ఆరు డాక్యు మెంటరీ చిత్రాలకు కళా దర్శకుడిగా పనిచేశారు. రెండు డాక్యుమెంటరీ చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఇంద్రధనుస్సు, వెన్నెలవేట మొదలైన టి.వి.సీరియల్స్‌కు దర్శకత్వం వహించారు.

చంద్ర వేసిన బొమ్మలు పాత్రలనే కాక ఆ పాత్రల లోతుల్లోని మానసిక ఆనందాల్ని, అంతరంగాల అల్లకల్లోలాల్ని, సంఘర్షణల్నీ చెబుతాయి. కను చూపుల ద్వారా గ్రహించిన దృశ్యాలను, మానస రూపాలను, చేతి మునివేళ్లతో అలవోకగా కుంచెతో జాలు వారించి, సజీవాలుగా, అగణిత రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలను చిత్రీకరించి, అజరామరాలుగా చంద్ర తీర్చి దిద్దారు. కళా ప్రేమికుల మనో ఫలకాలపై చెరిగిపోని జ్ఞాపకాలుగా మిగిల్చారు.

నాలుగు దశాబ్దాల పాటు నలుపు తెలుపులో ఇలస్ట్రే షన్స్, రంగుల్లో బొమ్మ లు, కార్టూన్లు, పెయింటింగ్స్, గ్రీటింగ్ కార్డులు, లోగోలు గీసిన చంద్రకు దేశ విదేశాలలో ఉన్న అభిమానులకు లెక్కే లేదు. వేల సంఖ్యలో నవలలకు కవర్ పేజీలు వేశారు. దశాబ్దాల పాటు వార ప్రతికలకు పండగ ప్రత్యేక సంచికల్లో కవర్ పేజీలు గీశారు. ఓపెన్ యూనివర్శిటీలో ఆయన పాఠాలు కూడా చెప్పారు.

ప్రముఖ డైరెక్టర్ బి. నరసింగ రావుతో ఉన్న అనుబంధంతో ఆయన చిత్రాలకు ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేయడమే కాకుండా కొన్ని సినిమాలలో నటించారు. మరికొన్ని చిత్రాలలో అతిథి పాత్రలు సైతం పోషించిన చంద్ర, టీవీ సీరియల్స్ ను డైరెక్ట్ చేశారు.

చంద్ర నరాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ, తాజాగా కరోనా బారిన కూడా పడ్డారు. మదర్ థెరిసా రీహాబిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతూ 2001 ఏప్రిల్ 29న రాత్రి మృతి చెందారు.

## మృతుని భౌతిక దేహానికి పూలమాల వేసిన ఎర్రబెల్లి



రాయపర్తి ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి): మండలం కృష్టపురం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు గద్దల ఉప్పలయ్య అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక దేహానికి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు తదనంతరం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి జెడ్పిటిసి రంగ కుమార్ గౌడ్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు నరసింహ చార్యులు,మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

**బిజెపి ప్రధాన కార్యదర్శి మధు.**



ఖానాపురం ,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని మండల బిజెపి ప్రధాన కార్యదర్శి జల్లి మధు తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలో బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటా తిరుగుతూ ప్రధాని నరేంద్రమోడీ దేశ ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మే నెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పుల్లయ్య, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి గ్రామంలో మ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామంలో ఆదివారం మ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సెంటర్ ఇన్చార్జి ముఫసిర్. ప్రారంభించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ ముఫాసిర్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండే విధంగానే ఎడపల్లి గ్రామంలో ప్రభుత్వం సహకారంతో మ్యాక్స్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో హమాలీ మేస్త్రి లక్ష్మయ్య. మరియు రైతులు. గోపి, శ్యాం నాగయ్య పాల్గొన్నారు.

## కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో ఆదివారం జిల్లా కలెక్టర్ భవేష్ మీశ్రా దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్. భవేష్ మీశ్రా ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి దంపతులకు,ముందుగా వారికి అర్చకులు రాజగోపురం నుండి పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి వారి ఆలయంలో అభిషేకం,అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం అర్చక స్వాములు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ ఏమార్వో ప్రహ్లాద్ రాథోడ్ ,ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, మరియు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం. కొనుగోలు ఇన్చార్జులు నరసయ్య, ఉపేందర్.



ఖానాపురం ,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నల వరి ధాన్యముకు గిట్టుబాటు ధర కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పద్మావతి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఇన్చార్జులు గిరగాని నరసయ్య, చెడిపాక ఉపేందర్, గట్ల సుదర్శన్, సింగ్ రాజయ్య తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో మండలంలోని బుధరావుపేట గ్రామంలోని పద్మావతి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ కు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం మంజూరైనట్లు వారు తెలుపుతూ, ఎమ్మెల్యే సహాయ సహకారంతో మంజూరైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో నాయకులతో కలిసి ఆదివారం మరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు వారు తెలుపుతూ, వరి ధాన్యముకు ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ 2203 రూపాయలు కామన్ గ్రేడ్ కు2183 రూపాయలతో కొనుగోలు చేస్తామని వారు తెలుపుతూ వరి ధాన్యమును రైతులు కల్లాల వద్ద ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్ర వద్దకు తీసుకు వచ్చిన వెను వెంటనే మ్యాచర్ తేమశాతం చూసి కొనుగోలు చేస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మూడు పూల్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాదరావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎస్ కే యాకుబ్ పాషా,ప్రధాన కార్యదర్శి పసునూరి వెంకన్న రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామంలో బిజెపి ఎన్నికల ప్రచారం నిర్వహించిన గంగాడి కృష్ణారెడ్డి.



కరీంనగర్, ఏప్రిల్28(వుదయం ప్రతినిధి):కరీంనగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం రోజున తన స్వగ్రామం వీణవంక మండలం నర్సింగాపూర్ లో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం గత పదేళ్ల లో ప్రజా సంక్షేమం , అభివృద్ధి కోసం విజన్ తో పనిచేసిందని, అందుకే దేశ ప్రజలంతా బిజెపి ప్రభుత్వం పై పూర్తి విశ్వాసం, నమ్మకంతో ఉన్నారని, ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ కేంద్రంలో ఏర్పడనుందన్నారు. 60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్కు ఎలాంటి విజన్ లేనిపాలన కొనసాగించిందనీ, దేశాన్ని అన్ని రంగాల్లో వెనక్కి తీసుకపోయే పాలన చేసిందన్నారు అందుకే దేశ ప్రజలంతా కాంగ్రెస్ ను తిరస్కరించే పరిస్థితి వచ్చిందనీ, భారతదేశ దశ దిశ మార్చడానికి గత పదిహేళ్లుగా అహర్నిశలు కృషి చేస్తు దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దడానికి బిజెపి మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అందుకే బిజెపి పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలోకి రానీ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం దండగ అనే భావన ప్రజల్లో ఉందన్నారు. వందరోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ , ఇప్పుడు మాట మార్చిందనీ, కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసానికి బ్రాండ్ అంబాసిడర్ అనేది నేడు స్పష్టంగా ప్రజలకు అర్థమైందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు అభివృద్ధి , ప్రజాసమస్యలు, సంక్షేమం లాంటి అంశాలు కనిపించడం లేదనీ, అందుకే ఆయన రాజకీయ కాలక్షేపం చేస్తున్నారని , పనికిమాలిన రాజకీయాలపైనే ఆయన ఎక్కువ దృష్టి సారిస్తున్నారని ఆయన విమర్శించారు.. బిఆర్ఎస్ అవినీతి అక్రమాలు పై నోరు మెదుపని పొన్నం ప్రభాకర్ బిజెపిపై , బండి సంజయ్ కుమార్ పై అనవసర వ్యాఖ్యలు చేయడమే పనిగా పెట్టుకున్నారని , బి ఆర్ ఎస్ తో పొన్నం కు ఉన్న బంధం ఏంటో ప్రజలకు అర్థమవుతుందన్నారు .ప్రభాకర్ పనిగా పెట్టుకున్నారని , విమర్శించారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ, ఎంపీ బండి సంజయ్ కుమార్ అభివృద్ధి పనులు పార్లమెంటు నియోజకవర్గ వ్యాప్తంగా కనబడతాయన్నారు. సుమారు 12వేల అభివృద్ధి కోట్ల నిధులను అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బండి సంజయ్ కుమార్ తీసుకువచ్చారన్నారు. ప్రజల మేలు కోసం, సంక్షేమం అభివృద్ధి కోసం పరితపించే నాయకుడు బండి సంజయ్ కుమార్ అని, జరగబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని, కమలం పువ్వు గుర్తుకు కు ఓటు వేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి శక్తి కేంద్రం ఇంచార్జీ శ్రీనివాస్ కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి బూత్ అధ్యక్షులు కోమల్ రెడ్డి శ్రీనివాస్ టీ శ్రీనివాస్ గణేష్ వీరారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ గెలుపు కోసం ఊపందుకున్న ఇంటింటి ప్రచారం.





బయ్యారం ,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కాంక్షిస్తు బయ్యారం మేజర్ గ్రామ పంచాయతీ లో మండలం నాలుగవ రోజు మహిళా కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం. ఈ యొక్క సార్వత్రిక ఎన్నికల్లోమాజీ కేంద్ర మంత్రి మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ భారీ మెజారిటీ తో గెలుపు కోసం బయ్యారం లో మహిళలు 4 వరోజు బయ్యారం లోని కాకతీయనగర్ లో ఇంటింటి ప్రచారం చేస్తూ బలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు, ఈ యొక్క కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ నేతలు బయ్యారం మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తగిర నిర్మలా రెడ్డి బయ్యారం ఎంపీటీసీ 2 తమ్మిశెట్టి కుమారి,ఆర్ సి పురం ఎంపీటీసీ భూక్యా లక్ష్మి జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి,ఉప్పలపాడు మాజీ ఉపసర్పంచ్ మూల ఉషారాణి,మాలోత్ పార్వతి,బయ్యారం మండల మహిళ ప్రధాన కార్యదర్శి మండా రేణుక, జయమ్మ నందిపాటి బావాని, బయ్యారం పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికలలో డాక్టర్ మల్లు రవి గెలుపుకై ఇంటింటి ప్రచారం కుంటల రవి



(గద్వాల ఏప్రిల్ 28 వుదయం ప్రతినిధి ) గద్వాల నియోజకవర్గం ప్రజల ఆశాజ్యోతి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ గత పది సంవత్సరాలుగా ప్రజాసేవకు ప్రజల సమస్యలపై పోరాటాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి అండగా ఉంటూ పార్లమెంటు ఎన్నికల్లో ఆయనను గెలిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఐదు గ్యారెంటీ పథకం కార్డులను గడపగడపకు డోర్ టు డోర్ చరా వేసే కార్యక్రమం ప్రారంభించిన 35వ వార్డు ఇంచార్జ్ కుంటల రవికుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం ఖాయమని ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత డాక్టర్ మల్లురవి తీసుకుంటారని తెలిపారు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల అనేకమంది పేదలకు దక్కవలసిన సంక్షేమ పథకాలు దళారులకు చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కొన్ని పథకాలు ఆలస్యమయ్యాయని పార్లమెంటు ఎన్నికల్లో అనంతరం వాటిని కూడా అమలు చేస్తామని తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేసిన డాక్టర్ మల్లు రవి విజయంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు నాగరాజు శాలన్న అక్బర్ సెమివుల్లా నాని తదితరులు పాల్గొన్నార

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి): మండలం మైలారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఫ్యాక్స్ డైరెక్టర్ గబ్బెట లక్ష్మీ యాకయ్య కుమార్తె శ్రావణి –శ్రీకాంత్, పోతిరెడ్డిపల్లి లకావత్ తండా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ హుస్సేన్ కుమారుడు వెంకటేష్ –కీర్తన వివాహ వేడుకల్లో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగకుమార్ గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టునరసింహ చార్యులు, మండల నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూసమాధు, మండల కో ఆప్షన్ ఎండి అశ్రఫ్ పాష, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి ,మాజీ సర్పంచ్ వశపాక కుమారస్వామి, గబ్బెట కొమురయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఘన సన్మానం



జన్నారం,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) ఇంటర్ ఫలితాలలో రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్ర,జిల్లా స్థాయి ర్యాంక్ లు సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో విలాసారం శ్రీవల్లి బైపీసీ లొ 982 మార్కులు,జిల్లా,మండల్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆదివారం రోజున ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు ఎర్ర ప్రమీల,జడ్పీటీసి,చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్,కరస్పాండెంట్ ఎర్ర సంపత్,అకాడమిక్ డైరెక్టర్ బీ.ఏ వరప్రసాద్,కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్,డీన్ అన్నపూర్ణ,కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బరువు మోస్తా.. మీ బాధ్యతలు చూస్తా.

**– కూరగాయల మార్కెట్లో బస్తా ఎత్తిన రఘురాం రెడ్డి**



ఖమ్మం ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి): సీ పీ ఎం, సీ పీ ఐ బలపర్చిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి జనంతో మమేకమవుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆదివారం ఉదయం కూరగాయల మార్కెట్లో ఓట్లు అభ్యర్థిస్తూ.. హమాలీలతో కలిసి ఉల్లిగడ్డల బస్తాను భుజాలపై వేసుకొని మోశారు. అందరిలో ఒకడిలా ఉంటానని, ప్రజాసేవలో బాధ్యతలు సమర్థంగా నిర్వహిస్తానని అన్నారు.

## రామాలయ భూమి పూజలో పాల్గొన్న బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు



ఖమ్మం ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని రామన్నపేట కాలనీలో నూతనంగా నిర్మాణం చేయనున్న రామాలయ భూమి పూజ కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు ఖమ్మం పార్లమెంట్ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అక్కడ ఉన భక్తులను కలిసి ముచ్చటించారు.

## ఆర్ఎస్ఎస్ శిక్షణా తరగతులు ప్రారంభం

ఆందోల్, ఏప్రిల్ (ఏ.ఎం.ఎస్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలోని వివేకానంద గ్లోబల్ పాఠశాలలో ఆర్ఎస్ఎస్ రెండు రోజుల శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా యోగా కరాటే కర్ర సాము దేశభక్తి నిర్మాణం వంటి భారతీయ సాంస్కృతిక సాంప్రదాయాల గురించి శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 11 గ్రామాల నుంచి 60 మంది విద్యార్థులు శిక్షణలో పాల్గొంటున్నారని వర్గ పాలక్ తెలిపారు.

## ఆస్తిపాస్తులు లేని బండికి అంత డబ్బు ఎక్కడిది

: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్, ఏప్రిల్28(వుదయం ప్రతినిధి):అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేసినప్పుడు భార్య మంగళ సూత్రాన్ని అమ్మి నామినేషన్ రుసుం చెల్లించాలని చెప్పుకున్న బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు వందల కోట్ల డబ్బు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపెల్లి గ్రామంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడారు.
ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ 2014లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేసేందుకు భార్య మెడలోని మంగళసూత్రం విక్రయించి నామినేషన్ రుసుం చెల్లించినట్టుగా బండి అప్పట్లో చెప్పుకున్నారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు మూడు పర్యాయాలు అసెంబ్లీకి, రెండు పర్యాయాలు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన బండి సంజయ్ కు అంత డబ్బు ఎక్కడిదన్నారు. ఎంపీగా గెలిచిన తర్వాత వందల కోట్లు సంపాదించారనే ప్రచారం సర్వత్రా జరుగుతోందన్నారు. ఎలాంటి ఆస్తిపాస్తులు లేని బండి సంజయ్ అవినీతితోనే ఆ డబ్బు సంపాదించారని ఆయన ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని అదాని,అంబానీ కంపనీలకు దోచి పెట్టారని ఆయన విమర్శించారు. ఎంపీగా బండి సంజయ్ పూర్తిగా విఫలమయ్యారని కరీంనగర్ రైల్వే స్టేషన్ స్థాయి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు పంచిపెడతామని చెప్పారు. నీతులు వల్లించే వారి నిజస్వరూపాలు తెలుసుకున్న ప్రజలు ఈసారి ఎన్నికల్లో బండికి మన పాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల ప్రచార నిమిత్తం గ్రామాలకు వెళ్లిన ప్రజల నుంచి లభిస్తున్న మద్దతు, స్పందన చూస్తే 50 వేల ఓట్ల మెజార్టీతో తాను గెలుపొందడం ఖాయమని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిక

ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి



రాయపర్తి ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి): మండలంలోని కిష్టాపురం కోలనపల్లి, వాంకుడొత్తూ తండా, గన్నారం, గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుమారుగా 400 మంది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షతులై పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువకప్పిఆహ్వానించారు .అనంతరం పార్టీల్లో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగల నర్సయ్య, ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఈరెడ్డి నర్సింహ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ కుంట రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గూగులోత్ శ్రీనివాస నాయక్, బొమ్మెర కళ్యాణ్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ బండి రాజేంద్రప్రసాద్ ,ఉబ్బన్ నవీన్, గిరిక గాని రాజు, జలగం యాకయ్య , రాజు,ఎల్లేష్ ,సారంగం, మండల, గ్రామ ,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదేళ్ల బీజేపీ పాలనలో ప్రగతి శూన్యం

: బావుపేట ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం విమర్శ





కరీంనగర్, ఏప్రిల్28(వుదయం ప్రతినిధి):కేంద్రంలో కొనసాగిన పదేళ్ల బీజేపీ పాలనలో ప్రగతి శూన్యమని రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఆదివారం కొత్తపల్లి మండలంలోని బావుపేట గ్రామంలో నిర్వహించిన కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు.
సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి చేతులెత్తేశారన్నారు. నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తామని చెప్పి కనీసం ఒక్కరి ఖాతాలో అయినా వేశారా అని ఆయన ప్రశ్నించారు.రైతుల ఆదాయం రెట్టింపు చేయలేదని,రైతులకు పెన్షన్ ఇవ్వలేదని,తెలంగాణ విభజన హామీలు అమలు చేయలేదని ఆయన ఆరోపించారు.పదేళ్లలో ఏ ఒక్క హామీ అమలు చేయకుండా బీజేపీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు.దేవుడి ఫోటో పెట్టుకొని రాముడి పేరుతో కమలనాథులు ఓట్లు అడగడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తే పోటీ నుండి తప్పుకుంటానని కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నట్టు మంత్రి ప్రభాకర్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్టీసి లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడమే కాకుండా ఆరోగ్య శ్రీ మొత్తాన్ని 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు.డబుల్ బెడ్రూమ్ అల్లుడు వస్తే ఎక్కడ పడుకుంటాడు?బిడ్డ ఎక్కడ ఉంటుందన్న కేసీఆర్ ఎన్ని డబుల్ బెడ్రూం లు ఇచ్చారని పొన్నం ప్రశ్నించారు."కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కోరారు. బీజేపీ కో హఠావో , దేశ్ కో బచావో మన అందరి నినాదం కావాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలపై వివక్షత ను నిర్విఘ్నంగా కొనసాగిస్తారన్నారు. నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి సామాన్యులపై భారం మోపారని ఆయన విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ఓడించాలని, ఒకసారి తనకూ అవకాశం ఇచ్చి గెలిపించాలని రాజేందర్ రావు కోరారు.తనను గెలిపిస్తే బావుపేటను మండలం చేస్తానని,సొంత నిధులతో ఎస్సీ కాలనీలో మినరల్ వాటర్ ప్లాంట్ , ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## బారాసకే సంపూర్ణ మద్దతు..

వెంకటరామిరెడ్డి విజయానికి కృషి చేస్తాం

కొండపాక మండలం ముదిరాజ్ సంఘం



కొండపాక/వుదయం:
కొండపాక మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిర్ర రాజు ముదిరాజ్ అధ్యక్షతన మండల స్థాయి ముదిరాజ్ సంఘం ప్రతినిధుల సమావేశం మర్పడగ గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ముదిరాజ్ మహా సభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ..గత కెసిఆర్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. వెంకట్రాంరెడ్డి మెదక్ జిల్లా ప్రజలకు సుపరిచితులైన, మంచి మనసున్న కష్టపడే వక్తిగా గుర్తింపు తెచ్చుకున్నడన్నారు. అలంటి వ్యక్తి మన ఎంపీ అయితే బాగుంటుందని స్పష్టం చేశారు.
ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు.మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగరులో అయన శ్రమ ఉన్నదని కొనియాడారు.గజ్వెల్ అభివృద్ధిలో తన పాత్ర ఉన్నదని పేర్కొన్నారు. వెంకటరామిరెడ్డికి సంపూర్ణ మద్దతు తెలపాలి అని చెప్పారు. ఈ సందర్భంగా కొండపాక మండలం ముదిరాజ్ సంఘం నాయకులు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలిపారు.మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో పనిచేస్తామన్నారు.వెంకటరామిరెడ్డి ముదిరాజ్ సంఘం ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడారు.మెదక్ లో విజయం సాధించిన అనంతరం 100 కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి దాని ద్వారా పేద విద్యార్థులకు విద్య కోసం సహాయం చేస్తానని తెలియజేశారు. నియోజకవర్గానికి ఒక ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి ఒక రూపాయికే ఆ ఫంక్షన్ హాల్లో పేద కుటుంబాలకు పెళ్లిళ్లు చేసుకోవడానికి అందుబాటులోకి తీసుకొస్తానని హామీ ఇచ్చారన్నారు. మంత్రి హరీష్ రావు ఫోన్లో మాట్లాడుతూ పార్టీకి కష్ట కాలంలో మోసం చేసి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయిన నాయకులకు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.నమ్మకద్రోహం చేసిన వారిని క్షమించేది లేదని అన్నారు. తిరిగి పార్టీలోకి తీసుకునేది లేదన్నారు.కార్యక్రమంలో నీలా వెంకటేష్ ,సున్నం భాస్కర్, స్వామి, రాజు, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి జోరుగా భాజపా నేతల ప్రచారం



పాలేరు ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):బూత్ స్వ శక్తికరణ్ అభియాన్ కార్యక్రమం లో రెండో విడత ఇంటింటికి భారతీయ జనతా పార్టీ సంకల్ప పత్రం చేర్చే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంటు ఎమ్మార్పీఎస్ జనసేన తెలుగుదేశం బలపరిచిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపుని కాంక్షిస్తూ మే 13న జరగబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ని గెలిపించవలసిందిగా అందరికి విజ్ఞప్తి చేస్తూ నా సొంత బూతు పాలేరు నియోజకవర్గం బూత్ నెంబర్ 236, 237లలో ఇంటింటా ప్రచారం స్థానిక బూత్ అధ్యక్షులు కార్యకర్తలతోటి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజపా గిరిజన మోర్చా నాయకులు బానోత్ భానియా నాయక్ మండల స్థాయి నియోజకవర్గస్థాయి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల వేట నివారణకు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన పోలీసులు





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లలోని మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రుపల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె ఆదేశాల మేరకు కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పోలీసు శాఖ,అటవీశాఖ,విద్యుత్ శాఖ అధికారులతో అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల వేటకోసం అమర్చే ఉచ్చులు,విద్యుత్ తీగల నివారణకు సమన్వయ సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం పోలీసులు ప్రభుత్వ పాఠశాలలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహదేవపూర్ సిఐ రాజేశ్వరరావు, కాళేశ్వరం ఎస్సై భవానిసేన్ వన్యప్రాణుల వేట నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యలు అనుసరించాల్సిన అంశాలపై అధికారులతో చర్చించారు. అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల వేట కోసం విద్యుత్ తీగలు, ఉచ్చులు బిగించరాదని స్థానికులకు పోలీసులు హెచ్చరించారు. వన్యప్రాణులను వేటాడే వారు, మాంసం విక్రయించే వారి వివరాలు తెలియజేయాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. బైండోవర్ చేసాక వేటకు పాల్పడితే పీడియాక్టులు నమోదు చేస్తామని హెచ్చరించారు.విద్యుత్ వైర్లు ఉచ్చులు కారణంగా వన్యప్రాణులు, మూగజీవాలతో పాటు అమాయక ప్రజలు, రైతులు చనిపోయే అవకాశం ఉందని స్థానికులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మహదేవపూర్, మహదేవపూర్ రేంజ్ అటవీ శాఖ అధికారి కమలాదేవి, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ సదానందం, జిపి సెక్రటరీ సురేష్, ఫారెస్ట్ ,పోలీస్ శాఖల సిబ్బంది తోపాటు ప్రజలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన హనుమండ్ల ఝాన్సీ రెడ్డి



రాయపర్తి ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):మండలంలోని సూర్యతండాలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మునవత్ బన్నానాయక్ కుమారుడు మునవత్ వెంకన్న -యమున ల వివాహ వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. విరి వెంట బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి , రెంటాల గోవర్ధన్ రెడ్డి,ఈ రెడ్డి నర్సింహ రెడ్డి, సిరికొండ కృష్ణారెడ్డి, మంజ నాయక్ , రవి నాయక్ శ్రీనివాస్ నాయక్ ,యూత్ నాయకులు ,మండల , గ్రామ పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## అటవిశాఖ ఆంక్షలు ఎత్తివేయాలంటూ రౌండ్ టేబుల్ సమావేశం

-నేటి నుండి మండల కేంద్రంలో సామాజిక కార్యకర్త భూమాచారి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు.



జన్నారం,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) అటవీ ఆంక్షలు ఎత్తివేయాలంటూ మండల కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఆదివారం రోజున ఉదయం స్థానిక జక్కులచ్చవ్వ బుచ్చయ్య ఆర్యవైశ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో దండేపల్లి,జన్నారం మండలాలకు చెందిన వివిధ సంఘాల నాయకులు సామాజికవేత్తలు మేధావులు ఉద్యమకారులతో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీశాఖ ఆంక్షలు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుందని, జన్నారం మండలం పూర్తిగా అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.జిల్లా అటవి అధికారులు వెంటనే స్పందించి పై ఆంక్షలు ఎత్తివేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్ చేశారు.అటవిశాఖ ఆంక్షలు ఎత్తివేయడానికి నేటి నుండి జన్నారం మండల కేంద్రంలో నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందని సామాజిక పోరాట సమితి సభ్యులు శ్రీరాముల భూమాచారి తెలియజేసారు.నిరాహార దీక్షకు జన్నారం, దండేపల్లి,ఉట్నూరు మండలాల ప్రజలు ప్రజాప్రతినిధులు సామాజిక కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు వివిధ పార్టీలు అన్ని స్థాయిలో ఉన్నటువంటి వ్యాపార వాణిజ్య సంఘాలు మద్దతు తెలపాలని కోరారు.

## ఖమ్మం మీద మోడీ ప్రత్యేక దృష్టి...

బీజేపీని గెలిపిస్తే ఉద్యోగాల సృష్టి .
- ఈ గడ్డ మీద పుట్టిన బిడ్డను... నన్ను దీవించండి ... నేను పక్కా లోకల్... నేను ఈ ప్రాంతం వాడిని...
- ద్రోహం చేసిన ప్రాంతేతరుడు ఓట్ల కొరకే ఒట్టులు.. మాటల గారడీ... కాంగ్రెస్ వైఖరి
- హామీలు అమలు ఆచరణ శూన్యం,.. ప్రగల్భాలు. దాటే .. కోటలు..
- ఖమ్మం బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు



ఖమ్మం ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):తెలంగాణాలో గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఖమ్మం మీద ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని, వారి ద్వారా ఇక్కడి అభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు ఈ గడ్డ బిడ్డగా కృషిచేస్తానని ఖమ్మం పార్లమెంటు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు.
ఖమ్మంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్ షో లో మాట్లాడుతూ-తాను నామినేషన్ పేపర్లు సమర్పించిన రోజు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ గారిని ఖమ్మం పంపారని, 29న బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా గారిని కొత్తగూడెం పంపుతున్నారని, ప్రజల దీవెనలు ఉంటే స్వయంగా మోడీ గారే వస్తారని ప్రజల హర్షధ్వానాల మధ్య చెప్పారు. యావత్ దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, ఇక్కడ సరైన ఎంపీ లేకపోవడం వల్ల ఈ ప్రాంతంలో ఒక్క ఫ్యాక్టరీగానీ, చెప్పుకోదగ్గ విద్యా సంస్థగానీ, వైద్యశాల గానీ రాలేదని అయన అన్నారు. "ఈ గడ్డ బిడ్డగా ఇక్కడి సమస్యలు తెలుసు.బైటి నుంచి వచ్చిన వాళ్లకు మన ఇబ్బందులు ఏమి తెలుస్తాయి? నాకో అవకాశం ఇస్తే అభివృద్ధి పథంలో ఖమ్మాన్నీ చేరుస్తానని అన్నారు. పిండి లేకపోయినా రొట్టెలు చేస్తానని కాంగ్రెస్ ఎచ్చులు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని వినోద్ రావు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు గాల్లో కలిసిపోయాయని చెప్పారు. త్రీ టౌన్ అధ్యక్షుడు కె లక్ష్మీనారాయణ, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరభద్రం, జంగిలి రమణ, అంకతి పాపారావు, రవీందర్, పమ్మి అనిత, శాసనాల సాయిరాం, బీకం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపితోనే బీసీలకు న్యాయం. ......

దేశంలో బిజెపితోనే ఓబీసీలకు న్యాయం జరుగుతుందని, వినోద్ రావు ఉదయం బీసీ సన్నాహక సమ్మేళనంలో చెప్పారు.
ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వీరు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మేళనంలో మాట్లాడుతూ- మోడీ నాయకత్వంలో దేశం పురోగమనంలో ఉంటే, వచ్చే ఎన్నికల్లో మంచి మెజారిటీ వస్తే అయన రిజర్వేషన్లు తీసేస్తారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని అయన అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి విజయ రామారావు మాట్లాడుతూ- పేదరికం, వివక్ష పోవడానికి కృషిచేస్తున్న మోడీని గెలిపించడం ప్రజల సామాజిక, నైతిక బాధ్యత అన్నారు. ఓబిసి రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్, భాను ప్రకాష్, రేఖ సత్యనారాయణ, జ్వాలా నరసింహారావు,రుద్ర మాధవ్, బోయినపల్లి చంద్రశేఖర్, సుధాకర్, అల్లిక అంజయ్య, సరస్వతి తదితరులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దయతోౕౌ%అందరికీ శుభం కలగాలి.



సత్తుపల్లి ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) :సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గుడిపాడు పెద్దమ్మ తల్లి ఆలయంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి జాతరలో సండ్ర వెంకటవీరయ్య పాల్గొని అమ్మవారిని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు, దీవెనలతో మనం చేసే కార్యం సఫలం కావాలని, ప్రజల అంతా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, స్థానిక వార్డు కౌన్సిలర్ మారుతి సూరిబాబు, చల్లగుళ్ల కృష్ణయ్య, మండల నాయకులు దొడ్డ శంకరరావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, మాధురి మధు, వల్లభనేని పవన్ తదితులున్నారు

## కామ్రేడ్లతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి భేటీ



ఖమ్మం ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):సీ పీ ఐ, సీ పీ ఎం బలపర్చిన కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం నగరంలోని సీ పీ ఎం జిల్లా కార్యాలయానికి వెళ్ళారు. ఈ సందర్భంగా అక్కడి నాయకులందరినీ కలిసి కరచలనాలు చేశారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, కల్యాణం వె%శీ%కటేశ్వ రావు తదితరులతో కలిసి సమావేశమయ్యారు. రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. కమ్యూనిస్టుల సహకారం మరువలేనదని అన్నారు. తుమ్మల యుగే%శీ%ధర్, కాంగ్రెస్ నగర కార్యదర్శి మహ్మద్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## లింగమార్పిడి వ్యక్తులకు (ట్రాన్స్ జెండర్ పర్సన్స్) ఓటరు అవగాహన సదస్సు



ఖమ్మం ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ట్రాన్స్ జెండర్లకు ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. %×ఐూజ% జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ శ్రీ. మధుసూదన్ నాయక్ గారు, %ఐ=ఐూ% సన్యాసయ్య గారు, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీరామ్ గారు మరియు డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రాంగోపాల్ రెడ్డి గారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఓటర్ గా నమోదు చేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి, పోలింగ్ రోజున తప్పక ఓటు హక్కు వినియోగించుకునే అవసరాన్ని మరియు ఎలక్షన్ కమిషన్ యొక్క విధివిధానాలను ఉల్లంఘించిన ఎడల మరియు ఓటర్లను ప్రోలోబపరిచే కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు సి-%జఐస్త్రఐశ్రీ% యాప్ ద్వారా ఫిర్యాదు చేసే విధానాన్ని సమగ్రంగా వివరించడం జరిగింది. అట్లాగే ఓటు హక్కు ద్వారా తమకు నచ్చిన ప్రజా ప్రతినిధులు ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందని తెలియజేసినారు. జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ట్రాంజెండర్ మే 13న ఓటు హక్కు వినియోగించుకొనుటకు గాను సదస్సులో అధికారులు వారికి అవగాహన కలిగించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని ట్రాన్జెండర్ లు పాల్గొని ఓటరు అవగాహనా సదస్సును విజయవంతం చేసినారు.

## నా ఖమ్మం జిల్లాలో ప్రజాసేవే లక్ష్యం..

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి
గొల్లగూడెం ఈద్గా గ్రౌండ్ లో వాకర్లతో ఆత్మీయ ముచ్చట
కూరగాయల మార్కెట్ లో ప్రచారం



ఖమ్మం ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):నా సొంత ఊరు అయిన ఖమ్మం జిల్లాలో ప్రజా సేవ చేయడమే లక్ష్యమని, అందుకే ఎంపీ గా పోటీ చేశానని కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచారం చేపట్టారు. తొలుత 14వ డివిజన్ లోని గొల్లగూడెం ఈద్గా మైదానంలో వాకర్లతో కలిసి నడిచారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ముచ్చటించారు. స్థానికంగా కమతం రామకృష్ణ నివాసానికి వెళ్లి..తేనీరు స్వీకరించారు. లివ్యాపారం ఎలా సాగుతోంది..లి అంటూ రాపర్తి నగర్ లోని కూరగాయల మార్కెట్ సందర్శనలో వ్యాపారులను అడిగారు. దుకాణం.. దుకాణానికి తిరిగి హస్తం గుర్తుపై ఓటేసి .. భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రాంగణంలో మాజీ కార్పొరేటర్ తోట రామారావు షాప్ నకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వ్యాపారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తన స్వగ్రామం కూసుమంచి మండలం చేగొమ్మ అని, ఖమ్మంలో గృహం ఉందని అన్నారు. ఎంపీ గా జిల్లా ప్రజలకు నేరుగా ప్రజా సేవ చేసుకుంటానని తెలిపారు. అంతకుముందు పూలు జల్లుతూ.. కోలాటం నృత్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. లిఈ కార్యక్రమాల్లో..లి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి, రైట్ ఛాయిస్ అధినేత మెండెం కిరణ్, నాయకులు మియా భాయ్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, మల్లేపల్లి సర్పంచ్ బండి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్, సాయికిరణ్, తోట ప్రసాద్, షరీఫ్, యోగా గురువు బోస్, వద్దేబోయిన శ్రీనివాసరావు, తాళ్లూరి రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

పటాన్‌చెరు, ఏప్రిల్ (ఎ.ఎం.ఎస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం గుమ్మడిదల బొల్లారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు గడ్డపోతారం గ్రామంలోని పులిగిల్ల ఫంక్షన్ హాల్ లో పార్లమెంట్ ఎన్నికలపై ఏర్పాటు చేసిన సన్నాక సమావేశంలో శనివారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

# ఇల్లు కూల్చి వేతకు యత్నం ..!!!!

- మహిళలపై దాడులు చేయటం జుగుప్సాకరం.
- నిందితులను కఠినంగా శిక్షించి బాధితులకు రక్షణ కల్పించాలి.
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణారావు డిమాండ్.
- సంఘటన స్థలాన్ని సందర్శించిన ప్రజా సంఘాలు , మహిళా సంఘాలు.



ఖమ్మం ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):కోర్టు పరిధిలో కేసు నడుస్తుండగా ఈ స్థలం తమదని ఆరోపిస్తూ కొందరు రియల్ ఎస్టేట్ మాఫియా కు చెందిన వ్యక్తులు శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీ 15వ లైన్ చివరి లో ఉన్న ఇంటిని రెండు జెసిబి లు , ఒక డోజర్ నూ తీసుకొని , ఇల్లు కూల్చి వేతకు ప్రయత్నించటం , ఆ సమయంలో ఇంటిలో ఉన్న మహిళలపై కర్రలతో మరియు రాళ్లతో దాడులకు పాల్పడటం భావ్యం కాదన్నారు . వెంటనే నిందితులను అరెస్టు చేసి , రిమాండ్ కు తరలించి , బాధితులకు రక్షణ కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు డిమాండ్ చేశారు . శనివారం సంఘటన స్థలానికి ప్రజా సంఘాలు , మహిళా సంఘాలతో కలిసి సందర్శించి మాట్లాడారు . కోర్టు పరిధిలో ఇంటికి సంబంధించిన వివాదం ఉండగా చట్టాన్ని తమ చేతులలోకి తీసుకోవడం సమంజసం కాదని , ఖమ్మం నగరంలో పెరుగుతున్న రియల్ ఎస్టేట్ మాఫియా ఆగడాలకు ఇది ఒక నిదర్శనం అన్నారు . పోలీసులు వారితో పాటు ఉన్నతాధికారులు , ప్రజా ప్రతినిధులు ఈ విషయంపై దృష్టి సారించి బాధితులకు న్యాయం చేకూర్చాలని కోరారు . స్థానిక పోలీసులు కొందరు , మరి కొందరు రాజకీయ నాయకులు ఇందులో కుమ్మక్కైనట్లు కనిపిస్తోందని వారు ఆరోపించారు . వీరి వెనక బడా రాజకీయ నేతలు ఉండటం వల్ల ఈ మాఫియా ఈ విధంగా రెచ్చిపోయిందని తెలిపారు . నిన్న మొన్నటి వరకు బి ఆర్ ఎస్ పార్టీలో ఉండి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తుల ప్రమేయం ఉందన్నారు . ఈ విషయంలో న్యాయం జరిగే వరకు తాము వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు . జిల్లాలో న్యాయం జరగకుంటే రాష్ట్రస్థాయిలో కూడా తాము ఉద్యమిస్తామన్నారు . వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భద్రాద్రి - కొత్తగూడెం జిల్లా కన్వీనర్ విక్టోరియా , బీసీ మహిళా సంఘం నాయకురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎస్.కె .నజీమా లు మాట్లాడుతూ ఇంటిలో మహిళలు ఉండగా కొందరు దుండగులు ఇల్లును కూల్చివేతకు ప్రయత్నించటం , మహిళలపై కర్రలు రాళ్లతో దాడులు పాల్పడటం హేయమైన చర్య అన్నారు . ఖమ్మం జిల్లా లో ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని , ఆ మంత్రులు దీనిపై వెంటనే దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఇలాంటి సంస్కృతి ఖమ్మం జిల్లాలో చోటు చేసుకోవటం భయభ్రాంతులకు గురిచేస్తున్న విషయాన్ని గమనించాలని సూచించారు . ఈ మహిళలకు తమ మహిళా సంఘాలు అండదండలుగా ఉంటాయని , పోలీసులు దీనిపై ఎలాంటి ఒత్తిడి లకు లోను కాకుండా చట్టపరమైన చర్యలను తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బద్రునాయక్ , ఐక్య వేదిక ముఖ్య సలహాదారులు , రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య , వివిధ ప్రజా సంఘాలు , మహిళా సంఘాల నాయకులు పద్మ, దినకుమారి , ఉష , ఝాన్సీ , చందు , కృష్ణవేణి, సుశీల బాయ్ , స్వాతి , రవీందర్ నాయక్ , వీరన్న నాయక్ పాల్గొన్నారు .

# నేను పక్కా లోకల్

### నేను మీ వాడిని ఆదరించండి..

తిమ్మారావుపేట లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు రోడ్డు షోకు జనం, పార్టీ కార్యకర్తలు నీరాజనం




వైరా ఏప్రిల్ 28( వుదయం ప్రతినిధి): నేను పక్కా లోకల్.. మీలో ఒకడిని... మీ వాడిని...అందరివాడిని అక్కున చేర్చుకోండి... ఆదరించండి... నాకు ఓటు వేసి గెలిపించండి..మీకు నేను అన్ని విధాలా అండగా ఉండి ఐదేళ్లు కాపాడుకుంటానని బీ ఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. ఏన్కూరు మండలం తిమ్మారావుపేట లో శనివారం రాత్రి జరిగిన రోడ్డు షోకు ప్రజలు, కార్యకర్తలు ఉవ్వెత్తున హాజరై నీరాజనం పలికారు. నామ ను అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ రెండు సార్లు ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపిస్తే తెలంగాణ ప్రయోజనాలు కాపాడడం తో పాటు పార్లమెంట్ సాక్షిగా జిల్లా ప్రజల సమస్యలపై గళం విప్పి, సాధించానని చెప్పారు. ఎంపీలందరికంటే ఎక్కువ రోజులు పార్లమెంట్ కు హాజరై ఎక్కువ ప్రశ్నలు అడిగి, ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తింపు తెచ్చుకుని, జిల్లా ప్రజల గౌరవాన్ని దేశ స్థాయిలో పెంచానని అన్నారు. మళ్లీ ఇప్పుడు గెలిపించి పార్లమెంట్ కు పంపితే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. రాజకేయాల్లోకి రాకముందు నుంచే జిల్లా ప్రజలతో అనుబంధం ఉందన్నారు . పాల్వంచలో టెన్త్ వరకు, కొత్తగూడెంలో ఇంటర్ చదువుకున్నానని,తన తండ్రి నామ ముత్తయ్య పేరుతో ట్రస్ట్ పెట్టి పేదలు, బడుగు బలహీన వర్గాల వారికి సేవా కార్యక్రమాలు చేశానని చెప్పారు. పిలిస్తే పలికే లోకల్ వాడినని, ఆశీర్వదించాలని అన్నారు. సంపాదించిన దానిలో కన్న బిడ్డలకు పెట్టుకున్నట్లు ప్రజల పెట్టుకుని, నిత్యం వారితో 30 ఏళ్లుగా మమేకమై ఉన్నానని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త నామనే అనుకుని గడప గడపకు వెళ్లి తలుపు తట్టి, కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించి , కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి, ప్రజలతో కలిసి పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బాణోత్ మదన్ లాల్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మండల, గ్రామ నాయకులతో పాటు జెడ్పీటీసీ, ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ లో వద్ద పటిష్ట భద్రత చర్యలు.



ఖమ్మం, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి): అసెంబ్లీ సెగ్మెంట్ల ఇవిఎం స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టేఅన్నారు. శనివారం ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి వైరా, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల ఇవిఎం స్ట్రాంగ్ రూం లను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూం ల వద్ద నిరంతరం అప్రమత్తంగా వుంటూ, నిఘా ఉంచాలన్నారు. సిసి కెమెరాల ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూం చుట్టూ పహారా కాయాలన్నారు. అధికారులు ప్రతిరోజు స్ట్రాంగ్ రూం ల సందర్శన చేయాలన్నారు. పర్యటనలో వారు సత్తుపల్లి మండలం కిష్టారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీలు చేశారు. ఓటరు జాబితా పోలింగ్ కేంద్రంలో ప్రదర్శించాలన్నారు. అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఓటరు స్లిప్పులు బల్క్ గా ఇవ్వకూడదని, ఇంటింటికీ తిరిగి అందజేయాలని అన్నారు. ఓటర్లకు ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ, సి-విజిల్ గురించి అవగాహన కల్పించి, యాప్ ను డౌన్లోడ్ చేయించాలన్నారు. అనంతరం సత్తుపల్లి మండలం బి. గంగారం గ్రామంలో మేడిశెట్టివారిపాలెం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర చెక్ పోస్ట్ తనిఖీ చేశారు. వాహన తనిఖీ రిజిష్టరు పరిశీలించారు. ప్రభుత్వ వాహనాలు, రాజకీయ పార్టీల వాహనాలు, అన్ని రకాల వాహనాల తనిఖీలు చేయాలన్నారు. సీజర్లపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఏసీపీ రఘు, ఆర్ అండ్ బి ఇఇ హేమలత, ఆర్డబ్ల్యూఎస్ ఇఇ పుష్పలత, తహశీల్దార్లు శ్రీనివాస్ రావు, యోగేశ్వర రావు, సత్తుపల్లి మునిసిపల్ కమీషనర్ రవిబాబు, అధికారులు తదితరులు ఉన్నారు.

# నేడే వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ దళిత ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి.



వర్ధన్నపేట ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ దళిత ఆత్మీయ సమ్మేళనానికి దళితులు అధిక సంఖ్యలో తరలి రావాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో నరకుడు వెంకటయ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరకాల,నియోజకవర్గంలోనీ,గీసుగొండ(కోనాయి మాకుల) పీఎస్ఆర్ గార్డెన్ నందు నేడు ఉదయం 11:00 గంటలకు కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యము లో ఈ దళిత ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్రఅధ్యక్షులు ,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరగారి ప్రితం ,పరకాల ఎమ్మెల్యే వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రేవూరి ప్రకాష్ రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.కడియం కావ్య ,కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ హాజరవుతున్నట్లు తెలిపారు,వరంగల్ జిల్లాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం జిల్లా కమిటీ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు , దళిత ఎంపీపీ లు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు లు, మాజీ సర్పంచ్ లు ,జిల్లా ఎస్సీ సెల్ కమిటీ,ఎస్సీ సెల్ 13 మండలాల అధ్యక్షులు,ఎస్సీ సెల్ టౌన్ ప్రసిడెంట్ లు,ఎస్సీ సెల్ నియోజకవర్గ కమిటీ లు,దళిత నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమమును విజయ వంతం చేయాలని నరకుడు వెంకటయ్య అన్నారు.


## నా ఖమ్మం జిల్లాలో ప్రజాసేవే లక్ష్యం..

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి
గొల్లగూడెం ఈద్గా గ్రౌండ్ లో వాకర్లతో ఆత్మీయ ముచ్చట
కూరగాయల మార్కెట్ లో ప్రచారం




ఖమ్మం ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):నా సొంత ఊరు అయిన ఖమ్మం జిల్లాలో ప్రజా సేవ చేయడమే లక్ష్యమని, అందుకే ఎంపీ గా పోటీ చేశానని కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచారం చేపట్టారు. తొలుత 14వ డివిజన్ లోని గొల్లగూడెం ఈద్గా మైదానంలో వాకర్లతో కలిసి నడిచారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ముచ్చటించారు. స్థానికంగా కమతం రామకృష్ణ నివాసానికి వెళ్లి..తేనీరు స్వీకరించారు. వ్యాపారం ఎలా సాగుతోంది.. అంటూ రాపర్తి నగర్ లోని కూరగాయల మార్కెట్ సందర్శనలో వ్యాపారులను అడిగారు. దుకాణం.. దుకాణానికి తిరిగి హస్తం గుర్తుపై ఓటేసి .. భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రాంగణంలో మాజీ కార్పొరేటర్ తోట రామారావు షాప్ నకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వ్యాపారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తన స్వగ్రామం కూసుమంచి మండలం చేగొమ్మ అని, ఖమ్మంలో గృహం ఉందని అన్నారు. ఎంపీ గా జిల్లా ప్రజలకు నేరుగా ప్రజా సేవ చేసుకుంటానని తెలిపారు. అంతకుముందు పూలు జల్లుతూ.. కోలాటం నృత్యాల నడుమ ఘన స్వాగతం పలికారు.
ఈ కార్యక్రమాల్లో.. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి, రైట్ ఛాయిస్ అధినేత మెండెం కిరణ్, నాయకులు మియా భాయ్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, మల్లేపల్లి సర్పంచ్ బండి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్, సాయికిరణ్, తోట ప్రసాద్, షరీఫ్, యోగా గురువు బోస్, వద్దేబోయిన శ్రీనివాసరావు, తాళ్లూరి రాము తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఖమ్మం చరిత్ర సృష్టించబోతుంది.



ఖమ్మం ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ గెలుపుతో ఖమ్మం దేశంలో చరిత్ర సృష్టించబోతుందని బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్ర ల సహించార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరవతో కలిసి మాట్లాడారు. ఢిల్లీలో తల్లి కొడుకు పాలన తెలంగాణలో కుటుంబ పాలన తో ప్రజలు విసిగిపోయారని మాయమాటలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆటలు సాగవని బిజెపి కి ఓటు వేస్తే మోడీకి వేసినట్లేనని ఈ గడ్డమీద పుట్టిన బిడ్డ తాండ్ర వినోద రావు గెలుపు జిల్లా అభివృద్ధికిఉపయోగపడుతుందన్నారు. దేశంలో 400 సీట్లు పైగా బిజెపి గెలవబోతుందని మోడీ ప్రవేశపెట్టిన పథకాలే బిజెపి గెలుపుకు నాంది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందని జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి వారి కుటుంబాలు ఒకరికి సీటు ఇప్పించుకోవడం కోసం విశ్వ ప్రయత్నాలు చేసి నిన్నటి వరకు అభ్యర్థి కోసం కొట్లాడుకున్న వీరు ప్రజా సమస్యల పరిష్కరిస్తార వారికి పదవులే ముఖ్యమని ప్రజలతో సంబంధం లేదన్నారు. కానీ బిజెపి ప్రజలతో మమేకమై ఉంటుందని ప్రజా క్షేత్రంలో ఓడిన గెలిచిన ప్రజల మధ్యన బీజేపీ నాయకులు ప్రజా సమస్యలపై పోరాడుతారన్నారు. అభ్యర్థి వినోద్ రావు మాట్లాడుతూ ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా కూడా ఈ గడ్డ బిడ్డగా ఆశీర్వదిస్తున్నారని తప్పకుండా బిజెపికి ఓటు వేసి గెలిపిస్తామని ప్రజలు హామీ ఇస్తున్నారని వారి మాటలు వింటుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ కుమ్ములాట, ఇక టీఆర్ఎస్ పని అయిపోయిందని ఆ పార్టీలను చూసే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తప్పకుండా ఈసారి కమలం ఖమ్మం లో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, అల్లిక అంజయ్య, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, అనంత్ ఉపేందర్ గౌడ్, శ్యామ్ రాథోడ్, నున్న రవి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిజెపి కాన్టేస్తేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి ప్రతాప్.



నర్సంపేట ,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణంలోని బూత్ 172 లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ గారి గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో ఇంటింటికి కరపత్రం అందచేయడం మరియు మ్నెదటి సారి ఓటు వేసే వారి పేరు, పోన్ నంబర్ మరియు లభర్తి లబ్దిదారులను కలిసి ఓటిపి మరియు పోటో ద్వారా వారిని విజయవంతంగా దృవీకరించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 2023లో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, 172 బూత్ కో-ఆర్డినేటర్ డా. కంభంపాటి పుల్లారావు, %బాజ% మోర్చ పృథ్వి ,172 బూత్ అధ్యక్షుడు తౌటం. నిశాంత్ , బిఎల్ఎ-2 వలస సంతోష్ మరియు 171 బూత్ అధ్యక్షురాలు ఆడెపు సంధ్యారాణి, పొలబో0్నిన నవీన్ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ చైతన్య విద్య సంస్థల అధినేత ఎన్.ఆర్.ఐ భూమికి ఎసరు..! న్యాయం చేయాలని బాధితుల ఆవేదన





మానకొండూరు 28(వుదయం ప్రతినిధి): మానకొండూర్ నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండల కేంద్రంలో నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి తమ భూమిని ఆక్రమించేందుకు శ్రీ చైతన్య విద్య సంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని.. కరీంనగర్ కు చెందిన బండారి రాజశేఖర్ (ఎన్.ఆర్.ఐ) ఆరోపించారు. తిమ్మాపూర్ లోని సర్వే నంబర్ 314లో రాజశేఖర్ తండ్రి బండారి పాపయ్య పేరిట రెండు ఎకరాల పది గుంటల వ్యవసాయ భూమి ఉందని దాని చుట్టు ప్రహరీ గోడ నిర్మాణం చేసేందుకు ఆదివారం ఉదయం జేసీబీతో కందకం తీపించేందుకు వెళ్లిన రాజశేఖర్ ను రమేశ్ రెడ్డి అనుచరులైన నరేందర్ రెడ్డి, జితేందర్ తోపాటు మరికొందరు వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టకూడదని దౌర్జన్యంగా పనులను అడ్డుకున్నారని తెలిపారు.తమ భూమిని కబ్జా చేసేందుకు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి గత 10 సంవత్సరాలుగా తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అంతేకాకుండా శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల అనుమతి కోసం తమకు తెలియకుండ తమ భూమిని డబుల్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఏఐసీటీ, యూజీసీ కి చూపించుకుని అనుమతి తెచ్చుకున్నాడని, ఇక ఆ భూమి తమాదంటూ దౌర్జనానికి దిగుతున్నాడని ఆరోపించారు. ఈ సమస్య పై ఆర్డీవో కోర్టుకు వెళ్లగా తమకు అనుకూలంగా జడ్జ్ మెంట్ వచ్చినట్లు తెలిపారు. ఈ సమస్య గురించి ప్రజా భవన్ లో ఫిర్యాదు చేశామని,అలాగే కరీంనగర్ పోలీస్ కమిషనర్ కి కూడా ఫిర్యాదు చేయానున్నట్లు తెలిపారు. నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి దౌర్జన్యంగా భూ ఆక్రమణకు పాల్పడుతున్న రమేష్ రెడ్డి తన అనుచరులపై చట్ట పరమైన చర్యలు తీసుకుని,పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమ భూమి తమకు ఇప్పించి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# నర్సంపేట 156 బూతులు బిజెపి ఇంటింటి ప్రచారం.

## ముఖ్యఅతిథిగా నల్లవెల్లి మండల ఇంచార్జ్ మల్యాల వినయ్ కుమార్ గుప్తా.



నర్సంపేట ,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని మూడవ వార్డు వల్లబ్ నగర్ లోని మహారాజుల కాలనీలో బూత్ కోఆర్డినేటర్, మూడో వార్డ్ కౌన్సిలర్ బానోతు కవిత వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఆర్యవైశ్య యోజన సంఘం అధ్యక్షులు మల్యాల వినయ్ కుమార్ గుప్తా పాల్గొని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అను 10 సంవత్సరాలు పాలించిన బి ఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిల కోరికపోయి తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలలు తిరగ ముందుకే ప్రజలలో అసంతృప్తి నెలకొన్నదని ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని కానీ 10 సంవత్సరాల కాలమైన భారతీయ జనతా పార్టీ అవినీతి రహిత పాలన అందిస్తూ ప్రజలకు చేరువయ్యే విధంగా ఎన్నో పథకాలను అందించిన ఘనత నరేంద్ర మోడీ అన్నారు. మరొక్కసారి మోడీ అధికారంలోకి వస్తే ప్రపంచంలో భారతదేశం అగ్రగామాన నిలబడుతుందని కావున ప్రజలందరూ సహకరించి అవినీతి రహిత పాలన అందిస్తున్న నరేంద్ర మోడీకి మన మహబూబాద్ పార్లమెంట్ నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా నిలబడిన ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ గారిని అత్యధిక ఓట్లతో గెలిపించుకోవాలని దీనికి మీ అందరి సహకారాలు అందించాలని మీ ఆశీర్వాదం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు వీరన్న, బూత్ అధ్యక్షులు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన అవినీతి కాంగ్రెస్ ను ఓటుతో అంతం చేయాలి.

- కుటుంబీకులకే సీట్లు ఇచ్చిన కాంగ్రెస్ ను భూస్థాపితం చేయాలి.

పాలన శూన్యం.... ప్రగల్భాల పలుకులు అధికం.

ఊసరవెల్లి లా రంగులు మార్చే నేతలను రాజకీయ సమాధి చేద్దాం.



పాలేరు ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు ఖమ్మం రూరల్ తిరుమలాయ పాలెం మండలంలో జరిగిన బిజెపి పార్టీ రోడ్ షో లో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు తో కలిసి ఈరోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు, దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరూ పొందుతున్నారు. అదేవిధంగా ఖమ్మం పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అత్యధిక మెజారిటీతో గెలిపించినట్లయితే ఖమ్మం జిల్లాను మరింత అభివృద్ధి చేసుకొని ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా అందేందుకు అవకాశం ఉంటుందని పొంగులేటి సుధాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ దేశంలో కాలం చెల్లిన కమ్యూనిస్టులకు, అస్తిత్వం కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ కి, అప్పులఊబిలోకి నెట్టిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని వారు కోరారు. ఈ దేశం కోసం, ఈ దేశ ప్రజల కోసం నిరంతరం తపించి 24 గంటలు పని చేసే ఏకైక ప్రధాని కేవలం నరేంద్ర మోడీ మాత్రమే నని, కనుక నరేంద్ర మోడీ సైనికుడిగా మీ ముందుకు వచ్చిన తాండ్ర వినోద్ రావు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ పార్టీకి మద్దతుగా నిలవాలని స్థానిక ప్రజలను కోరారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి మద్దతు తెలిపిన ఎం ఆర్ పి ఎస్ సోదరులు మంద కృష్ణ మాదిగ కి పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ రోడ్ షో లో బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, తిరుమలాయ పాలెం మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, శ్యామ్ రాథోడ్, చావా కిరణ్, తక్కెల్లపల్లి నరేందర్, శాసనాల సాయిరాం మరియు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆఫీసుకు ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాక.

- ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయానికి కృషి చేస్తాం.
- సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి): ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామసహాయం రఘురాంరెడ్డి ఆదివారం ఉదయం సిపిఎం ఖమ్మం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంకు విచ్చేశారు. ఆయనకు సిపిఎం నాయకులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రఘురాంరెడ్డి మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న సిపిఎం పార్టీ ఖమ్మం పార్లమెంట్లో తన విజయానికి మద్ధతు ఇవ్వవల్సిందిగా జిల్లా నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గత 10 సం.లుగా నియంతృత్వ పరిపాలన సాగిస్తూ దళితులు, మైనార్టీలు, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థుల హక్కులను కాలరాస్తూ, దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని అమలు పరుస్తోందన్నారు. మొదటి, రెండవ దశ పోలింగ్లో ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకతతో ఖంగుతిన్న బిజెపి నాయకులు దిక్కుతోచని స్థితిలో కాంగ్రెస్ మేనిఫెస్టోపై అక్కసు వెళ్ళగక్కుతున్నారని, మహిళల పుస్తెలతాళ్ళను, ప్రజల ఆస్తులను లాక్కొని ముస్లింలకు పంచుతారని తమ పార్టీపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. తనకు ఖమ్మం జిల్లా సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, తాను గెలిస్తే జిల్లా సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపిని ఓడిరచేందుకు ఏర్పడిన "ఇండియా" కూటమిలో సిపిఎం ప్రధాన భాగస్వామి అని, అందులో భాగంగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి తమ పార్టీ పూర్తి మద్ధతు ఉంటుందని, కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. కేంద్రంలోని బిజెపి పరిపాలనలో దేశంలో నిరుద్యోగం 47 ఏళ్ళ గరిష్ట స్థాయికి చేరుకుందని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, ప్రజల ఆదాయం బాగా తగ్గిపోయి, ఖర్చులు పెరిగిపోయి బ్రతుకు దినదిన గండంలాగా మారిందని అన్నారు. ప్రభుత్వం కేవలం కార్పొరేట్లకు అనుకూలంగా మాత్రమే పరిపాలన సాగిస్తుందని అన్నారు. ఎలక్టొరల్ బాండ్ల రూపంలో కోట్ల రూపాయలు సేకరించి, అలా సేకరించిన అక్రమ సంపాదనతో రాష్ట్రాల్లో ఏర్పడిన ప్రభుత్వాలను అస్థిరపరచి కూలగొడుతోందని, ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలను అక్రమ కేసులతో అరెస్టులు చేస్తున్నదని విమర్శించారు. మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చివేసి మనుస్మృతినే రాజ్యాంగంగా ప్రకటించే ప్రమాదం ఉందని అన్నారు. ఇదే జరిగితే దేశంలో ఎవరికీ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ఉండవని, స్వాతంత్రానికి పూర్వం ఉన్న పరిస్థితులు దేశంలో ఏర్పడతాయని అన్నారు. నేడున్న పరిస్థితుల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకోవడం అత్యంత ఆవశ్యకమని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మినారాయణ, తుమ్మల యుగంధర్, జావీద్, మిక్కిలినేని నరేంద్ర, చావా నారాయణరావు, సైదాబాబు, బేబీ స్వర్ణకుమారి, సిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, వై. విక్రం, భూక్యా వీరభద్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాదినేని రమేష్, బండారు రమేష్, ఆర్. ప్రకాష్, దొంగల తిరుపతిరావు, డాక్టర్ భారవి, నండ్ర ప్రసాద్, వజినేపల్లి శ్రీనివాసరావు, బండారు యాకయ్య, వెల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో హస్తం గూటికి చేరిన గులాబీ నేతలు



కల్వకుర్తి ఏప్రిల్ 28 (వుద యం ప్రతినిధి) రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కల్వకుర్తి మండలానికి చెందిన పలువురు గులాబీ నేతలు ఆదివారం హస్తం గూ టికి చేరారు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో మాజీ జెడ్పిటిసి సింగం బాలస్వామి గౌడ్, మాజీ జెడ్పిటిసి డొ క్క హరిదాసు, అశోక్ కుమార్, కృష్ణయ్య గౌడ్ రిటైర్డ్ ఏఎస్ఐ, జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం కార్యదర్శి గుండూర్ శ్యామ్, తోపాటు పలువురు పార్టీలో చేరారు

ఈ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నాగిరెడ్డి వీరి అందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పార్లమెంట్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి విజయ కుమార్ రెడ్డి,, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమాకాంత్, రాములు, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# కార్పొరేట్ శక్తులకు వ్యతిరేక పోరాటంగా మేడేను ఘనంగా నిర్వహించండి.

మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి.

సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్.



ఖమ్మం ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):కార్పొరేట్ రంగం విస్తరించి కార్మిక హక్కులు రోజు రోజుకు హరిస్తున్న వేళ కార్మిక దినోత్సవ మేడేను కార్పొరేట్ వ్యతిరేక దినోత్సవంగా జరుపుకోవాలని ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు, ఖమ్మంజిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. మోడీ పదేళ్ల కాలంలో అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు హరించివేయబడ్డాయని కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించారని ఆయన ఆరోపించారు. మేడే జయప్రదం కోరుతూ సిపిఐ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన –సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ మోడీ పాలనలో శ్రమ దోపిడీ పెరిగిపోయిందన్నారు. కార్మిక హక్కులను కాలరాయడంతో యాజమాన్యాలు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయన్నారు. ఉద్యోగ భద్రత కరువైందని ప్రసాద్ –తెలిపారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతన సవరణ చేయాలన్న కార్మిక సంఘాల డిమాండ్ ను మోడీ ప్రభుత్వం పట్టించుకునే స్థితిలో లేదన్నారు. కార్పొరేట్కు ఊడిగం చేయడమే మోడీ ప్రభుత్వ –లక్ష్యంగా మారిందని అందు కోసమే మోడీ సర్కార్ పని చేస్తుందని ఆరోపించారు. మరోసారి ఈ దేశంలో బలమైన కార్మికోద్యమ నిర్మాణం జరగాలని అందుకు మేడే నాంది పలకాలన్నారు. వాడవాడలా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. కార్మిక, పేద, మధ్యతరగతి వర్గాలను సమీకరించి ఉత్సవాలను జయప్రదం చేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు సన్నద్ధం చేయాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు తదితరులు –పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు వీరుడు కామ్రేడ్ మోర పుల్లయ్య



ధర్మసాగర్ ,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): సమాజం లోని అసమానతలకు సామాజిక రుగ్మతలకు సామాజిక వివక్షతలకు దోపిడికి విముక్తి కలగాలంటే భారత కమ్యూనిస్టు పార్టీ విప్లవోద్యమం ఒక్కటే పరిష్కార మార్గమని నమ్మి పై సంవత్సరాలు కార్మిక కర్షక వర్గ పోరాటాలలో ధైర్యంగా ముందుండి పోరాడిన విప్లవ వీరుడు మోరే పుల్లయ్య అని కొనియాడిన ఆదివారము రోజున ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లి గ్రామంలో చల్ పూరి ప్రభాకర్ అధ్యక్షతన మోరే పుల్లయ్య యాది సభ జరిగినది. సభకు ముఖ్యఅతిథిగా హాజరైన నేదునూరి రాజమౌళి సిపిఐ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ,ధర్మసాగర్ మండలంలో వ్యవసాయ కార్మికుల వేతనాల పెంపు కొరకు రైతు పండించిన పంటల గిట్టుబాటు ధరల కొరకు చుక్కలంటుతున్న పెరిగే ధరలను దించాలని కూలి రేట్లు పెంచాలని బంజరు భూములు పంచాలని కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటాలలో ముందు నిలిచిన విప్లవ వీరుడు మోరే పుల్లయ్య అని నేదునూరి రాజమౌళి కొనియాడినారు. ఇనుప రాతి గుట్టల్లో ఇనుము లభిస్తుందని ధర్మసాగర్ మండలంలో దేవునూరు సమీపంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని గుట్టల మధ్య ఉన్నటువంటి బొర్రెను ఆధారం చేసుకుని రిజర్వాయర్ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని న్యాయపోరాటం చేసిన వీరుడు అని తెలిపారు జబ్బకు సంచి వేసుకుని మండలాపీసుకు కలెక్టర్ ఆఫీస్ కు పోలీస్ స్టేషన్లకు కాళ్లు అరిగేలా తిరిగిన ప్రజా సేవకుడు మోరే పుల్లయ్య అని పేర్కొన్నారు. పుల్లయ్య మరణం వృధా కాదని వందలాదిమంది ఆయన త్యాగాన్ని నిరాడంబరాన్ని నిజాయితీ నీ పునిపుచ్చుకొని వర్గ పోరాటాలలో ప్రజలు పాల్గొంటారని తెలిపారు. మంద నారాయణ బొడ్డు అబ్రహం ఎల్ వెంకట్రామయ్య చెల్ పూరి రాజమల్లు సాంగత్యంలో సమరశీల పోరాటాలలో రాటుదేలిన ప్రజా నేత మోరే పుల్లయ్యను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులు కుమారులు పెద్ద రాములు చిన్న రాములు శ్రీదేవి కవిత కుమార్తెలు నిర్మల మధుర సుజాత తార స్వప్న భార్య అమృత ప్రజాసంఘాల నాయకులు దొడ్డి కొమురయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆసనాల శ్రీనివాసు సిఐ చల్ పూరి తిరుపతి సిపిఐ సీనియర్ నాయకులు సిపిఐ సీనియర్ నాయకులు అంకుసు వెంకటయ్య బంధుమిత్రులు గ్రామ ప్రజలు యాది సభలో అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# పే బ్యాక్ టు సొసైటీ & అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డా" బాబు రత్నాకర్ కి ఘన సన్మానం.



ఖమ్మం ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) :ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ వైద్యుల సంఘానికి మెడికల్ కళాశాలకి అసిస్టెన్స్ ప్రొఫెసర్ గా మరియు ప్రభుత్వ మాతా శిశు వైద్యశాల సూపరింటెండెంట్ గా సేవల%శీ%దిస్తూ డా" బుంగా బాబు రత్నాకర్ వారి సంఘానికి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయిన సందర్భంగా పే బ్యాక్ టు సొసైటీ మరియు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది . ఈ సందర్భముగా పే బ్యాక్ టు సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు , కనకయ్య , ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ జిల్లా కమిటీ సభ్యులు గుంతేటి విరభద్రం , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్ లు మాట్లాడుతూ... పూలె అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా నిరంతరం పేదలకు వైద్యం అందించుతూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందారని , అలాగే ఇప్పుడు అధ్యక్షునిగా ఎన్నికైన నేటి నుండి ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో అన్ని రకాల వైద్యం మారుమూల గ్రామాల్లలోని పేదలకు అందేలా కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్ , కందుల విజయ్ , దాసరి శ్రీనివాస్ , కామా ప్రభాకర్ , కళాకారుడు పాగి వెంకన్న , జమ్మి జైపాల్ జి సాయిబాబు , బి మోహన్ రావు , జర్నలిస్ట్ పాగ యోన మిన్ను తదితరులు పాల్గొన్నారు .

# కుటుంబ పాలన, డబ్బు సంచుల కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలి:

వైరా ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి)కుటుంబ పాలనకు మారుపేరుగా మారి, ఎన్నికలప్పుడు డబ్బు సంచులతో ఓటర్లను మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ పిలుపునిచ్చారు. మోడీ ని మూడో సారి ప్రధానిగా చేయాలనీ, విద్యావంతుడు, సేవాతత్పరుడు అయిన తాండ్ర వినోద్ రావును ఖమ్మం ప్రతినిధిగా పార్లమెంట్ కు పంపాలని కోరారు.

బీజేపీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయం ఆవరణలో శుక్రవారం జరిగిన గిరిజన మోర్చా సమ్మేళనానికి డా. కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్, కమ్యునిస్ట్, టీ ఆర్ ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని, ఈ సారి భారతీయ జనతా పార్టీ కి అవకాశం ఇవ్వాలని కోరారు. ఖమ్మంలో తాండ్ర వినోద్రావు ని గెలిపించి నరేంద్ర మోడీ కి కానుకగా ఇవ్వాలని కోరారు. ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, భట్టి విక్రమార్క, నామా నాగేశ్వర రావు కుటుంబాల ఆధిపత్యం సాగుతోందని తెలిపారు. కుటుంబపాలన సాగించే పార్టీలకి దూరంగా ఉండాలని అయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డబ్బు సంచులతో వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థికి గుణపాఠం చెప్పాలని సూచించారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతోఅధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలని మోసం చేస్తోందని అన్నారు.

సమ్మేళనానికి అధ్యక్షత వహించిన జిల్లా గిరిజన మోర్చా అధక్షుడు రవి రాథోడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించి ఓటు అర్థించాలని చెప్పారు. ఇవి నరేంద్ర మోడీకి, రాహుల్ గాంధీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్ నాయక్ చెప్పారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో గిరిజనులు ఆత్మ గౌరవం తో జీవిస్తున్నారని, మారుమూల గ్రామంలో జన్మించిన ద్రౌపది ముర్ము గారిని దేశ ప్రథమ పౌరురాలిగా చేసిన ఘనత మోడీకి దక్కుతుందని అన్నారు.రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ అరుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్యా శ్రీనూ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి కుమార్, శ్యామ్ రాథోడ్, నాయకులు మోహన్ నాయక్, గుగులోతు నాగేశ్వర రావు, అట్యా నాయక్, కల్తీ రాం ప్రసాద్, భాన్య నాయక్, అజ్మీరా కిషన్ నాయక్ తదితరులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.

నిజాయితీ, సేవా దృక్పథం కలిగి ఎన్నో స్వచ్ఛందసంస్థల ద్వారా వేలాది మంది గిరిజన యువతకి సహకరించిన ఘనత తాండ్ర వినోద్ రావు గారికి దక్కుతుందని వక్తలు కొనియాడారు. భద్రాద్రి–కొత్తగూడెం పర్యటనలో ఉన్న అభ్యర్థి వినోద్ రావు ప్రతినిధిగా సమ్మేళనంలో పాల్గొన్న వినీత్ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు వచ్చే 15 రోజులు శ్రమిస్తే, విజయం ఖాయమై వచ్చే ఐదేళ్లలో అనేక పదవులు వారిని వరిస్తాయని అన్నారు.

# బీజేపీ నుండి బీఆర్ఎస్ లో చేరిన మాజీ ఏఎంసీ డైరెక్టర్



జన్నారం,ఏప్రిల్ 28(ప్రజాశక్తి ప్రతినిధి) మండలంలోని కామన్ పల్లి గ్రామానికి చెందిన ఏఎంసీ మాజీ డైరెక్టర్ తేజావత్ భరత్ నాయక్ ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో బీజేపీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో యూత్ మండల ప్రెసిడెంట్ పేరం శ్రీనివాస్,నాయకులు ఫజల్ ఖాన్,రాజు నాయక్ ,జునుగురు శ్రీనివాస్ , శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, పసుల రాజన్న ,బైకం లక్ష్మణ్,కామెర దుర్గయ్య, జునుగురు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వాన్ని చాటుకున్న నాగిశెట్టి ప్రసాద్.



నర్సంపేట ,ఏప్రిల్ 28(ప్రజాశక్తి ప్రతినిధి): నర్సంపేట పట్టణం పదో వార్డులోని పోచమ్మ వాడకు చెందినటువంటి కీర్తిశేషులు సామల ఉప్పలక్ష్మి అకాల మరణం చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి పూల మాల వేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి 5000 రుపాయలు అర్ధిక సాహయం అందజేసినారు. వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్యనాయకులు ఎదురబోయిన రామస్వామి, వలస సత్యం, అరపెల్లి బాబు, పస్తం ఎల్ల స్వామి , కటకం లక్ష్మినారాయణ, గ్యార శ్రీకాంత్, పస్తం హనుమంతు, తదితరులు పాల్గొని సంతాపం తెలియజేయడం జరిగినది.

# గిరిజన విద్యార్థి యశ్వంత్ సివిల్స్ కు ఎంపిక కావడం అభినందనీయం

**ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు బాణావాత్ శంకర్ నాయక్**



వెల్దండ. ఏప్రిల్ 28 (ప్రజా శక్తి ప్రతినిధి) మారుమూల గిరిజన తండా అయిన పోచమ్మ గడ్డ తండా కు చెందిన గిరిజన విద్యార్థి యశ్వంత్ నాయక్ సివిల్స్ కి ఎంపిక కావడం అభినందనీయమని రాష్ట్ర లంబాడి కుల పోరాట సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు బాణావత్ శంకర్ నాయక్ పేర్కొన్నారు ఆదివారం సివిల్స్ కి ఎంపికైన గిరిజన విద్యార్థి యశ్వంత్ నాయక్ ను శాలువా కప్పి సన్మానించి అభినందించారు మండల గిరిజన నాయకులు. గిరిజన సీనియర్ నాయకులు రమేష్ నాయక్ శ్రీను నాయక్. బక్క శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన ఆరేపల్లి మోహన్



మానకొండూరు 28(ప్రజాశక్తి ప్రతినిధి): మానకొండూరు మండల కేంద్రంలోని ఆదర్శ్ నగర్ లో మృతి చెందిన బొల్లం శివమ్మ గారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన మానకొండూరు మాజీ ఎమ్మెల్యే మరియు విప్ శ్రీ ఆరేపల్లి మోహన్ , మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, ఎమ్మార్పీఎస్ నాయకులు కొండ్ర శంకర్, మైనార్టీ సెల్ నాయకులు తాజుద్దీన్, తడకపెల్లి నారాయణ, జేరిపోతుల సునీల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దాహం తీర్చుకోవడానికి వచ్చి బావిలో పడిన నక్కలు

డోర్నకల్, ఏప్రిల్ (ఎ.ఎం.ఎస్): వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్దకొర్పోలు గ్రామ రైతు మల్లురి సదానందం వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు రెండు నక్కలు పడినట్లు రైతులు తెలిపారు. బావిలోపడిన నక్కలు అరుస్తుండటంతో ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులు బావిలో చూడగా రెండు నక్కలు నీటిలో ఈదుతూ కనిపించాయి. రెండు నక్కలో ఒక్కటి ఈదలేక మునిగి మృతి చెందింది. ప్రాణంతో ఉన్న నక్క ఒడ్డుకు చేరగానే ఆడవిలోకి పారిపోయింది.

# బిఆర్ఎస్ పార్టీకి భారి షాక్.

## ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు..




పరకాల ఏప్రిల్ 28 (ప్రజాశక్తి ప్రతినిధి): పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలనికి చెందిన 50 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు కార్యకర్తలు గీసుగొండ గ్రామా కమిటీ ఆధ్వర్యంలో అదివారం హనుమకొండ లోని ఎమ్మెల్యే నివాసం లో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు,పార్టీలో చేరిన వారందరికీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే.

ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఐదు గ్యారెంటీలతో ప్రజలు ఎంతో లబ్ధి పొందుతున్నారు ప్రజలకు భరోసా కల్పించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్ షిప్ లు మరియు నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ లు , ఉపాధి అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ,మరియు ఆరోగ్య శ్రీ 10లక్షలు,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ త్వరలోనే ఇందిరామ్మా ఇండ్లు,2లక్షల రుణమాఫీ ఇతర హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుంది అని అన్నారు,కాంగ్రెస్ పార్టీ కి వోట్ వేయించి కాంగ్రెస్ పార్టీ ఓటు శాతం పెంచాలని పార్టీ లో చేరిన నాయకులకు మహిళలకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ లను ప్రజల లోకి తీసుకెళ్ళి మన వరంగల్ పార్లిమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ని భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొమురరెడ్డి,గీసుగొండ గ్రామా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దౌడు ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీ దౌడు భరత్, మరియు యూత్ అధ్యక్షులు అబిలాష్ తదితరులు పాల్గొన్నారు....

# వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దే గెలుపు.

## కాలా సుమేర్ జైన్ - కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ పట్టణ అధ్యక్షుడు



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ / ఏప్రిల్ 28 (ప్రజాశక్తి ప్రతినిధి) వచ్చే పార్లమెంటే ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ అధిక మెజారిటీతో కైవసం చేసుకోవడం ఖాయం కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్ అన్నారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలోని విలేకరులతో వారు మాట్లాడుతూ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చెందలేదు అన్నారు. ఈ నియోజకవర్గం డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ కంచుకోట అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేశారని కాంగ్రెస్ పార్టీ హయాంలోని నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత గత ఎన్నికల అప్పుడు మా మండలానికి వచ్చిందే తప్ప గెలిచిన తర్వాత ఒకసారి కూడా మా పట్టణంలో కూడా రాలేదని కనీసం పిరకడు మట్టి కూడా పోయలేదు అని చెప్పుకొచ్చారు. డోర్నకల్ పురాతనమైన రైల్వే జంక్షన్ ఎలాంటి అభివృద్ధి జరగలేదు ప్యాసింజర్లు ఆల్టింగ్ లేక ఖమ్మం వరంగల్ వెళ్లే పేద ప్రజలు వలస కూలీలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు డోర్నకల్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి మెజారిటీ వచ్చిందో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అంతకంటే ఎక్కువ మెజారిటీ వస్తుందని అన్నారు. అంతేకాకుండా మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ సుమారు రెండు లక్షలు పైచిలుకు ఓట్ల భారీ మెజారిటీతో గెలవబోతున్నాడని మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ఆర్ఎంపీల పై దాడులను నిలిపి వేసేలా చర్యలు తీసుకోవాలి.

## ఎమ్మెల్యే రేవూరి కి వినతి పత్రం అందజేసిన ఆర్ఎంపి లు.

## సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రేవూరి.



పరకాల ఏప్రిల్ 28 (ప్రజాశక్తి ప్రతినిధి ):రాష్ట్రంలో ఇటీవల ఆర్ఎంపీ లపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి - పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నడికూడ మండల అధ్యక్షుడు పాశికంటి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసంలో కలిసి ఆర్ఎంపీల పై దాడులను నిలిపి వేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సానుకూలం గా స్పందిస్తూ స్థానిక హనుమకొండ జిల్లా

డిఎంహెచ్ఓ కి ఫోన్ చేసి వివరాలు కనుక్కొని దీనిపై పూర్తిస్థాయిలో నివేదిక తనకు అందజేయాలని ఆదేశాలు జారీచేయడం జరిగింది.అంతవరకు ఎటువంటి దాడులకు పాల్పడరాదని వారికి సూచించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ప్రధమ చికిత్స చేసి ప్రజల ప్రాణులు కాపాడేది స్థానిక ఆర్ఎంపీ లేనని గుర్తు చేశారు. ఆర్ఎంపీలు ప్రధమ చికిత్స వరకే చేస్తున్నారని అది మాకు అవగాహన ఉందని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండివారి ప్రాణాలను రక్షించేది ఆర్ఎంపీ లేనని వీలైనంత వరకు ఈ విషయాన్ని సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి మరియు ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్ఎంపీల సమస్యలు పరిష్కారం అదేవిధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కడివెండి రమేష్, కోశాధికారి కర్రు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి రాజేందర్,ఉపాధ్యక్షుడు సిహెచ్. శ్రీనివాస్, కోశాధికారి మార్త సురేష్, సలహాదారుడు కుసుమ శోభన్ బాబు, సంఘ సభ్యులు, మండలంలోని అన్ని గ్రామాల ఆర్ఎంపిలు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో మన మెడికల్స్ ను ప్రారంభించిన బోయినపల్లి వినోద్ కుమార్



కరీంనగర్, ఏప్రిల్28(ప్రజాశక్తి ప్రతినిధి):నగరంలోని జ్యోతి నగర్ లో శివ టాకీస్ కాంప్లెక్స్ లో ఆదివారం మన మెడికల్స్ ను మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ నగర మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అజిత్ రావు తదితరులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యం బాగుంటేనే మనం ఎదైన సాధించవచ్చును అన్నారు.మెడికల్ ఫీల్డ్ ను కూడ ఒక సామాజిక కోణంతో చూడాల్సిన అవసరం ఉందని ఎందుకంటే కరోనా సమయంలో మెడికల్ షాపులలో సిబ్బంది ప్రాణాలకు తెగించి పని చేయడం ద్వారానే మనం ఎక్కువ నష్టాన్ని నివారించగలిగినామని ఇకముందు కూడ ప్రజలు తమ తమ ఆరోగ్యాల పట్ల వైద్యుల సూచనల మేరకు శ్రద్ధ చూపాలని ఈ ఎండాకాలంలో కూడ సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ఈరోజు ప్రారంభం అయినటువంటి మన మెడికల్స్ మేనేజ్‌మెంట్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుంజపడుగు వరప్రసాద్, పొన్నం అనిల్ గౌడ్ లతోపాటు కార్పొరేటర్ గందె మాధవి మహేష్,

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ధర్మారం వెంకటస్వామి, నాయకులు గాండ్ల చంద్రశేఖర్, మేకల చంద్రశేఖర్ యాదవ్, కర్రె శ్రీనివాస్, శైలేంద్ర కొమరయ్య, ప్రదీప్, శ్రీధర్, రమేష్, సుశాంత్, శ్రీకాంత్ తదితరులు.

# సేవా దృక్పథంతో రోగులకు వైద్య సేవలు అందించాలి

**మహిత హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



కల్వకుర్తి ఏప్రిల్ 28 (ప్రజా శక్తి ప్రతినిధి) సేవా దృక్పథంతో రోగులకు వైద్య సేవలు అందించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు ఆదివారం కల్వకుర్తి పట్టణంలో నూతనంగా నెలకొల్పిన మహిత హాస్పిటల్ ను రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంతంలో అన్ని సదుపాయాలు కలిగిన ఇలాంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అత్యవసర పరిస్థితులలో పేదలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు

ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి,, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపుకై ఇంటింటి ప్రచారం.



పరకాల ఏప్రిల్ 28 (ప్రజాశక్తి ప్రతినిధి): పరకాల పట్టణంలో మలి విడత ప్రచారంలో భాగంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో 43 బూత్ లో బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపుకై ఇంటింటా ప్రచారం చేశారు. దేశంలో రైతుల పక్షపతి నరేంద్ర మోడీ ఎరువులపై సబ్సిడీస్తూ, కరోనా నుండి ఇప్పటి వరకు పేద వారి కోసం ఉచిత బియ్యం ఇస్తూ ప్రజల ప్రజల అభివృద్ధి కోసం కంకణా భక్తుడై ఉన్న నరేంద్ర మోడీని మూడోసారిగా ప్రధానమంత్రి చేయాలని ప్రజల గడపగడపకు బిజెపి కరపత్రాలు పంచుతూ నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ భారతదేశం సౌభాగ్యంగా ఉండాలంటే నరేంద్ర మోడీ గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ కు ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రచారాల్లో స్థానిక కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కుక్కల విజయ్, భూత్ అధ్యక్షులు వెల్దండ హేమంత్, పెగడ నిఖిత్, పేసరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

**92 మంది విద్యార్థులు హాజరు.. 30 మంది విద్యార్థుల సెలెక్ట్...**





కోరుట్ల ఏప్రిల్ 28 (ప్రజాశక్తి ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో ఆదివారం జరిగిన క్యాంప%ం% డ్రైవ్ లో 92 మంది విద్యార్థులు హాజరయ్యారు ఇందులో 30 మంది ఇంటర్వ్యూ సెలెక్ట్ అయ్యారు సోమవారం వాళ్లకి హైదరాబాదులో ఫైనల్ రౌండ్ ఇంటర్వ్యూ జరుగుతుంది ఆ తర్వాత వాళ్ళకి అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరుగుతుంది ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతానీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కష్టపడి పని చేస్తేనే ఉన్నత స్థానాలకు వెళ్తారని తెలియజేశారు అనంతరం ఇంటర్వ్యూ హెచ్ఆర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణ పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు అందరికీ ఈ అవకాశాన్ని కల్పిస్తున్నటువంటి శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ లను అభినందించారు ప్రతి ఒక్క కళాశాల వారు తమ కళాశాల విద్యార్థులకు మాత్రమే ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తారు కానీ శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల యాజమాన్యం వారు పట్టణ పరిసర ప్రాంతాల వారందరికి నిర్వహించడం చాలా అభినందించాల్సిన అవసరం ఉందని తెలిపారు ఇప్పటివరకు శ్రీ అరుణోద డిగ్రీ కళాశాలలో దాదాపు 12 సార్లు ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని 400 నుండి 450 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించామని కళాశాల ప్రిన్సిపాల్ పోతాని నవీన్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోతానీ ప్రవీణ్ కుమార్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అధ్యక్ష పాలనా ప్రమాదాన్ని ఎదిరించండి.!

## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి..!
## సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి




హసన్ పర్తి, ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) : భారతదేశ దోపిడీ పాలకవర్గాలు సామ్రాజ్యవాదంతో కుమ్మక్కై మెజారిటీ వాదంతో దేశంలో మత రాజ్యాన్ని అధ్యక్ష తరహా పాలన వైపు అడుగులు వేస్తున్న నైజాన్ని దేశ ప్రజలు గుర్తించి పార్లమెంటు ఎన్నికల్లో పాలకులకు బుద్ధి చెప్పాలని నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు శనివారం రోజున హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో జక్కుల సాంబరాజు అధ్యక్షతన జరిగిన సమావేశమునకు జ్యోతి హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం యెన్ డి ఏ పాలక పక్షాల సమీకరణలతో పార్లమెంటును రద్దుచేసి అధ్యక్షతన వ్యవస్థను నిర్మించే కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు ఇండియా కూటమిని రానున్న ఎన్నికల్లో గెలిపించడం ద్వారా అధ్యక్ష పాలను నిరోధించడం జరగాలని ప్రజలకు పిలుపునిచ్చారు సామాజిక వివక్షతలకు వ్యతిరేకంగా ప్రజలు వర్గ పోరాటాలలో ప్రజాతంత్ర విప్లవ దిశగా ప్రతిఘటన పోరాటాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు నిజాయితీ నీతి నిబద్ధతగల సామాన్య ప్రజలు పేదలు ఎన్నికల్లో నిలబడి గెలవలేని పరిస్థితిని ఫాసిస్టు శక్తులు పెట్టుబడిదారులు తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాల్సిన చారిత్రక ఆవశ్యకత పౌర సమాజం పై ఉందని పేర్కొన్నారు ఈనెల 29న కడియం కావ్య విజయాన్ని కాంక్షిస్తూ వరంగల్ అంట రోడ్ లోని డి కన్వెన్షన్ లో జరిగే సిపిఐ నిర్వహించే ప్రజా సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మెట్టు శ్యాంసుందర్ రెడ్డి హసన్పర్తి మండల సిపిఐ కార్యదర్శి పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి ఎర్ర కుమారస్వామి కల్వచర్ల వెంకటేశ్వర్లు ముంజ కరుణాకర్ గౌడ్ బుర్ర రమేష్ గౌడ్ దేశ్ ని రంజిత్ జనగాని రమేష్ చిర్ర శ్రీనివాస్ జక్కుల సదానందం జక్కుల కోటి జక్కుల ఓదెలు జనగాని సారంగం కేసర బోయిన లింగయ్య ముంద సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల నేస్తం



జిన్నారం మండలం,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): బొల్లారం మున్సిపాలిటీ నిరుపేదల ప్రజల నేస్తం హస్తం పార్టీ అని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఇందిరమ్మ రాజ్యం నెలకొల్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఇందిరమ్మ ప్రధానిగా ఉన్న సమయంలో మెదక్ ప్రాంతాని అభివృద్ధి మార్గంలో తీర్చిదిద్దడంతో పాటు ఎన్నో పరిశ్రమలను నెలకొల్పి నిరుపేదలకు ఉపాధి కల్పించిందని తెలిపారు. బీఆర్ఎస్ బిజెపి మోసపూరిత మాటలను నమ్మి మోసపోకుండా.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

హస్తం గుర్తుకు ఓటు వేయండి అభివృద్ధికి పట్టం కట్టండి తమ ఇంటి అభ్యర్థిని గెలిపించుకోండి :- నీలం మధు

కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి దేశ అభివృద్ధికి పట్టం కట్టాలని తమ ఇంటి బిడ్డను గెలిపించుకోవాలని నీలం మధు కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బొల్లారంలో నిర్వహించిన ప్రచారంలో పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బిజెపిలో పార్టీలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నేటి వరకు పూర్తిస్థాయిలో అమలు చేసిన దాకడాలు లేవని విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పాలనను అందించడంతోపాటు అర్హులైన నిరుపేద ప్రజలకు పథకాలను అందిస్తుందని తెలిపారు. తనను తన ఇంటి బిడ్డగా భావించి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి దేశ అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, బొల్లారం వైస్ చైర్మన్ అంతిరెడ్డి గారి అనిల్ రెడ్డి, నాయకులు చంద్ర రెడ్డి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి బొల్లారం మున్సిపల్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వరప్రసాద్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శంకర్ లతా సంతోష్, గోపాల్, రమణయ్య, గోపమ్మ, పరుశురాం, ఇమ్రాన్, బొల్లారం కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ గ్రంధాలయ చైర్మన్ మహేందర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరిక

## హర్షం వ్యక్తం చేసిన అభిమానులు,కార్యకర్తలు



బెల్లంపల్లి, ఎప్రిల్28 (వుదయం ప్రతినిధి) మంచిర్యాల జిల్లా సీనియర్ నాయకులు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ సల్వాజి మహేందర్ ఏఐసిసి నాయకులు రోహిత్ చౌదరి, ఎమ్మెల్యే గడ్డం వినోద్ సమక్షంలో జనకపూర్ ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో దాదాపుగా 200 మంది నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పతకాలను ప్రతి ఒక్కరికి ప్రచారం చేస్తూ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలుపొందెలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. గత 40 ఏళ్లుగా గ్రంధాలయ చైర్మన్, సర్పంచ్, పార్టీ పదవులతో ప్రజలకు సేవ చేశానని, పదవులు కొత్త కాదని సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వినోద్ ఆదేశాల మేరకు పని చేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. భూ దందలతో, వ్యక్తి గత లాభాపేక్షతో కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు తెచ్చేవారిని ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. కాక సేవ సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి శంకర్ గౌడ్ మాట్లాడుతూ. రాజకీయాల్లో ఎంతో అనుభవం ఉన్న మహేందర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందని మండలంలో పార్టీకి పూర్వ వైభవం వచ్చిందని అన్నారు. పార్టీలో చేరిన సందర్భంగా మహేందర్ అభిమానులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఐబీ చౌరస్తాలో టపాసులు కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. కో అప్షన్ రహేమత్, నాయకులు వెంకట స్వామీ, మైనారిటీ, ఎంఆర్పిఎస్, వాల్మీకి, పలు కుల సంఘ నాయకులు అభిమానులు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

# నల్లబెల్లి మండలం కొండయ్య పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి శ్రేణులు.

**ముఖ్యఅతిథిగా మల్యాల వినయ్ కుమార్ గుప్తా మండల ఇంచార్జ్.**



నర్సంపేట ,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లబెల్లి మండల కేంద్రంలో 76వ బూత్ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగినది. మహబూబాబాద్ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లబెల్లి మండల కేంద్రంలోని కొండాల్ పల్లి గ్రామంలోని 76వ బూత్ లో మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి అధ్యతన బిజెపి పార్టీ అభ్యర్థి సీతారాం నాయక్ గెలుపు కొరకై ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఇంచార్జ్ మల్యాల వినయ్ గుప్తా, బిజెపి మండల పార్టీ ప్రధానకార్యదర్శి తడుక వినయ్ గౌడ్,

ఉపాధ్యక్షులు పెరుమాండ్ల కోటి, యువమోర్చ అధ్యక్షులు సుధాగాని ప్రమోద్, 73వ బూత్ అధ్యక్షులు మంద లోకేష్, 71వ బూత్ అధ్యక్షులు మురికి మనోహర్, బూత్ కోఆర్డినేటర్లు బోడిగే సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# లక్షలతో ... లక్షణంగా... !!!!



సత్తుపల్లి ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):..ఢిల్లీ లో తల్లీ, కొడుకు, కూతురు మాదిరిగానే ఖమ్మం కాంగ్రెస్ లో కుటుంబ పాలన నడుస్తోందని ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు.

"యథా రాజా తథా ప్రజా అన్నట్లు ఉంది కాంగ్రెస్ వ్యవహారం. ఢిల్లీ లోగానే ఇక్కడి ఉప ముఖ్యమంత్రి తన భార్య కోసం, ఒక మంత్రి తన తమ్ముడి కోసం, మరో మంత్రి తన కొడుకు టికెట్ కోసం పోరాడారు. చివరకు అది ఒక మంత్రి వియ్యంకుడి దగ్గర ఆగింది. మన అభివృద్ధి మన చేతుల్లో ఉండాలా? బైటీ నుంచి వచ్చిన వ్యక్తి చేతిలో పెట్టాలా? ఇది లోకల్ కు నాన్ లోకల్ కు జరిగే యుద్ధమా?," అని కొత్తగూడెంలోని లక్ష్మీదేవిపల్లి లో జరిగిన ఎన్నికల ర్యాలీ లో అన్నారు. తాను ఈ ప్రాంతంలో పుట్టి, పెరిగి, చదివిన వ్యక్తినని, ఇక్కడే తన పొలాలు, స్నేహితులు ఉన్నారని ఆయన చెప్పారు. 'మన సమస్యలు మనకు తెలుస్తాయా? ఎక్కడి నుంచో వచ్చిన వారికి తెలుస్తాయా? మన సమస్యలు మనమే పరిష్కరించుకుందాం,"అని వినోద్ రావు అన్నారు. తనకు ఓటువేస్తే నరేంద్ర మోడీ కి ఓటు వేసినట్లే అన్నారు. దేశంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధిజరుగుతుంటే, మన ఖమ్మం ఏమి పాపం చేసిందని ఆయన ప్రశ్నించారు.

కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం రెండు లక్షల రుణమాఫీ, నాలుగు వేల పెన్షన్ పెంపు లాంటి మాయమాటలు చెప్పి, ఓట్లు వేయించుకున్న తర్వాత మాట మారుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ హామీలపై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయిందని అన్నారు. మన ప్రాతానికి కొత్త ఆసుపత్రులు, విద్యా సంస్థలు, కొత్త పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగాలు రావాలంటే బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలతో అన్ని వర్గాల ప్రయోజనం జరిగిందని బీజేపీ భద్రాద్రి-కొత్తగూడెం అధ్యక్షుడు రంగా కిరణ్ అన్నారు. ఈ రోడ్ షో లో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాస్, ఖమ్మం నియోజకవర్గ ఇంచార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు, సీనియర్ నాయకుడు జీవీకే మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు వీరుడు కామ్రేడ్ మోరే పుల్లయ్య!

## - సిపిఐ సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి



ధర్మసాగర్, ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) : సమాజం లోని అసమానతలకు సామాజిక రుగ్మతలకు సామాజిక వివక్షతలకు దోపిడికి విముక్తి కలగాలంటే భారత కమ్యూనిస్టు పార్టీ విప్లవోద్యమం ఒక్కటే పరిష్కార మార్గమని నమ్మి పై నంవత్సరాలు కార్మిక కర్షక వర్గ పోరాటాలలో ధైర్యంగా ముందుండి పోరాడిన విప్లవ వీరుడు మోరే పుల్లయ్య అని కొనియాడిన ఆదివారము రోజున ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లి గ్రామంలో చల్ పూరి ప్రభాకర్ అధ్యక్షతన మోరే పుల్లయ్య యాది సభ జరిగినది సభకు ముఖ్యఅతిథిగా హాజరైన నేదునూరి రాజమౌళి సిపిఐ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ధర్మసాగర్ మండలంలో వ్యవసాయ కార్మికుల వేతనాల పెంపు కొరకు రైతు పండించిన పంటల గిట్టుబాటు ధరల కొరకు చుక్కలంటుతున్న పెరిగే ధరలను దించాలని కూలి రేట్లు పెంచాలని బంజరు భూములు పంచాలని కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటాలలో ముందు నిలిచిన విప్లవ వీరుడు మోరే పుల్లయ్య అని నేదునూరి రాజమౌళి కొనియాడినారు ఇనుప రాతి గుట్టల్లో ఇనుము లభిస్తుందని ధర్మసాగర్ మండలంలో దేవనూరు సమీపంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని గుట్టల మధ్య ఉన్నటువంటి బొర్రెను ఆధారం చేసుకుని రిజర్వాయర్ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని న్యాయపోరాటం చేసిన వీరుడు అని తెలిపారు జబ్బుకు సంచి వేసుకుని మండలాపీసుకు కలెక్టర్ ఆఫీస్ కు పోలీస్ స్టేషన్లకు కాళ్లు అరిగేలా తిరిగిన ప్రజా సేవకుడు మోరే పుల్లయ్య అని పేర్కొన్నారు పుల్లయ్య మరణం వృధా కాదని వందలాదిమంది ఆయన త్యాగాన్ని నిరాడంబరాన్ని నిజాయితీ నీ పునిపుచ్చుకొని వర్గ పోరాటాలలో ప్రజలు పాల్గొంటారని తెలిపారు మంద నారాయణ బొడ్డు అబ్రహం ఎల్ వెంకట్రామయ్య చెల్ పూరి రాజమల్లు సాంగత్యంలో సమరశీల పోరాటాలలో రాటుదేలిన ప్రజా నేత మోరే పుల్లయ్యను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు కుటుంబ సభ్యులు కుమారులు పెద్ద రాములు చిన్న రాములు శ్రీదేవి కవిత కుమార్తెలు నిర్మల మధుర సుజాత తార స్వప్న భార్య అమృత ప్రజాసంఘాల నాయకులు దొడ్డి కొమురయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆసనాల శ్రీనివాసు సిఐ చల్ పూరి తిరుపతి సిపిఐ సీనియర్ నాయకులు సిపిఐ సీనియర్ నాయకులు అంకుసు వెంకటయ్య బంధుమిత్రులు గ్రామ ప్రజలు యాది సభలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మల కళ్యాణ మహోత్సవం



యాదాద్రి భువనగిరి / గుండాల ,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): గుండాల మండల కేంద్రంలోని పెద్దపడిశాల గ్రామంలో యాదవుల కులదైవమైన శ్రీమల్లికార్జున స్వామి కేతమ్మల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. యాదవులు భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు డోలు వాయిద్యాలుతో ఊరేగింపుగా బోనాలుతో దేవాలయానికి చేరుకున్నారు. శ్రీమల్లికార్జున స్వామి కేతమ్మ కల్యాణం అనంతరం బోనాన్ని అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో యాదవుల కుల పెద్దగొల్ల అవిరేండ్ల లింగమల్లు లింగమ్మ,సారుకోల్ల రావుల లచ్చయ్య అనిత పుణ్యదంపతులచే మల్లన్న కేతమ్మల కళ్యాణ మహోత్సాని చేయించారు. మల్లన్న దేవాలయ కమిటీ చైర్మన్ అవిరెండ్ల కొమురయ్య మాజీ సార్ కొల్లా రావుల మహేష్ దేవాలయ కమిటీ సభ్యులు మట్టగజ్జ లింగమల్లు అవిరెండ్ల విష్ణు బొడ్డు ఆంజనేయులు గైగుల్ల లింగయ్య సత్యనారాయణ కడారి మహేష్ శ్రీశైలం మట్టగజ్జ రాములు మల్లేష్ చెన్నబోయిన మల్లయ్య యాకన్న మహేష్ సోమన్న శీల పరమేష్ గొట్టే శ్రీశైలం లింగయ్య కావటి భిక్షం మహేష్ రావుల బయన్న మల్లేష్ యాదవ కుల పెద్దలు తో భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలిపోయి దేవుని దర్శించుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన 35 వ వార్డు కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ రఘు దంపతులు...

**పార్టీ కండువా కాపీ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి జీవన్ రెడ్డి...**
**పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తాం...**
**35 వ వార్డు కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ రఘు దంపతులు**





జగిత్యాల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 35 వ వార్డు కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ రఘు దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని పార్లమెంటు అభ్యర్థిగా గెలిపించడానికి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి పని చేస్తానని తెలిపారు అనంతరం పట్టణంలో నిర్వహించిన ప్రచార సభలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలో నాలుగు గ్యారెంటీలను ఇప్పటికే అమలు చేయడం జరిగిందని అలాగే ఆగస్టు 15లోగా 2 లక్షల రూపాయల రైతులు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమవే ధ్యేయంగా పని చేస్తున్నారు కాబట్టి ఆయన చేస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో పాటు 35వ వార్డు కౌన్సిలర్ అనువమాండ్ల జయశ్రీ రఘు దంపతులతో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించండి...

**: కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28,(వుదయం ప్రతినిధి ), మల్కాజిగిరి ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంచార్జ్ హన్మంతరెడ్డి సూచనలతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలతో మమేకమై ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బలపరుస్తూ మన మహిళ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేంద్రరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంట్ కు పంపాలని కోరుతూ కొలన్ శ్రీనివాసరెడ్డి కాలనీలో పాదయాత్ర చేస్తు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 22వ డివిజన్ లో కాంగ్రెస్ నాయకుల ఎన్నికల సమావేశం...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28,(వుదయం ప్రతినిధి ),పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ వాసవి కాలనీలో ఎన్ఎంసీ కాంగ్రెస్ నాయకులు మేడా శ్రీనివాస రావు, 22వ డివిజన్ కాంగ్రెస్ నాయకురాలు మేడా కళ్యాణి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, ఎన్ఎంసీ మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కారుమంచి ప్రసన్న కుమార్, అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేసి మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ప్రజల కోసం పనిచేసే నాయకుడిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం....

**: డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28,(వుదయం ప్రతినిధి )మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ 28, 7వ డివిజన్ లో హనుమాన్ టెంపుల్, ఓల్డ్ విలేజ్, రెడ్డీస్ ఎవెన్యూ, శ్రీనివాస్ నగర్ పార్క్,191 ఎన్టీఆర్ నగర్ ఇంటింటి ప్రచారంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు పైడి మాధవి , జ్యోతి నర్సింహా రెడ్డి, సుజాత, బాలాజీ నాయక్, రాఘవేంద్ర రావు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్క్ వాకర్స్, ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవికాంత్, చంద్రగిరి సతీష్, సంద్ర వెంకటేష్, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు సాంబాశివా రెడ్డి, గోపాల్ కృష్ణ ముదిరాజ్, దివాకర్ రెడ్డి, గౌస్, డివిజన్ అధ్యక్షులు మంజునాథ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణ మంజరి, అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి...

**: మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 22వ డివిజన్ ప్రగతినగర్ వాసవి లేఅవుట్ బాలాజీ హోమ్స్ అపార్ట్మెంట్స్ లో మేడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాలనీ అపార్ట్మెంట్ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని, ప్రగతి నగర్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని, స్థానిక సమస్యలు అన్నీ పరిష్కరించే దిశగా ముందుకు వెళతామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి ,నాయకులు ప్రేమ్ కుమార్,

బట్ట మురళి, గాలి శ్రీనివాస్, అపార్ట్మెంట్ వాసులు నాయకులు మేడా కల్యాణి, రమేష్ గుప్తా, సత్యనారాయణ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ నే గెలిపిద్దాం..



జహీరాబాద్ ,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ను గెలిపిద్దామని కామారెడ్డి జిల్లా వీర శైవ లింగాయత్ కార్యదర్శి మల్లప్పపటేల్ అన్నారు.ఆయన ఆదివారం కామారెడ్డి జిల్లా పిట్లం మండలం ఖంబాపూర్ గ్రామంలో వీర శైవ లింగాయత్ లకు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణి చేశారు. సురేష్ శెట్కార్ 2009 లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డిని ఒప్పించి వీర శైవలింగాయత్ లను బీసీ డి లోకి తీసుకు వచ్చారని తెలిపారు. లింగాయత్ లను బీసీ లోకి తీసుకు రావడం వల్ల ఎంతో మంది రాజకీయంగా,విద్యాపరంగా లబ్ధి పొందారని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గంలో చాల మంది లింగాయత్ లు సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటీసీ,ఎంపీపీ లు గా పదవులు పొందారని తెలిపారు.ఇదంతా సురేష్ శెట్కార్ పుణ్యమే నని ఆయన అన్నారు.సురేష్ శెట్కార్ సిఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి లింగాయత్ లకు రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయించారని ఆయన తెలిపారు.ఈ కార్పొరేషన్ ద్వారా లింగాయత్ ల అభివృద్ధికి పాటుపడటం జరుగుతుందని తెలిపారు.అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన అనతికాలంలోనే మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం,గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,ఆరోగ్యశ్రీ లో10లక్షల వరకు ఉచిత వైద్యం, 500 రూపాయలకే సిలిండర్ గ్యాస్ వంటి పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు.ఆగస్టు 15లోగా రైతులకు 2లక్షల రూపాయల రుణ మాఫీ కానుందని తెలిపారు.ఇది గమనించి ప్రజలంతా పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి ,సురేశ్ శెట్కార్ ను గెలిపించాలని కోరారు.జుక్కల్ నియోజక వర్గాన్ని ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు, ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ లో సహాకారం తో అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.ఈ కార్య క్రమంలోలింగాయత్ నాయకులు హన్మాండ్లు పటేల్, మందారపు నాగప్ప, మందారపు లింగప్ప, మందా రపు హన్మప్ప తదితరులు పాల్గొన్నారు..

## మతతత్వ బిజెపి పార్టీని ఓడించండి

నారాయణపేట జిల్లా ఏప్రిల్ 28( వుదయం ప్రతినిధి) మతాల మధ్య చిచ్చు పెట్టి ప్రజల్లో విద్వేషాలు రగిలిస్తున్న మత తత్వ బిజెపి పార్టీని ఓడించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుర కౌన్సిలర్ ఎండి సలీం ఓటర్లను కోరారు.పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని అశోక్ నగర్ లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ ఈ దేశ ప్రజలు 10 ఏళ్ళు అధికారం ఇస్తే అభివృద్ధి చేయకుండా మతం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న బిజెపి ని చిత్తుగా ఓడించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గా మన జిల్లా వాసి రేవంత్ రెడ్డి ఉన్నారని,వెనుక బడిన మన జిల్లాను అభివృద్ధి చేసుకొనే సువర్ణ అవకాశం వచ్చిందన్నారు.



ఇలాంటి అవకాశం మళ్ళీ రాదన్నారు.కేంద్రంలో ఈసారి ఇండియా కూటమి అధికారం లోకి రానున్నదని,ఢిల్లీలో ఎంపీగా వంశీచంద్ రెడ్డి ఉంటే జిల్లా మరింత అభివృద్ధి చెందడం ఖాయమన్నారు.హస్తం గుర్తు కు ఓటేసి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి సారథ్యంలో గెలిచినా మూడు నెలలోనే ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని,గతంలో వివక్ష గురైన 7వార్డుకు ఎమ్మెల్యే గా గెలిచిన మూడు నెలల్లోనే సుమారుగా 2కోట్ల రూ.ల అభివృద్ధి పనులు మంజూరు చేశారని,పార్లమెంట్ ఎన్నికల అనంతరం పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.గతంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు.ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి.మైనొద్దీన్,ఎండి తకీ, ఆనంద్, వెంకటేష్ తదితరులు

## ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు గ్రామాల్లో ఎంపీ ఎన్నికల ప్రచారం.

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**
**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య.**

ఖానాపురం ,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): మండలంలోని ఉమ్మడి గ్రామపంచాయతీల పరిధిలోని నేడు సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాలోత్ కవిత గెలుపే లక్ష్యంగా ఎన్నికల విస్తృత ప్రచారం గ్రామాల్లో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ సోమవారం ఉదయం దబ్బిరి పేట, అశోక్ నగర్, మనుబోతులగడ్డ, ఖానాపురం, బుధరావుపేట ధర్మరావుపేట, మంగళవారిపేట, కొత్తూరు గ్రామాలలోని పార్లమెంటు అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విస్తృతంగా పలు గ్రామాల్లోని ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలుపుతూ, నేటి ఎంపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం భాగంగా ఆయా గ్రామాల్లోని ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు సకాలంలో హాజరు కాగలరని ఆయన తెలిపారు.

## తల్లి జ్ఞాపకార్థం బాడీ ఫ్రీజర్ బహుకరుణ



ధర్మపురి ఏప్రిల్ 28(వుదయం విలేకరి):మండలంలోని జైన గ్రామంలో చెన్నగుల.పోషన్న వారి తల్లి చెన్నంగుల రాజమ్మ జ్ఞాపకార్థం, గ్రామ ప్రజల సౌకర్యార్థం బాడీ ఫ్రీజర్ ను ఆదివారం గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావుకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగంటి ప్రేమ్ చెందర్ రావు, గాండ్ల బుచ్చన్న,మాజీ సర్పంచ్మడిక్యాల మహేష్,జైన కోసునూరి పల్లె సర్పంచ్ ఎన్నమ్ లక్ష్మారెడ్డి, కళ్లెపు మాధవరెడ్డి,మురళీ మాజీ సర్పంచ్ అరవెల్లి, ఇనుగంటి అశోక్ రావు,మల్లారెడ్డి,పల్లె.గాజుల సత్తయ్య,మాజీ ఎంపిటిసి సంగేపు గంగారం,కోరుట్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ మెడి రమేష్,గమ్ముల లింగన్న గంగపుత్ర సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నా రు

## ఘనంగా బీఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



ధర్మపురి ఏప్రిల్ 27(తెలంగాణ కిరణం విలేకరి):బీఆర్ ఎస్ పార్టీ 24 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పట్టణ అధ్యక్షుడు ఆకుల. రాజేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరిం చారు.ఈ కార్యక్రమంలో డీసీఎం ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ సంగి. సత్తెమ్మ,మాజీ ఎఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, మండల పట్టణ అధ్యక్షులు మోగిలి శేఖర్, కౌన్సిల ర్లు, కో అప్షన్ సభ్యులు,చిలువేరి శ్యామ్ సుందర్, ఓడ్నాల.మల్లేశం, ఆనంతుల లక్ష్మణ్,బాలరాజు, చుక్క.రవి,విజయ్, సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మపురి శ్రీ మహాలక్ష్మి ఆలయవార్షికోత్సవ వేడుకలు



ధర్మపురి ఏప్రిల్ 28(వుదయం విలేకరి):ధర్మపురి శ్రీ మహలక్ష్మి ఆలయవార్షికోత్సవ వేడుకలు పురస్కరిం చుకుని ఆదివారం శ్రీ మహలక్ష్మీ వారి దేవస్థానం ధర్మపురి గోదావరి నది వద్దగల దేవస్థానమునకు సుపరిండెంట్ కిరణ్ ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు ప్రతి సంవత్సరము వలె ఈ సంవ త్సరముకూడ దేవస్థానం పక్షాన దేవస్థానం అర్చకులకు అందజే శారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు ముత్యాల శర్మ, అర్చకులు నంభి నరసింహ మూర్తి, వొద్దిపర్తి కళ్యాణ్ ,జూనియర్ అసిస్టెంట్ వావిలాల తిరుపతి, అభిషేకం పురోహితులు రాజ గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి.**
**ఓటు హక్కు వినియోగించుకొని యువతకు ప్రేరణగా నిలవాలి.**




ములుగు, ,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కును తప్పక వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం లో పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలు 2024 స్వీప్ కార్యక్రమములో భాగంగా దివ్యాంగులు, వయోవృద్ధులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అవగాహన కార్యమము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం అనునది ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యమని, ఓటు హక్కు మన ప్రాథమిక బాధ్యత మరియు విధి అని రానున్న ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి అంటే ఓటు వేయడం అత్యంత ముఖ్యమని, ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడే ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అంటారని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో మన దేశం ఒకటని, ఓటును వినియోగించుకోవడం ద్వారానే ప్రజా ప్రభుత్వంలో ప్రజలు భాగస్వాములు అవుతారని, 100% పోలింగ్ జరిగినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యంగా పేర్కొనడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా పిడబ్ల్యుడి ఓటర్లు మహిళల కు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.దివ్యాంగులు, వయోవృద్ధులు, 85 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు, పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే వీలు హెూం ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించిందని తెలిపారు. జిల్లాలో 12 డి ద్వారా దరఖాస్తు చేసు కున్న ఓటరు తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకుని తద్వారా మిగతా ఓటర్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద వయోవృద్ధులు, వికలాంగుల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి డ బ్లూ డి ఎస్ నోడల్ అధికారిని, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణ లత లెనినా, స్వీప్ నోడల్ అధికారి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, సిడి పి ఓ మల్లీశ్వరి, స్వాతి, సీనియర్ సిటిజన్స్, దివ్యా%శీ%గులు, తదితరులు పాల్గొన్నారు.

## ల్యాదాల గాయత్రి కి ఘన సన్మానం.



లక్షెట్టిపేట ఏప్రిల్ 28: (వుదయం విలేఖరి): మండలంలోని దౌడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ల్యాదాల గాయత్రి ఈ నెల 30 న ఉద్యోగ విరమణ పొందిన సందర్భాన్ని పురస్కరించుకుని సాహితీ ప్రవంతి లక్షెట్టిపేట ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం సాయంత్రం స్థానిక గుడ్ షెఫర్డ్ హైస్కూల్ లో సంస్థ నెలవారీ సమావేశంలో భాగంగా జరిగిన ఈ సమావేశానికి కొండు జనార్ధన్ అధ్యక్షత సంస్థ సభ్యులు ల్యాదాల గాయత్రి దంపతులను పూలమాల, శాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... ఒక ఉపాధ్యాయురాలిగా, ప్రధానోపాధ్యాయురాలుగా 37 సం. ల పాటు విద్యారంగానికి విశేష సేవలు అందించారనీ, అంతేగాక ఒక సాహితీవేత్తగా ఎందరో విద్యార్థులను కవులుగా, రచయితలుగా తీర్చిదిద్ది బాలసాహిత్య వికాసానికై ఎనలేని కృషి చేశారని కొనియాడారు.

అనంతరం గాయత్రి మాట్లాడుతూ.... తన విధినిర్వహణలోనూ, సాహితీ సృజనలోనూ తనకు ఇన్నాళ్ళుగా సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. సాహితీ రంగంలో తన కృషిని మున్ముందు కూడా కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు గోపగాని రవీందర్,నూటెంకి రవీంద్ర, రాచకొండ శ్రీనివాస్, ముత్యం మల్లేశం, కందుల తిరుపతి, కాసం కుమార స్వామి, కోమాకుల సందీప్, ఐ. వీ. సుబ్బాయమ్మ, భారతి, కొట్టె రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అనంతరం బుగ్గారం సమస్యలను పరిష్కరిస్తాం

-ప్రజాభిప్రాయం తో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు
-రైతుల సమస్యలు సత్వరం పరిష్కరిస్తాం
-బుగ్గారం మండలంను ఏ అభివృద్ధి చేసారని కొప్పుల ఈశ్వర్ ఓట్లు అడుగుతున్నాడు
-కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి చేసిందేమీ లేదు
-పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం.వివేక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి
-ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్ కుమార్






ధర్మపురి ఏప్రిల్ 28(వుదయం విలేకరి):ఎన్నికల అనంతరం బుగ్గారం సమస్యలను పరిష్కరిస్తామని,ప్రజాభిప్రాయం తో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని,రైతుల సమస్యలు సత్వరం పరిష్కరిస్తామని, బుగ్గారం మండలంను ఏ అభివృద్ధి చేసారని కొప్పుల ఈశ్వర్ ఓట్లు అడగడానికి వస్తున్నారని,కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికిచేసిందేమీ లేదని,పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం.వివేక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలనిప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్ కుమార్ కోరారు.బుగ్గారం మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన పెద్దపెల్లి పార్లమెంట్ ఎన్నికల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎంపి అభ్యర్థి వంశీ పాల్గొన్నారు. ముందుగా స్థానిక శ్రీ ముత్యాల నల్ల పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంత రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకు లు కార్యకర్తలు లక్ష్మణ్ కుమార్ వంశీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన పెద్దపెల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీ ని భారి మెజారిటీతో గెలిపించాలని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన 6 గ్యారెంటీలలో 4 గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందని,ఎన్నికల కోడ్ అనంత రం బుగ్గారం మండలంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, బుగ్గారం మండలంకు ఎం చేశారని మళ్ళీ ఓట్లు అడగడానికి కొప్పుల ఈశ్వర్ బుగ్గారానికి వస్తున్నాడో చెప్పాలని, మోడీ మోడీ అని చెప్పే బీజేపీ నాయకులు ధర్మపురి నియోజకవర్గానికి కేంద్ర ప్రభుత్వ ఎం మేలు చేసిందో చెప్పాలని, బుగ్గారం మండలంలో ప్రజా అభిప్రాయం మేరకు ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని, యువకుడు,ప్రజా కుటుంబం నుండి వచ్చిన గడ్డం వంశీ ని బారి మెజారిటీతో గెలిపించాలని,రైతులకు వడ్ల కొనుగోలు విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అధికారుల చేత వెంటనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ఈటల రాజేందర్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

-18వ డివిజన్ లో తనదైనా శైలిలో విస్తృత ప్రచారం నిర్వహించిన బండి. మహేష్ యాదవ్
-టార్గెట్ 400 ని చేరుకోవాలంటే ప్రజల మనిషి ఈటలను అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవాలి
-ఈసారి మల్కాజ్గిరి గడ్డపై కాషాయపు జెండా ఎగరడం ఖాయం ధీమా వ్యక్తం చేసిన బండి



మేడిపల్లి ,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): మల్కాజ్గిరి భాజపా పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపును కాంక్షిస్తూ ఆదివారం పీర్జాదిగూడ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు బండి. మహేష్ యాదవ్ 18వ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి,డివిజన్ లో కార్యకర్తలలో జోష్ పెంచారు. ఈ సందర్భంగా బండి మహేష్ యాదవ్ మాట్లాడుతూ.... పేదల మనిషి ఈటల రాజేందర్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించి మల్కాజ్గిరి గడ్డపై కాషాయం జెండా ఎగరవేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందేలా కృషి చేశాం... చేస్తూనే ఉంటామని తెలిపారు. ఈ సారి దేశం లో భాజపా 400 ఎంపీ సీట్లు గెలవబోతుందని, అందులో మన మల్కాజ్గిరి ఎంపీ స్థానం కూడా భాగస్వామ్యం అవుతుందని ఆశభావం వ్యక్తం చేశారు రావుల మహేష్ కుమార్, ఎండి. బషీర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండీ జాహంగీర్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ 28 వుదయం ప్రతినిధి : మోత్కూర్ మున్సిపాలిటీ సుందరయ్య కాలనిలో ఎండీ జాహంగిర్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వ పాలనలో, దేశంలో నిరుద్యోగం, ఆత్మహత్యలు, మహిళలపై, మైనార్టిలపై, దాడులు దౌర్జన్యాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ లకు రాయితీలు ఇస్తూ, సమాన్య, మధ్య తరగతి ప్రజలపై మోయలేని బారాలు వేస్తూ, పేదలు జీవనం సాగించలేని స్థితిని, మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిలో బీజేపీని ఓడించి, రాజ్యాంగ, ప్రజాస్వామ్యాన్ని, కాపాడుకోవలసిన అవసరం ఉందని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ,ప్రజా సమస్యలపై పోరాడుతున్న, సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జాహంగిర్ గెలుపు కోసం, వామపక్ష, ప్రజాతంత్ర లౌకిక వాదులు కృషి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు, అడ్డగూడూర్ మండల కార్యదర్శి బుర్ర అనిల్ కూమార్, కందుకూరి నర్సయ్య, గుండు లక్ష్మి, యాకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బేతాళ స్వామికి బండ్ల ఎడ్ల బండ్ల ఊరేగింపు




భక్తులతో కిటకిటలాడిన బేతాళ స్వామి ఆలయం

అందోల్ ,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద బేతాళ స్వామి జాతర అంగరంగ వైభవంగా జాతర ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం బేతాళ స్వామికి మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని అల్లాదుర్గం, అప్పాజీపల్లి. కాయిదంపల్లి. బైరన్ దిబ్బ, రెడ్డిపల్లి, వెంకట్రావుపేట్, తదితర గ్రామాల నుండి భారీగా ఎడ్లబండ్లను ఊరేగింపుగా నిర్వహించారు. బేతాళ స్వామికి గోవిందా గోవిందా అంటూ ఆలయం చుట్టూ ఎడ్లబండ్లతో ఐదు సార్లు ప్రదక్షిణాలు నిర్వహించారు. అల్లాదుర్గంలో వెలిసిన అతి పురాతనమైన ఆలయం ఈ ఉత్సవాలకు తిలకించడానికి చుట్టూ ప్రక్కల మండలాలతో పాటు ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రం, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల ప్రజలు ఇక్కడికి వచ్చి బేతాళ స్వామిని దర్శించుకోవడం జరిగింది. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తి జనులకు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. దర్శించుకోవడానికి వచ్చిన మహిళలకు మూత్ర విసర్జన వంటగదులు లేక తాగునీరు వసతిగదులు లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా నెలపాటు జరిగే ఉత్సవాలకు వసతులు కల్పించాలని ఆలయ కమిటీ సభ్యులకు తగు వసతులు కల్పించాలని ప్రజలు కోరారు.



బేతాళ స్వామికి ఎడ్లబండ్లతో ఐదు సార్లు ఆలయం చుట్టూ ప్రదక్షణాలు దృశ్యం

# రాజాపేట మండలంలో టీఆర్ఎస్ కు భారీ షాక్

– కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కరాటే బాలు
– తన అనుచర వర్గంతో మరికొందరు నాయకులు బీర్ల ఐలయ్య సమక్షంలో చేరిక



యాదాద్రి భువనగిరి / రాజాపేట, ,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీకి రాజాపేట మండలంలో మరోసారి భారీ షాక్ తగిలింది. ఆదివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కరాటే బాలు (నీరటి బాల నరసయ్య) తన అనుచరులతో మరియు మరికొందరు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో రాజపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక వరద మూడోసారి కూడా కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంతోషం వ్యక్తం చేశారు. చేరిన వారికి అభినందనలు తెలియజేశారు.. రాజపేట మండల కేంద్రం నుండి బిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నీరటి బాల్ నరసయ్య,కరాటే బాలు,రేణికుంట గ్రామ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు రేగొండ జగన్నాథం, బిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గొర్రె మల్లయ్య,రచ్చ చంద్రమౌళి తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుల నగేష్, ఎంపీటీసీ సభ్యురాలు బొడ్డుల మౌనిక నగేష్, ఇతర నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి నాగిర్తి రాజిరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్, మండల జనరల్ సెక్రెటరీ సురేందర్ రెడ్డి, రఘునాథ్ పూర్ మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్, రేణికుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ కోరే వీరయ్య, కోరి మల్లయ్య, నాగపురి సదానందం, బూరుగు బుచ్చిరెడ్డి, బొడ్డుల స్వామి, రామ్గల్లా బాలరాజు, కిష్టయ్య మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బావిలో పడి మధ్యప్రదేశ్ వాసి మృతి.



లక్షెట్టిపేట ఏప్రిల్ 28: (వుదయం విలేకరి): మండలంలోని కొత్తూరు గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో పడి లాల్ దాన్ కొంరే(31) అనే మధ్యప్రదేశ్ కు చెందిన వ్యక్తి బావిలో పడి మృతి చెందాడని సీఐ నరేందర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు గత ఐదు రోజుల క్రితం తన గ్రామానికి చెందిన మరో నలుగురు మిత్రులతో కలిసి పట్టణంలోని కరీంనగర్ చౌరస్తాలో గల మామిడి కాయల మండిలో పనిచేయడానికి వచ్చాడన్నారు. అందరితో కలిసి వచ్చిన అతను ఒక్కరోజు మాత్రమే పనిచేయడానికి వచ్చి కూలి డబ్బులు తీసుకొని ఇంటికి వెళ్తానని చెప్పి వెళ్ళిపోయాడు. ఆదివారం ఉదయం కొత్తూరు గ్రామంలోని వ్యవసాయ బావిలో కొంతమందికి శవం కనిపించడంతో వెళ్లి దర్యాప్తు చేపట్టగా మృతునికి మద్యం తాగే అలవాటు ఉందని, మద్యం మత్తులో నడుచుకుంటూ వెళ్ళి ప్రమాదవశత్తు బావిలో పడి మృతి చెందివుంటాడని మృతునికి వరుసకు బావమరిది అయిన సంజీవ్ దుర్వే ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై చంద్రకుమార్ తెలిపారు.

# కెసిఆర్ రోడ్ షోకి హాజరైన పరకాల బి ఆర్ ఎస్ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి.



పరకాల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆదివారం రోజున హనుమకొండలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రోడ్ షో కార్యక్రమంకు పరకాల నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల నుండి పరకాల బి ఆర్ ఎస్ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి ఆధ్వర్యంలో మహిళ సోదరీమణులతో కెసిఆర్ రోడ్ షో కార్యక్రమంను విజయవంతం చేయడంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ బాబుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని
బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి బి ఆర్ ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి బహుమతిగా ఇవ్వాలని కోరారు. పరకాల నియోజకవర్గ పరకాల మున్సిపాలిటీ పరకాల నడికూడ ఆత్మకూరు గీసుకొండ, దామెర సంగెం మరియు జి డబ్ల్యు ఎం సి 15,16,17 డివిజన్ల పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు,పార్టీ అభిమానులు హనుమకొండ చౌరస్తలో మాజీ సీఎం రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు.

## మెట్రో రైల్వే స్టేషన్ వద్ద ఓటరు చైతన్య కార్యక్రమం

అంబర్‌పేట, ఏప్రిల్ (ఎ.ఎం.ఎస్): తార్నాక మెట్రో రైల్వే స్టేషన్ వద్ద ఓటరు చైతన్య కార్యక్రమాన్ని స్థానిక అధికారులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ. మే 13న జరిగే పోలింగ్ లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రథమ కర్తవ్యం అని తెలిపారు. సరైన నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మల్కాజ్ గిరిలో రాగిడి గెలుపు ఖాయం

ఉప్పల్, ఏప్రిల్ (ఎ.ఎం.ఎస్): నాచారం డివిజన్ లో గడపగడపకు బి ఆర్ ఎస్ కార్యక్రమంలో భాగంగా రాఘవేంద్ర నగర్ అన్నపూర్ణ కాలనీ లలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ ఇంటికి వెళ్లిన కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చెందిందని ప్రతి ఒక్కరు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిడుతున్నారని కార్పోరేటర్ తెలియజేశారు.

# పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వాకర్స్ మిత్రులచే సన్మానం..



జగిత్యాల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) ప్రతి నిత్యం ఉదయం దినచర్యగా కదం కలుపుతూ ధరూర్ క్యాంప్ వాకర్స్ తో మమేకమయ్యి వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తూ ఇటీవల పదవీరమణ పొందిన కొడిమ్యాల మండలం కోనాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పైడిపల్లి సత్యనారాయణరావు మెట్ పల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తున్న రాజన్న అనే ఉద్యోగులు పదవీరమణ చేపట్టిన ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఆయిల్నేని వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం దరూర్ క్యాంప్ లోని రామాలయం సమీపంలో గల గ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పదవీరమణ పొందిన వాకర్స్ సత్యనారాయణ రావు రాజన్న లకు పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి కొత్త ప్రభాకర్ ఉపాధ్యక్షులు గాడి పెల్లి శేఖర్ గౌడ్ కోశాధికారి కమటాల సునీల్ ఆర్గనైజర్ సెక్రెటరీ గాలిపెల్లి విట్టల్ లక్ష్మణ్ కార్యవర్గ సభ్యులు గుగ్లాత్ రాజేష్ గంగాధర్ గౌడ్ మల్లారెడ్డి బోయినపల్లి ఆనందరావు వేణు రావు వేణుగోపాల్ రావు భాస్కర్ రావు ప్రకాష్ నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఓంకార్ ప్రవీణ్ న్యాయవాది వెంకటేశ్వరరావు తోడేటి గంగాధర్ లెక్చరర్ వేణు పాత వేణు గుర్రం శ్రీనివాస్ పాత్రికేయులు అంజయ్య ఆముద లింగారెడ్డి తోసహ శేఖర్ రావు ప్రసాద్ రావు సుధాకర్ రావు సంతోష్ శ్రీనివాస్ లచ్చన్న ఆనందరావు సుధాకర్ సుమన్ కూతురి శేఖర్ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా చల ప్రతిష్ఠ మహోత్సవం...

కోరుట్ల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సాయిరాం పుర కాలనీలోని భక్తఆంజనేయ స్వామి దేవాలయంలో సీతా రామచంద్ర పంచముఖ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాల చల ప్రతిష్ట మహోత్సవం ఆదివారం ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మన్నగారి శంకర్ శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో భాగంగా పుణ్యాహవాచనం గౌరి గణపతి పూజ సర్వతో భద్ర మండల యోగిని వాస్తు నవగ్రహ కలష స్థాపన జల పుష్ప దాన్య శయ్యాధి వాసలు అదేవిదంగా స్థాపిత దేవతా హెూమాలు సీతా రాముల కళ్యాణాన్ని నిర్వహించారు అనంతరం దేవాలయ కమీటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు ఈకార్యక్రమంలో ఆలయ కమీటీ సభ్యులు దురిశెట్టి సత్య నారాయణ ప్రశాంత్ కిరణ్ కంచె కుమార స్వామి విలాసాగర్ రవి పెడిమల్ల రాజు నడిగడ్డ రాజు మనోహర చారీ రాజేంద్ర ప్రసాద్ ప్రభు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లలకు తరలించాలి



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి):కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఓ పి ఎం ఎస్ ప్రకారం తక్షణమే కేటాయించిన మిల్లలకు రవాణా చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లను ఆదేశించారు. ఆదివారం కొత్తపకల్లి, చిట్యాల కొనుగొలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తెచ్చునపుడు నిబంధనల ప్రకారం నాణ్యత పాటించాలని అన్నారు. అకాల వర్షాలు సంబవించే అవకాశం ఉన్నందున ధాన్యం తడవ కుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని సూచించారు. అనంతరంకైలాపూర్ రైస్ మిల్లును, సీఎంఆర్ డెలివరీని ఆకస్మిక తనిఖీ చేశారు. ధాన్యం దిగుమతిలో జాప్యం జరుగకుండా ఎక్కువ మంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని మిల్లర్లును ఆదేశించారు. సి ఎం ఆర్ మిల్లింగ్ ప్రక్రియ గురించి అడిగి తెలుసుకుని నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.

# మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం

**డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/ ,ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ శరత్ పరిధిలో పార్లమెంటు ఎన్నికల ప్రచార లో డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధి రంగంలో ముందంజలో నేను చేసిన అభివృద్ధి తప్ప మిగతావారు ఎవరు చేయలేదు నేను కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను ఈ ఒక్కసారి అవకాశం ఇచ్చి నా బిడ్డను పార్లమెంటు అభ్యర్థిగా కవిత గారిని మళ్లీ గెలిపించాలని కోరుతున్నాను కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నున్న రమణ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి అరుణ జనార్ధన్ చంద్రశేఖర్ ఎంపీపీ బాలు నాయక్ కత్తెరసాల



విద్యాసాగర్ పాట్నా మన్యం లాయర్ రమేష్ వీరభద్రం మధుగారు సాంబమూర్తి అజిత్ మియా కాడెం ప్రశాంత్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# దేవతలకు రూపాలిచ్చిన కళాతపస్వి రవి వర్మ

"రవివర్మకే అందని ఒకే ఒక అందానివో", "రవి చూడని పాడని నవ్య నాదానివో" అంటూ "రావణుడే రాముడైతే" చిత్రం (1980) కోసం, వేటూరి సుందర రామమూర్తి కలం నుండి జాలువారి, బాలు – జానకి గళాల నుండి అలవోకగా, సుమధురంగా గానం చేయబడిన పాట, సంగీత ప్రియులకు సుపరిచితమే. చిత్రకళకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన చిత్రకారుడు రాజా రవివర్మ. హైందవ సంస్కృతిలో అంతర్భాగమైన రామాయణ, మహాభారత ఆది పురాణాలలో ఘట్టాలను, చిత్రాలుగా మలిచి, గుర్తింపు పొందారు రాజా రవివర్మ. భారతావనిలోని కేరళలో తిరువనంత పురానికి 25 మైళ్ల దూరంలోని కిలమానూరు, రాజ ప్రాసాదంలో ఉమాంబ తాంబుతాట్టి, నీలకంఠం భట్ట దంపతులకు 1848 ఏప్రిల్ 29న రవివర్మ జన్మించారు. చిన్నతనంలోనే ఈయన చూపిన ప్రతిభ వల్ల, ట్రావెన్కోర్ మహారాజా అయిల్యం తిరునాళ్ చేరదీసి, ప్రోత్సహించారు. అక్కడి ఆస్థాన చిత్రకారుడైన, శ్రీ రామ స్వామి నాయుడు వద్ద శిష్యరికం చేశాడు. చిత్రకళను బ్రిటిష్ దేశస్థుడైన, థియోడార్ జెన్సన్ వద్ద నేర్చుకున్నారు. పాశ్చాత్య చిత్రకళలోని శక్తి, కొట్టొచ్చినట్లున్న భావ వ్యక్తీకరణ, రవి వర్మను ఎంతగానో ప్రభావితం చేశాయి. అవి భారతీయ చిత్రకళా శైలికి ఎంతో భిన్నంగా కనిపించాయి.

1873 వియన్నా చిత్ర ప్రదర్శనలో, మొదటి బహుమతి పొందిన తర్వాత రవి వర్మ వెలుగులోకి వచ్చారు. ఆయన తన చిత్రాలను, దక్షిణభారత స్త్రీల లాగా ఊహించి, అందంగా చిత్రించే వాడు. ముఖ్యంగా మహాభారతం లోని నల దమయంతుల, శకుంతల దుష్యంతుల కథలలోని ఘట్టాలను, చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారిపోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ తరుచుగా తన శైలిలో ప్రదర్శ నాత్మకంగాను, చాందసంగాను ఉంటాడన్న విమర్శలను ఎదుర్కొన్నా, ఆయన పనితనం భారతదేశంలో ప్రశంసా పాత్రమై, కీర్తి గడించింది. 1894లో లితో గ్రాఫిక్ యంత్రాలు, చిత్రించడానికి అనువైన రాళ్లు, సాంకేతిక నిపుణులను, జర్మనీ నుండి ఆయన తెప్పించారు. దేశంలోనే మొదటిసారిగా అత్యాధునిక ప్రెస్ ను ముంబైలో ప్రారంభించారు. అయితే అక్కడ స్థలాభావం కారణంగా, భయంకరమైన ప్లేగు వ్యాపించడం వల్ల, కార్మికులు సరిగా లభించక పోవడం వల్ల 4 సంవత్సరాల తర్వాత, మహారాష్ట్ర లోని కొండా కోనల నడుమ ఉన్న, మలవాలి అనే గ్రామాన్ని పెంచుకున్నారు.

పక్కనే తన నివాసాన్ని కూడా ఏర్పరచుకున్నారు. రవి వర్మ మరణించడానికి రెండేళ్ళ ముందు, తాను నెలకొల్పిన ప్రెస్ ను, తన స్నేహితుడైన ఒక జర్మన్ సాంకేతిక నిపుణునికి విక్రయించారు. దాంతోపాటు 100 చిత్రాలకు కాపీరైట్ కూడా ఇచ్చివేసారు. అయితే 1972లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం కారణంగా, ప్రెస్ కు భారీ నష్టం వాటిల్లింది. ఆ తర్వాత మిగిలిన చిత్రాలను రాళ్ళను, ప్రెస్ చుట్టూ నివసించే వారికి పంచి పెట్టారు. ఆ తర్వాత ముంబై–పూణే ప్రభుత్వాలు కొన్నిటిని మాత్రమే భద్ర పరచ గలిగాయి. శ్రీకృష్ణ రాయబారము, రావణ జటాయు వధ, ఇంద్రజిత్ విజయము, శకుంతల, సుభ ద్రార్జునులు, దమయంతికి హంస సంవాదము, శంతనుడు మత్స్యగంధి, ప్రేమలేఖ వ్రాస్తున్న శకుంతల, కణ్వుని ఆశ్రమములో రుషి కన్యగా శకుంతల, ఇంద్రజిత్ విజయము, లేడీ విత్ ఫ్రూట్స్, హార్ట్ బ్రోకెన్, పల్లెపడుచు, భిక్షకుల కుటుంబము గుడి వద్ద దానాలు స్త్రీ లాంటి అపురూప చిత్రాలు రాజా రవివర్మ కు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి.

# గల్ఫ్ కార్మికులను మోసం చేసిన బీఆర్ఎస్ బీజేపీ...

## రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి...

## టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) గల్ఫ్ కార్మికులను మోసం చేసిన బిఆర్ఎస్ బిజెపిలకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని టీపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంటు నుంచి పోటీ చేస్తున్న గల్ఫ్ సంఘాల గౌరవాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి గెలుపు ఖాయమని కేసీఆర్ మోదీ ఇద్దరూ గల్ఫ్ కార్మికులకు ద్రోహం చేశారన్నారు గల్ఫ్ బోర్డు ఎన్నారై పాలసీ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేసి నిబద్ధత చాటుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెలంగాణలోని బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లుగా కాలయాపన చేసి గల్ఫ్ కార్మికులను మోసం చేశాయనీ గ్రామాల్లోని గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యులు గల్ఫ్ రిటనీలు వేసే ప్రశ్నలకు బీఆర్ఎస్ బీజేపీ కార్యకర్తలు నాయకులు జవాబు చెప్పే పరిస్థితి లేదన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు గల్ఫ్ దేశాలలో మృతి చెందిన వలస కార్మికుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లింపును వేములవాడ నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందన్నారు ఈనెల 16న హైదరాబాద్ లో జరిగిన గల్ఫ్ భరోసా ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గల్ఫ్ బోర్డు ఏర్పాటు సమగ్ర ఎన్నారై పాలసీ రూపకల్పన గురించి స్పష్టమైన ప్రకటన చేసి తన నిబద్ధత చాటుకున్నారన్నారు ప్రవాసి భారతీయ బీమా యోజన అనే 10 లక్షల రూపాయల విలువైన ప్రమాద బీమాలో సహజ మరణాన్ని కూడా చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదనీ హైదరాబాద్ లో సౌదీ అరేబియా కువైట్ దేశాల కాన్సులేట్లు (దౌత్య కార్యాలయాలు) ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదన్నారు ప్రధాన మంత్రి హెూదాలో మోదీ సౌదీ అరేబియా యూఏఈ ఓమాన్ కువైట్ ఖతార్ బహరేన్ ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో చాలా సార్లు పర్యటించారు భారత్ – గల్ఫ్ దేశాల మధ్య చేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందాలలో వ్యాపార వాణిజ్య ఒప్పందాలే ఎక్కువ అని గల్ఫ్ వలస కార్మికుల సామాజిక భద్రత సంక్షేమం గురించి పెద్దగా పట్టించుకోలేదనీ కరోనా కష్టకాలంలో గల్ఫ్ తదితర దేశాల నుంచి భారత్ కు వాపస్ వచ్చిన ప్రయాణీకుల నుంచి వందే భారత్ ఫ్లయిట్స్ లలో రెండింతలు చార్టర్డ్ ఫ్లయిట్స్ లలో మూడింతలు విమాన ఛార్జీలు వసూలు చేసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద ప్రవాసి కార్మికులను దోచుకున్నదన్నారు 34 సంవత్సరాల క్రితం 1990 లో కువైట్ పై ఇరాక్ దురాక్రమణ గల్ఫ్ యుద్ధం జరిగిన సందర్భంగా అప్పటి భారత ప్రధాని విపి సింగ్ విదేశాంగ మంత్రి ఐకె గుజ్రాల్ ల నాయకత్వంలో ఒక లక్షా 70 వేల మంది భారతీయులను ఉచితంగా స్వదేశానికి తరలించింది 34 ఏళ్ల క్రితం విపి సింగ్ లాగా ఇప్పటి ప్రధాని మోదీ ఎందుకు చేయలేకపోయారనీ ప్రశ్నించారు విమాన చార్జీల పేరుతో గల్ఫ్ కార్మికులను దోచుకున్న బీజేపీ మోదీ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో గల్ఫ్ కార్మిక కుటుంబాలు బుద్ధి చెబుతారన్నారు గల్ఫ్ దేశాలలో ఉన్న వలస కార్మికులు ఈ ఎన్నికల్లో ఓటు వేయడం కోసం స్వయంగా రావడం వీలుకాదు గత పదేళ్లలో కేంద్రంలోని బీజేపీ మోదీ ప్రభుత్వం ఎన్నారైలకు ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టం (ఈటి పి బి ఎస్) – ఆన్ లైన్ ఓటింగ్ ఓటింగ్ సౌకర్యం కల్పించలేకపోయింది వారు 'ఆబ్సెంటీ ఓటర్స్' గా మిగిలిపోతున్నారు కానీ వారి కుటుంబ సభ్యుల ద్వారా 'రిమోట్ ఇంఫ్లూయెన్స్' తో ఈ ఎన్నికల్లో ప్రభావం చూపనున్నారన్నారు మోదీకి ఎన్నారైలు అంటే ఏదో తెలియని భయం పట్టుకుంది అందుకే ఆన్ లైన్ ఓటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయలేకపోయాడనీ ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 88 లక్షల మంది ప్రవాస భారతీయులు నివసిస్తున్నారన్నారు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎన్నారైలు 2023లో 125 బిలియన్ యుఎస్ డాలర్లు (10 లక్షల 25 వేల కోట్ల రూపాయల) విలువైన విదేశీ మారకాన్ని భారత్ కు పంపారు ఇందులో సగానికి పైగా గల్ఫ్ దేశాల నుంచే లభిస్తున్నది దేశానికి ఆర్థిక జవాన్లుగా పని చేస్తున్న ప్రవాసులకు కేంద్రం అన్యాయం చేస్తోందని అభిప్రాయం బలంగా నాటుకుపోయిందనీ ఇవాళ దుబాయిలో మనవాళ్ళు చేతికి కంకణం కట్టుకొని నొదుట బొట్టు పెట్టుకొని తిలకం దిద్దుకొని తిరుగుతున్నరు అంటే దానికి నరేంద్ర మోదీ గారే కారణం అని ఇటీవల నిజామాబాద్ ఎంపీ అరవింద్ వ్యాఖ్యానించడం ఘోర తప్పిదమని సర్వ స్వతంత్ర సార్వభౌమాధికారం కలిగిన దుబాయి (యూఏఈ దేశం) పై భారత్ ఆధిపత్యం చలాయిస్తున్నదనే అర్థం వచ్చేలా ఎంపీ అరవింద్ మాట్లాడటం దౌత్య నిబంధనలకు విరుద్ధమన్నారు దుబాయిలో మస్కట్ బహరేన్ లలో వంద సంవత్సరాలకు పూర్వమే హిందూ మందిరాలు ఉన్నాయనే విషయాన్ని గమనించాలనీ ఇలా రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలపై చిచ్చు పెట్టి ఈ పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందాలని అరవింద్ చూడటం నీచమని ఇలాంటి పిచ్చి మాటల వలన దుబాయి యూఏఈ దేశంలో మన ప్రవాస భారతీయుల ఉద్యోగ అవకాశాలపై దెబ్బ పడితే ఎవరు బాధ్యత వహిస్తారనీ ప్రశ్నించారు గల్ఫ్ వలసలు అధికంగా ఉన్న నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పెద్దపల్లి జహీరాబాద్ మెదక్ వరంగల్ ఏడు లోక్ సభ నియోజకవర్గాల పరిధిలోని 'గల్ఫ్ మైగ్రేషన్ కారిడార్' లో గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యులు గల్ఫ్ రిటనీలు బీఆర్ఎస్ బీజేపీ పై కోపంగా ఉన్నారనీ టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి తెలిపారు

# ఓటు హక్కు పై అవగాహన...

కోరుట్ల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి భీం కుమార ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆదివారం కోరుట్ల పట్టణంలో గల పలు పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కు పై అవగాహన ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు కళాకారులు మహిపాల్ రాజేందర్ ప్రవీణ్ అశోక్ రమేష్ సురేష్ ప్రకాష్ పోచయ్య రాజకుమార్ రాజేశ్వరి రమ్య తదితరులు పాల్గొన్నారు



# ఉచిత అంబలి సేవా కేంద్రం ప్రారంభం.



లక్షెట్టిపేట ఏప్రిల్ 28: (వుదయం విలేఖరి):మున్సిపాలిటీ పరిధిలోని ఉత్కూర్ చౌరస్తా లో రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత అంబలి పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొక్కిరాల సత్యపాల్ రావు మాట్లాడుతూ...... కొక్కిరాల రఘుపతిరావు ట్రస్ట్ ద్వారా ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఈ ఉచిత అంబలి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కిరాల రుక్మిణి, పట్టణ అధ్యక్షులు ఎండి ఆరీఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, చింత అశోక్ కుమార్, గుత్తికొండ శ్రీధర్, నవాబ్ ఖాన్,అమీర్ ఖాన్, చిన్న రమేష్,బోప్పు సతీష్,అజ్జు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దివంగత సయ్యద్ అఖిల్ కుటుంబాన్ని పరామర్శించిన గులాం అహ్మద్

కరీంనగర్, ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) ఇటీవలే గుండెపోటుతో మరణించిన నగరంలోని ముకరంపురకు చెందిన కాంగ్రెస్ మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు దివంగత సయ్యద్ అఖీల్ కుటుంబ సభ్యులను, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆదివారం పరామర్శించారు. అమెరికా పర్యటన ముగించుకొని శనివారం కరీంనగర్ తిరిగి వచ్చారు. సయ్యద్ అఖీల్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అఖీల్ కుటుంబానికి ఏఆపద వచ్చిన, ఎంఐఎం పార్టీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అఖిల్ పిల్లలను దగ్గరకు తీసుకొని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ దివంగత అఖిల్ నమ్మిన సిద్ధాంతం ప్రకారం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగి పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు శాయశక్తుల పనిచేసిన తీరు అభినందనీయమన్నారు. అఖిల్ లేని లోటును పూడ్చలేనిదని వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించాలని అల్లాహ్ ను వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రెటరీ సయ్యద్



మొయిజుద్దీన్ ఖాదిరి యూసుఫ్, 52వ డివిజన్ కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ మహమ్మద్ అఖిల్ ఫెరోజ్, 52వ డివిజన్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అంజద్ ఖాన్ తదితరులున్నారు.

# ఉక్రెయిన్‌పై రష్యా భారీ దాడి

ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇటీవలి కాలంలో కొంత వెనక్కి తగ్గిన రష్యా.. మళ్లీ అతి భారీ స్థాయిలో దాడులకు తెగబడింది. ఉక్రెయిన్ లోని మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా.. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత వరుసగా క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో ఉక్రెయిన్ లో కీలకమైన నాలుగు విద్యుత్ ప్లాంట్లు ధ్వంసమయ్యాయి. దీంతో ఆ దేశవ్యాప్తంగా కరెంటు సరఫరాపై నియంత్రణలను అమలు చేయాల్సి వస్తున్నట్టు ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు.

**మౌలిక సదుపాయాలే లక్ష్యంగా..**

పశ్చిమ దేశాల నుంచి అందుతున్న సాయంతో ఉక్రెయిన్ దీటుగా బదులిస్తుండటంతో.. రష్యా కొంత కాలం నుంచి ఉక్రెయిన్ లోని విద్యుత్ ప్లాంట్లు, ఇతర కీలక మౌలిక సదుపాయాలపై ఫోకస్ చేసింది. వాటిని ధ్వంసం చేయడం ద్వారా ఉక్రెయిన్ ను లొంగదీసుకోవచ్చని భావిస్తోంది. ఈ క్రమంలో రష్యా ఉక్రెయిన్ పై 34 క్షిపణులను ప్రయోగించిందని.. అందులో 21 క్షిపణులను మధ్యలోనే కూల్చేశామని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. మిగతావి తాకడంతో నాలుగు థర్మల్ విద్యుత్ కేంద్రాలు ధ్వంసమైనట్టు వెల్లడించారు. దీనితో విద్యుత్ వినియోగంపై ఆంక్షలు విధించామని.. పీక్ టైంలో ఐరన్ బాక్స్ లు, వాషింగ్ మెషీన్లు వంటివి వినియోగించవద్దని ప్రజలకు సూచించారు.



**దీటుగా దాడికి దిగిన ఉక్రెయిన్**

మరోవైపు ఉక్రెయిన్ కూడా శుక్రవారం రాత్రి రష్యా దక్షిణ ప్రాంతమైన క్రాన్సోదర్ రీజియన్ పై దాడికి దిగింది. 68 డ్రోన్ లను ప్రయోగించింది. అందులో 66 డ్రోన్లను కూల్చేసినట్టు రష్యా డిఫెన్స్ అధికారులు ప్రకటించారు. ఉక్రెయిన్ దాడుల్లో స్లవ్యానస్క్ ప్రాంతంలోని రెండు ఆయిల్ రిఫైనరీ ఫ్యాక్టరీలు ధ్వంసమయ్యాయి. ఒక మిలటరీ ఎయిర్ ఫీల్డ్ కూడా దెబ్బతింది.

# అమ్మేది ఈ ఇద్దరు...కొనేది ఆ ఇద్దరు

**బార్‌పేట:** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మాటల తూటాలు పేలుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హోం మంత్రి అమిత్‌షాపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ రంగం సంస్థలను మోదీ, అమిత్‌షాలు పారిశ్రామికవేత్తలైన అంబానీ, అదానీలకు అమ్మేస్తున్నారని, బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వానికి దేశ అభివృద్ధికి పట్ల ఎలాంటి చిత్తశుద్ధ లేదని అన్నారు. అసోంలోని బార్‌పేటలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఖర్గే మాట్లాడుతూ, ప్రధాని మోదీ పేద ప్రజల సొమ్మును కొల్లగొట్టి ధనవంతులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. "వాళ్లు ప్రభుత్వరంగ సంస్థలైన రైల్వేలు, రోడ్లు, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలను అమ్మేస్తున్నారు. మోదీ, షా ఇద్దరూ అమ్మకందార్లు, మరి కొనుగోలుదారులు ఎవరు? అదానీ, అంబానీలు. ఇదీ దేశాభివృద్ధి. వాళ్లు దేశాన్ని అభివృద్ధి చేయడం లేదు. ప్రధాని దేశ సంపదను కొల్లగొడుతున్నారు. పేదల సొమ్ము కొల్లగొట్టి పెద్దోళ్లకు ఇస్తున్నారు. రూ.16 లక్షల కోట్ల మేరకు ధనికులు తీసుకున్న రుణాలను మాఫీ చేశారు. కానీ పేదలకు, రైతులకు ఇచ్చిందేమీ లేదు" అని ఖర్గే విమర్శించారు.

**నెహ్రూ, ఇందిరపై ప్రశంసలు**



పండిట్ జవహర్ లాలా నెహ్రూ, ఇందిరాగాంధీలు దేశంలో హరిత విప్లవం, శ్వేత విప్లవం తీసుకువచ్చారు. హరిత విప్లవంతో భారతదేశానికి ఆహార భద్రత కల్పించారు, ఎగుమతులకు అవసరమైన మిగులు సృష్టించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ బీహార్‌లోని మోతిహారిలో హరిత విప్లవాన్ని అప్పట్లో ప్రారంభించారు" అని ఖర్గే గుర్తు చేశారు. ఇందుకు భిన్నంగా బీజేపీ వాళ్లు పేదల కోసం పుట్టిన ఏకైక వ్యక్తి మోదీ అంటూ ప్రచారం చేసుకుంటున్నారని తప్పుపట్టారు. ఈరోజు దేశ ప్రజలకు అవసరమైన గోధుమలు, బియ్యం, ధాన్యాలు తగినంత పడించుకుంటున్నామంటే దానికి కాంగ్రెస్సే కారణమని, వారు తీసుకువచ్చిన గ్రీన్ రివల్యూషన్, వైట్ రివల్యూషన్ కారణమని చెప్పారు. కనీసం నీడిల్ కూడా తయారుకాని దేశంలో రాకెట్లు తయారు చేసేందుకు ధైర్యం చేసిన నేతలు నెహ్రూ, ఇందిరాగాంధీ అని కొనియాడారు. కాంగ్రెస్‌ను చూసి భయం పట్టుకున్నందువల్లే నిరంతరం బురదచల్లడం పనిగా మోదీ పెట్టుకున్నారని విమర్శించారు. రాహుల్‌ను చూసి మోదీ భయపడుతున్నారని అన్నారు. బుల్లెట్ రైళ్ల గురించి మాట్లాడుతున్న మోదీ ఇక్కడకి(అసోం) రైలు తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. ఇండియా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇక్కడ రైల్వే లైన్‌ను పూర్తి చేస్తామని, బార్‌పేటలో ఆరోగ్య రంగాన్ని పటిష్టం చేస్తామని, 2,500 మందికి పైగా జనాభా ఉన్న గ్రామాల్లో అంగన్‌వాడీలు, ఆశా వర్కర్ల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం..

అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గుజరాత్‌కు చెందిన ముగ్గురు భారతీయ మహిళలు దుర్మరణం చెందారు. ఆనంద్ జిల్లాకు చెందిన రేఖాబెన్ పటేల్, సంగీతబెన్ పటేల్, మనీషాబెన్ పటేల్ కారు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ కరోలినాలోని గ్రీన్‌విల్లే కౌంటీలో ఆ ముగ్గురు ప్రయాణిస్తున్న ఎస్‌యూవీ వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురయింది. ఎస్‌యూవీ వాహనం అన్ని లేన్లను దాటుకుంటూ.. 20 అడుగుల ఎత్తులో గాలిలోకి వెళ్లిందని, ఆ తర్వాత సమీపంలో ఉన్న చెట్లను ఢీకొన్నట్లు గ్రీన్‌విల్లే కౌంటీ పోలీసులు వెల్లడించారు. వాళ్లు ప్రయాణిస్తున్న వాహనం అతి వేగంగా వెళ్తున్నట్లు చీఫ్ డిప్యూటీ కరోనర్ మైక్ ఎల్లిస్ తెలిపారు. కారును ఓ చెట్టుపై గుర్తించామని, అది ముక్కలు ముక్కలైందని పోలీసులు వెల్లడించారు. ప్రమాదంలో ఒకరు మాత్రమే గాయాలతో బయటపడి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వాహనంలో ఉన్న డిటెక్షన్ సిస్టమ్ వల్ల ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని కుటుంబ సభ్యులు గుర్తించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. "వారు హైవేపై ప్రయాణించాల్సిన వేగ పరిమితి కంటే ఎక్కువ వేగంతో ప్రయాణించిన్నట్లు స్పష్టమవుతోంది" అని డబ్ల్యూఎస్‌పీఏ న్యూస్ ఛానెల్‌కి చీఫ్ డిప్యూటీ కరోనర్ మైక్ ఎల్లిస్ తెలిపారు. ఈ ప్రమాదానికి ఇతర కార్ల ప్రమేయం కూడా లేదని ఆయన స్పష్టం చేశారు.



# జైల్లో కుదుటగానే కేజ్రీవాల్ ఆరోగ్యం

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యం ప్రస్తుతం కుదుటగానే ఉన్నట్లు తెలుస్తోంది. టైప్-2 డయాబెటిస్‌తో బాధపడుతున్న కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు అయిదుగురు డాక్టర్లతో కూడిన వైద్య బృందం ఆయనకు రెండు యూనిట్ల ఇన్సులిన్ అందిస్తోంది. ఈ మేరకు ఎయిమ్స్‌కు చెందిన అయిదుగురు వైద్యుల బృందం శనివారం కేజ్రీవాల్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. దాదాపు అరగంట పాటు ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీశారు. ప్రస్తుతం కేజ్రీవాల్ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు ధ్రువీకరించినట్లు తెలుస్తోంది. ఈమేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడించింది. కేజ్రీవాల్ ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నందున, ఆయన ఉపయోగిస్తున్న మందులనే కొనసాగించాలని మెడికల్ బోర్డు సూచించిం.ది మెడిసిన్‌లో ఎలాంటి మార్పులు చేయాల్సిన అవసరం లేదు పేర్కొంది. దీంతో పాటు ఆయనకు రెండు యూనిట్ల ఇన్సులిన్ డోసును కొనసాగించాలని తెలిపింది' అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వారం తర్వాత ఈ బృందం సీఎంను మరోసారి పరీక్షించనున్నట్లు పేర్కొన్నాయి. కాగా ఆయన షుగర్ లెవల్స్ 320కు పెరగడంతో గతవారం తీహార్ జైల్లో తొలి ఇన్సులిన్ అందించారు. తన వ్యక్తిగత వైద్యుడితో రోజూ వీడియో మాధ్యమంలో సంప్రదించే అవకాశాన్ని కల్పించాలంటూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే.



ఆరోగ్య కారణాల కింద బెయిల్ పొందేందుకే చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే స్వీట్స్, మామిడిపండ్లు, ఆలూపూరీ వంటి ఆహార పదార్ధాలు తీసుకుంటున్నారని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. దీనిపై వాదనలు విన్న న్యాయస్థానం.. కేజ్రీవాల్ అభ్యర్థనను తోసిపుచ్చింది. అయితే టైప్ 2 డయాబెటిక్ పేషెంట్ అయిన కేజ్రీవాల్‌కు క్రమం తప్పకుండా ఇన్సులిన్ అవసరమా?, ఇతర ఆరోగ్య సమస్యలేమైనా ఉన్నాయా? అని నిర్ణయించేందుకు ఎయిమ్స్ వైద్యులతో కూడిన కమిటీని ఏర్పాటుచేయాల్సిందిగా ఆదేశించింది. ఇంట్లో వండిన ఆహారాన్ని కూడా కోర్టు అనుమతించింది. అయితే అది ఖచ్చితంగా డాక్టర్ సూచించిన డైట్ చార్ట్‌కు కట్టుబడి ఉండాలని పేర్కొంది.

## అబద్ధాలు చెప్పడంలో తనకు..తానే దిట్ట..



**బెంగళూరు:** అబద్ధాలు, ప్రజల మనోభావాలను మంటగలిపేలా నరేంద్ర మోదీ ప్రధానమంత్రి పదవి గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని కర్నాటక సీఎం సిద్ధరామయ్య అన్నారు. మోదీ అబద్ధాలు చెప్పడంలో గొప్పవారు. అబద్ధాల్ని మార్కెట్ చేయడంలో దిట్ట. అసంబద్ధమైన మాటలు మాట్లాడి ప్రజల మనోభావాలను రెచ్చగొట్టడం, వారి గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ చర్యలు ప్రధానమంత్రి పదవిపై ఉన్న గౌరవాన్ని దెబ్బతీస్తున్నాయని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. మోదీ రిజర్వేషన్, మంగళసూత్ర సమస్యలపై కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిందని, వాటిపై ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. ప్రధాని అబద్ధాలను ప్రజలు బాగా అర్థం చేసుకుంటున్నారన్న సిద్ధరామయ్య ..లోక్‌సభ ఎన్నికల్లోనూ తాము ఇచ్చిన ఎన్నికల హామీలే తమని గెలిపిస్తాయని స్పష్టం చేశారు. మేం ఇచ్చిన ఐదు హామీలు ప్రజల జీవితాలపై ప్రభావం చూపాయి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందని విశ్వాసం, నమ్మకం ప్రజల్లో ఉందని. అదే తమ గెలుపుకు మొదటి పెట్టని అభిప్రాయపడ్డారు. ప్రజలు తమ విచక్షణను బట్టి తీర్పు ఇస్తారని, ఓటర్లు తెలివైన వారని, రాజకీయంగా పరిణతి చెందిన వారని కర్నాటక సీఎం సిద్ధరామయ్య వెల్లడించారు.

## మమతా బెనర్జీ రాజకీయ జీవితంలో గాయపడ్డ సంఘటనలు.. ఇవే





పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి 'మమతా బెనర్జీ' ఏప్రిల్ 27న దుర్గాపూర్ నగరంలో ఎన్నికల ప్రచారానికి వెళ్ళడానికి హెలికాప్టర్ ఎక్కుతుండగా జారి పడ్డారు. సిబ్బంది అప్రమత్తం కావడంతో ఈ ప్రమాదంలో ఆమె స్వల్ప గాయాల నుంచి సురక్షితంగా బయట పడ్డారు. తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేకసార్లు గాయపడ్డారు, దాడులకు సైతం గురైనట్లు తెలుస్తోంది. ఈ కథనంలో మమతా బెనర్జీ ఎన్ని సార్లు గాయపడ్డారనే వివరాలు తెలుసుకుందాం..

2024 మార్చిలో మమతా బెనర్జీ నుదిటిపై గాయమైనట్లు తెలిసింది. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియో వంటివి నెట్టింట్లో తెగ వైరల్ అయ్యాయి. 2023 సెప్టెంబర్‌లో మమతా బెనర్జీ స్పెయిన్ పర్యటనలో ఉన్నప్పుడు ఎడమ కాలికి గాయమైంది. దీంతో 10 రోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు స్పెయిన్, దుబాయ్‌లలో 12 రోజుల పర్యటించి మళ్ళీ కోల్‌కతాకు తిరిగి వచ్చారు. జూన్ 2023లో ప్రతికూల వాతావరణం కారణంగా మమతా బెనర్జీ హెలికాప్టర్‌ను ఉత్తర పశ్చిమ బెంగాల్‌లోని సాలుగరాలో అత్యవసరంగా ల్యాండింగ్ చేసారు. ఈ సమయంలో ఆమె మోకాలికి స్వల్ప గాయం కావడంతో కోల్‌కతాలోని ఎస్ఎస్‌కేఎం ఆస్పత్రికి తరలించారు. మార్చి 2021లో, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, మమతా బెనర్జీ నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన నందిగ్రామ్‌లో దాడికి గురైనప్పుడు ఆమె కాలికి గాయమైంది. ఆ తరువాత చక్రాల కుర్చీలోనే ఎన్నికల ప్రచారం సాగించారు. 34 ఏళ్ల క్రితం మమతా బెనర్జీ కాంగ్రెస్ నాయకురాలిగా ఉన్న సమయంలో తలకు గాయమైంది. అది అప్పట్లో సంచనంగా మారింది.

## లిక్కర్ కేసు: సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ సంచలన అఫిడవిట్

**న్యూఢిల్లీ:** లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తనను అరెస్ట్ చేయడంపై ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో తాజాగా అఫిడవిట్ దాఖలు చేశారు. ఈడీని కేంద్ర ప్రభుత్వం ఎలా దుర్వినియోగం చేస్తుందనడానికి తనను అరెస్టు చేసిన సందర్భమే పెద్ద ఉదాహరణ అని అరోపించారు. ఎన్నికల వేళ రాజకీయ పార్టీలకు సమాన పోరాట స్థాయి కల్పించాలన్నారు. కానీ తనను అరెస్టు చేసి ఆమ్‌ఆద్మీపార్టీకి ఎన్నికల వేళ తీరని నష్టం చేశారని తెలిపారు. ఇదే సమయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఎన్నికల్లో అక్రమ పద్ధతిలో పైచేయి సాధించిందన్నారు. లిక్కర్ కేసులో తన పార్టీకి సౌత్‌గ్రూపు నుంచి ఎలాంటి ముడుపులు అందలేదని, ఇప్పటివరకు జరిగిన దర్యాప్తులో ఈడీ ఒక్క రూపాయి కూడా పట్టుకోలేకపోయిందని తెలిపారు. లిక్కర్ కేసులో తన అరెస్టు అక్రమమని కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో ఇటీవలే పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణలో ఈడీ దాఖలు చేసిన కౌంటర్‌కు కౌంటర్‌గా కేజ్రీవాల్ తాజాగా అఫిడవిట్ దాఖలు చేశారు. కాగా, లిక్కర్‌స్కామ్ కేసులో మార్చి21న అరెస్టయిన సీఎం కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు.



## కుతుబ్ మినార్‌పై కొత్త థీమ్

ఏడు దశల లోక్‌సభ ఎన్నికలకు ఏప్రిల్ 19న (మొదటి దశ) ఓటింగ్ ప్రారంభమైంది. ప్రస్తుతం దేశం మొత్తం ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రజలకు ఓటు హక్కు మీద అవగాహన కల్పించడానికి ఎన్నికల సంఘం ఓ వినూత్న పద్దతిని ఎంచుకుంది. కుతుబ్ మినార్ మీద త్రివర్ణ పతాకంతో పాటు.. మిరమిట్లు గొలిపే ఎన్నికల సంఘం లోగో కనిపించింది. ఎన్నికల నేపథ్యానికి సంబంధించిన లైట్లు, పోస్టర్లు, విజువల్స్ అన్నీ కుతుబ్ మినార్ మీద ఆకర్షణీయంగా కనిపించాయి. దీనికి సంబంధించిన వీడియోను ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తన ఎక్స్ (ట్విటర్) పేజీలో పోస్ట్ చేసింది. ఇప్పటికే రెండు దశల ఓటింగ్ ప్రక్రియ పూర్తయింది. మే 3న మూడో దశ, మే 13న నాలుగో దశ, మే 20న ఐదో దశ, మే 25న ఆరో దశ, జూన్ 1న ఏడో దశలో ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడతాయి.



Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.